


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక   PEN POWER TELUGU DAILY   ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11   సంచిక : 187   పేజీలు : 12   సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ)   ప్రచురణ : విశాఖపట్నం   గురువారం 13 మార్చి 2025   వెల : 5/-రూ॥

VOLUME :11   ISSUE : 187   PAGES : 12   EDITOR : G. A. RAO ( ANAND GANTYADA )   PUBLISHED : VISAKHAPATNAM   THU 13 MARCH 2025   PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

# ఎప్పుడూ మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని లక్ష్యమన్న సీఎం
- డ్వాక్రా మహిళలకు రూ.65 వేల కోట్ల రుణాలు అందిస్తామని వెల్లడి
- మహిళా భద్రతకు శక్తి యాప్, 164 శక్తి టీమ్స్ ఏర్పాటు చేస్తున్నట్టు వివరణ



పెన్ పవర్ డెస్క్:మహిళా సాధికారతతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యమని... టీడీపీది, మహిళలది అన్నాచెల్లెళ్ల బంధం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శాసనసభలో మహిళా సాధికారతపై ఆయన మాట్లాడుతూ, టీడీపీ ఆవిర్భావం నుంచే మహిళాభ్యున్నతికి కృషి జరిగిందని, నిన్న, నేడు, రేపు ఎల్లప్పుడూ వారి అభివృద్ధికి కట్టుబడి ఉంటామని ఉద్ఘాటించారు. గతంలో ఎన్టీఆర్ మహిళలకు ఆస్తి హక్కు కల్పించారని, తాను డ్వాక్రా సంఘాలను స్థాపించి వారి ఆర్థికాభివృద్ధికి బాటలు వేశామని చంద్రబాబు గుర్తు చేశారు. రానున్న సంవత్సరంలో లక్షా 75 వేల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ప్రపంచం నాగరికత వైపు పయనిస్తున్నా, నేటికీ మహిళలపై వివక్ష కొనసాగడం బాధాకరమని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళాభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆదర్శంగా నిలవాలని, రాజకీయాల్లో ప్రజలకు జవాబుదారీగా ఉండాలని సూచించారు.అమరావతి నేడు నిలబడి ఉందంటే అది మహిళలు చూపిన చొరవ వల్లే సాధ్యమైందని చంద్రబాబు అన్నారు. 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాల భూమిని రాజధాని కోసం స్వచ్ఛందంగా ఇచ్చారని గుర్తు చేశారు. మూడు రాజధానుల పేరుతో గత ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడిందని, అమరావతి కోసం భూములిచ్చిన రైతులను అవహేళన చేసిందని విమర్శించారు. ఐదేళ్లపాటు అమరావతి మహిళలు వీరవనితల్లా పోరాడారని, వారి ఇళ్లపై డ్రోన్‌లు ఎగరవేసి పైశాచికానందం పొందారని ధ్వజమెత్తారు.మహిళలను విద్యాపరంగా ప్రోత్సహించేందుకు ఎన్టీఆర్ 1983లో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారని, ప్రతి కిలోమీటరుకు ప్రాథమిక పాఠశాల, ప్రతి మూడు కిలోమీటర్లకు అప్పర్ ప్రైమరీ, ప్రతి ఐదు కిలోమీటర్లకు హైస్కూల్, మండలానికి ఒక జూనియర్ కాలేజీ, ప్రతి డివిజన్‌కు ఇంజినీరింగ్ కాలేజీ, ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశామని చంద్రబాబు వివరించారు. 1995లో తాను ముఖ్యమంత్రి అయ్యాక విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు పెట్టాలని నిర్ణయించానని గుర్తు చేశారు. ఆడపిల్ల పుడితే మహాలక్ష్మిగా భావించి రూ.5 వేలు బ్యాంకులో డిపాజిట్ చేసి,

వివరాలు 2లో..

## చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి పోలీసుల నోటీసులు



- ఎన్నికల సమయంలో కోడ్ ఉల్లంఘన కేసులు
- యర్రగొండపాలెం ఆర్వో శ్రీలేఖను బెదిరించిన కేసు కూడా
- ఒంగోలు వైసీపీ కార్యాలయంలో నోటీసులు అందించిన పోలీసులు

పెన్ పవర్ డెస్క్:వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఎన్నికల సమయంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని ఐదు కేసులు నమోదయ్యాయి. ఈ కేసులకు సంబంధించి చెవిరెడ్డికి నోటీసులు ఇచ్చారు. 2024 ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంట్

వివరాలు 2లో..

## ప్రతి కార్యకర్తకి అండగా ఉంటా

### వైసీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగన్

- కన్నుమూసి తెరిచేలోగా ఏడాది గడిచిపోయిందన్న జగన్
- ప్రతిపక్షంలో కూర్చోవడం వైసీపీకి కొత్తకాదని వ్యాఖ్య
- ప్రజల గొంతుకగా వైసీపీ పోరాడుతుందన్న జగన్



పెన్ పవర్ డెస్క్:కన్నుమూసి తెరిచేలోగా ఏడాది సమయం గడిచిపోయిందని... మరో మూడు, నాలుగేళ్లు గడిస్తే మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ అధినేత జగన్ అన్నారు. ప్రతిపక్షంలో కూర్చోవడం వైసీపీకి కొత్తకాదని... గతంలో పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నామని తెలిపారు. వైసీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జెండాను జగన్ ఆవిష్కరించారు. అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజల కష్టాల నుంచి పుట్టిన పార్టీ వైసీపీ అని జగన్ అన్నారు. వైసీపీ ఆవిర్భవించి 15 ఏళ్లు అవుతోందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలను అక్కున చేర్చుకున్నామని చెప్పారు. వైసీపీ చెప్పిందంటే... తప్పకుండా చేస్తుందనే నమ్మకం ప్రజల్లో ఉందని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని విమర్శించారు. ప్రజల గొంతుకగా వైసీపీ పోరాడుతుందని చెప్పారు. వసతి దీవెనకు ఏడాదికి రూ. 1,100 కోట్లు, ఫీజు రీయింబర్స్ మెంట్ కు రూ. 2,800 కోట్లు కావాలని... అయితే కూటమి ప్రభుత్వం గత ఏడాది కేవలం

వివరాలు 2లో..

## మే నుంచి 'తల్లికి వందనం'.. ఎంతమంది పిల్లలున్నా అకౌంట్లోకి డబ్బులు




పెన్ పవర్ డెస్క్: 'తల్లికి వందనం' పథకం అమలుపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. మే నెలలో 'తల్లికి వందనం' ప్రారంభిస్తామని, ఎంతమంది పిల్లలున్నా పథకం వర్తిస్తుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సంతాన ఉత్పత్తిని పెంచాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఎన్ని కాన్పులకైనా ప్రసూతి సెలవులు ఇస్తామని, ఈ నెలలో పీ4 విధానం ప్రారంభిస్తామని –తెలిపారు. పేదరికాన్ని తగ్గిస్తూ సమాజ నిర్మాణం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పుకొచ్చారు. డ్వాక్రా మహిళలను పారిశ్రామిక వేత్తలుగా చేస్తామని, మహిళల భద్రత కోసం శక్తి యాప్ తీసుకొచ్చామని ఏపీ సీఎం చంద్రబాబు గుర్తుచేశారు.

వివరాలు 2లో..

## మారిషస్ దేశ అత్యున్నత పురస్కారం అందుకున్న ప్రధాని మోదీ

- మారిషస్ లో ప్రధాని మోదీ పర్యటన
- అత్యున్నత జాతీయ పురస్కారం అందించి మోదీని గౌరవించిన మారిషస్ ప్రభుత్వం
- ఇది 140 కోట్ల మంది భారతీయులకు లభించిన గౌరవమన్న మోదీ



వివరాలు 2లో..

## ఏపీ హైకోర్టులో కొడాలి నానికి స్వల్ప ఊరట

- గత ప్రభుత్వం హయాంలో చంద్రబాబు, లోకేశ్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ నానిపై ఫిర్యాదు
- విశాఖ త్రీ టౌన్ పీఎస్ లో కేసు నమోదు
- కేసు కొట్టివేయాలంటూ హైకోర్టులో కొడాలి నాని క్వాష్ పిటిషన్
- విచారణ చేపట్టిన న్యాయస్థానం



పెన్ పవర్ డెస్క్:కూటమి ప్రభుత్వం వచ్చాక వివిధ కేసులు ఎదుర్కొంటున్న వైసీపీ నేతలు అరెస్ట్ భయంతో కోర్టులను ఆశ్రయిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు, నారా లోకేశ్ లపై సోషల్ మీడియాలో

వివరాలు 2లో..

## నన్ను ఎంతో అవమానించారు... కష్టపెట్టారు...

## వారిని పక్కన పెట్టకపోతే జగన్ కు భవిష్యత్తు ఉండదు



- చుట్టూ ఉన్న కోటరీతో జగన్ నష్టపోతున్నారన్న విజయసాయిరెడ్డి
- మళ్లీ వైసీపీలో చేరనని స్పష్టీకరణ
- విరిగిన మనసు మళ్లీ అతుక్కోదని వ్యాఖ్య
- వైసీపీలోనే ఉండాలని జగన్ కోరినా ఒప్పుకోలేదన్న విజయసాయి
- జగన్ బాగుండాలనే తాను కోరుకుంటున్నానని వ్యాఖ్య

వివరాలు 2లో..

## మోహన్ బాబు గురించి వస్తున్న వార్తల్లో నిజం లేదు

### సినీ నటి సౌందర్య భర్త

- సౌందర్య ఆస్తులను మోహన్ బాబు స్వాధీనం చేసుకోలేదన్న రఘు
- తమ మధ్య ఎలాంటి ఆస్తి లావాదేవీలు లేవని వెల్లడి
- ఇప్పటికీ ఆయనతో తమకు మంచి స్నేహం ఉందని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:సినీ నటి సౌందర్యకు సంబంధించి నటుడు మోహన్ బాబుపై పలు వార్తలు ఇటీవలి కాలంలో తెరపైకి వస్తున్నాయి. సౌందర్య మరణం ప్రమాదవశాత్తు జరిగింది కాదని... ఆమెను పక్కాగా ప్లాన్ చేసి చంపేశారంటూ ఖమ్మం జిల్లాకు చెందిన ఒక వ్యక్తి ఇటీవల నిరసనకు దిగారు. మోహన్ బాబుపై సంచలన

వివరాలు 2లో..

## జనసేన ఆవిర్భావ సభకు నామకరణం చేసిన పవన్...

- మార్చి 14న జనసేన పార్టీ ఆవిర్భావ సభ
- పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వద్ద సభ
- భారీ ఏర్పాట్లు చేస్తున్న జనసేన




పెన్ పవర్ డెస్క్:ఈ నెల 14న జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభకు 'జయకేతనం' అని పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నామకరణం చేశారు. ఈ విషయాన్ని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ వద్ద జనసేన పార్టీ నిర్వహిస్తున్న 'జయకేతనం' సభ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని

వివరాలు 2లో..

## టీచర్లకు ఇక యాప్ ల భారం ఉండదు

- ఉపాధ్యాయులపై కేసుల ఎత్తివేతకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని వెల్లడి
- 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారన్న లోకేశ్
- జీవో 117 రద్దుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టీకరణ
- ఏప్రిల్ 24 తరువాత కొత్త ఫీజు రీయింబర్స్ మెంట్ విధానం అమలు



పెన్ పవర్ డెస్క్:రాష్ట్ర విద్యా వ్యవస్థలో సంస్కరణలపై శాసనమండలిలో స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సమాధానమిచ్చారు. ఇకపై ఏపీలో టీచర్లకు యాప్ ల భారం ఉండదని

వివరాలు 2లో..

## ఏపీ హైకోర్టులో పోసానికి ఎదురుదెబ్బ




- పోసానిపై సీఐడీ పీటీ వారెంట్
- పీటీ వారెంట్ కొట్టేయాలంటూ హైకోర్టులో పోసాని లంచ్ మోషన్ పిటిషన్
- పోసాని లంచ్ మోషన్ పిటిషన్ కొట్టివేసిన న్యాయస్థానం

వివరాలు 2లో..



## తెలంగాణలో మండే ఎండలు... అవసరం అయితేనే జనం బయటకు రండి..!

పెన్ పవర్ డెస్క్: మార్చి 13 నుంచి తెలంగాణలో ఎండలు కాక పుట్టించనున్నాయి. వేడి గాలులతో, వడగాల్పులతో వాతావరణం మార్చిలోనే మే నెల ఎండలను తలపించనుంది. హైదరాబాద్ నగరంలో పగటి పూట ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకూ నమోదు కానున్నాయి. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, యాదాద్రి, మెదక్, సిద్ధిపేట్, సిరిసిల్ల, కామారెడ్డి, జనగామ, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# సురక్షిత మంచినీరు ఎండమావేనా

భూమి మీద వృక్షాలు, జంతువులు మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. ఇది ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపురూపమైన పదార్థం. ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు నీరు ప్రాణాధారం. తొలి జీవిపుట్టుక నీటితోనే జరిగింది. తాగునీరు అరుదైన వస్తువుగా మారింది. గ్రామాల్లో, పట్టణాల్లో నివసించే కోట్లాది ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేసే ప్రక్రియ సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నాయి పలు దేశాలు. అధిక జనాభా కలిగిన భారతదేశం కూడా స్వచ్ఛమైన తాగు నీరు అందించలేకపోవడంతో అతిపెద్ద సమస్యగా రూపుదాల్చింది.దేశంలోని 80% జనాభా మంచినీళ్ల రూపంలో విషం తాగుతున్నారు. ఆ విషయాన్ని ఇండియన్ పార్లమెంట్ సాక్షిగా బయటపెట్టారు. దిగ్భ్రాంతి కలిగించేలా రాజ్యసభ చెప్పిన లెక్కల ప్రకారం దాదాపు భారతదేశ జనాభా విషపూరిత మంచినీళు తాగుతున్నారు. అన్ని రాష్ట్రాల్లోని భూగర్భ జలాల్లో విషపూరిత లోహాలు అధికంగా ఉన్నట్లు వెల్లడించింది. దేశజనాభాలో 80 శాతానికి పైగా ప్రజలు భూమినుండి నీటిని పొందుతున్నారు. భూగర్భ జలాల్లో ప్రమాదకర లోహాలు నిర్దేశిత ప్రమాణాన్ని మించి ఉన్న నీళ్లను తాగుతున్నారని జల్‌శక్తి మంత్రిత్వ శాఖ చెబుతోంది. తాగునీటి వనరులు కలుషితమై ఉన్న నివాస ప్రాంతాల సంఖ్యను రాజ్యసభ బయటపెట్టింది.ఆ నివేదిక ప్రకారం 671 ప్రాంతాలు ఫ్లోరైడ్, 814 ప్రాంతాలు ఆర్సెనిక్, 14,079 ప్రాంతాలు ఇనుము, 9,930 ప్రాంతాలు లవణీయత, 517 ప్రాంతాలు నైట్రేట్, 111 ప్రాంతాలు భారీ లోహాలతోఉన్న భూగర్భజలాలు ఉన్నాయని వివరించింది. భూగర్భ జలాల్లోని విషం నగరాల కంటే గ్రామాలలో చాలా తీవ్రంగా ఉంది. గ్రామాల్లో తాగునీటికి ప్రధాన వనరులు. చేతి పంపులు, బావులు, నదులు లేదా చెరువులు. సాధారణంగా గ్రామాల్లో ఈ నీటిని శుభ్రం చేయడానికి మార్గంలేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు విషపూరితమైన నీటిని తాగాల్సి వస్తోందని రాజ్యసభ వెల్లడించింది. ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌ను ఆగస్టు 2019లో ప్రారంభించినట్లు లోక్‌సభకు తెలిపింది. దీని కింద 2024 నాటికి ప్రతి గ్రామీణ ఇంటికి కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా చేయాలి. ప్రభుత్వం ఇచ్చిన డేటా ప్రకారం ఇప్పటివరకు 9.81 కోట్ల కుటుంబాలకు కుళాయి నీటిని సరఫరా చేస్తున్నారు. ఇది కాకుండా, అమృత్ 2.0 పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 2021లో ప్రారంభించింది. దీనికింద వచ్చే 5 సంవత్సరాలలో అంటే 2026 నాటికి అన్ని నగరాలకు కుళాయి నీటిని సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారని రాజ్యసభ వేదికగా ప్రభుత్వం చెబుతోంది. నీరు రాష్ట్రానికి సంబంధించిన అంశమని, ప్రజలకు తాగునీరు అందించాల్సిన బాధ్యత రాష్ట్రాలదేనని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు వేదికగా తెలపడం గమనార్హం. అయితే కేంద్ర ప్రభుత్వం కూడా స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు అనేక పథకాలు అమలు చేస్తోందని వివరించింది.దేశవ్యాప్తంగా జనాభా తాగుతున్న విషపూరిత మంచి నీళ్ల గురించి రాజ్యసభ వేదికగా కేంద్రం చెప్పిన అంశాలు: 25 రాష్ట్రాల్లోని 209 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో లీటరుకు 0.01 మి.గ్రా కంటే ఎక్కువ ఆర్సెనిక్ ఉంటుంది. 29 రాష్ట్రాల్లోని 491 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో ఐరన్ లీటరుకు 1 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 11 రాష్ట్రాల్లోని 29 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో కాడ్మియం లీటరుకు 0.003 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 16 రాష్ట్రాల్లోని 62 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో క్రోమియం లీటరుకు 0.05 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 18 రాష్ట్రాల్లోని 152 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో యురేనియం లీటరుకు 0.03 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. ఒక వ్యక్తి ప్రతిరోజూ సగటున 3 లీటర్ల నీరు తాగుతాడని సాధారణంగా నమ్ముతారు. ప్రభుత్వ పత్రాల ప్రకారం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ కనీసం 2 లీటర్ల నీరు తాగాలి. మీరు ప్రతిరోజూ 2 లీటర్ల నీరు తాగితే, కొంత మొత్తంలో విషం శరీరంలోకి ప్రవేశిస్తుంది. భూగర్భ జలాల్లోని ఆర్సెనిక్, ఇనుము, సీసం, కాడ్మియం, క్రోమియం, యురేనియం నిర్దేశిత ప్రమాణం కంటే ఎక్కువగా ఉండటం వల్ల మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. అధిక ఆర్సెనిక్ అంటే చర్మవ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అధిక ఇనుము అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి నాడీ వ్యవస్థకు సంబంధించిన వ్యాధులను సూచిస్తుంది. నీటిలో అధిక మొత్తంలో సీసం మన నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. అధిక స్థాయి కాడ్మియం మూత్రపిండాల వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుందిఅధిక మొత్తంలో క్రోమియం చిన్న ప్రేగులలో వ్యాపించే హైపర్ప్లాసియాకు కారణమవుతుంది, ఇది కణితుల ప్రమాదాన్ని పెంచుతుంది. తాగే నీటిలో యురేనియం అధికంగా ఉండటం వల్ల కిడ్నీవ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మొత్తం మీద విషపూరిత మంచినీళ్లు తాగుతూ దేశజనాభా అనారోగ్యానికి గురవుతున్నారు. ఫలితంగా అనారోగ్య భారత్ దిశగా పాలకులు దేశాన్ని తీసుకెళుతున్న పరిస్థితి నెలకొంది. అరవై శాతం దేశజనాభా నీళ్లు లేక నానాయాతనలు పడుతున్నారని, ప్యూరిఫైడ్ వాటర్ అందక ఏటా దాదాపు రెండు లక్షల మంది చనిపోతున్నారని గతంలో నీతిఆయోగ్ వెల్లడించింది. 2030 నాటికి ఇప్పుడు ఉన్న నీటికి రెండింతల డిమాండ్ అవసరమవుతుందని అంచనా వేసింది.2030 నాటికి దేశ జనాభాలో 40 శాతం మందికి గొంతు తడుపుకోవడానికి నీళ్లే దొరకని పరిస్థితి వస్తుందని 'కాంపోజిట్ వాటర్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్ (సిడబ్ల్యుఎంఐ)' రిపోర్ట్ కూడా గతంలో వెల్లడించింది. మూడేళ్ల క్రితం నాటి నివేదిక ప్రకారం నీళ్లకు సంబంధించి దేశం డేంజర్ జోన్‌లో ఉంది. ఈ సంక్షోభం నుంచి బయటపడటానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరింది. యుద్ధప్రాతిపాదికన వాటర్ రిసోర్సెస్ మేనేజ్‌మెంట్‌ను పక్కాగా అమలు చేయాలని సూచించింది. మంచినీళ్లు దొరక్కపోవడంతో చాలా మంది కలుషిత నీళ్లనే తమకు తెలిసిన పద్ధతిలో శుద్ధి చేసుకుని తాగుతున్నారు. దీంతో ప్రతి ఏడాది రెండు లక్షల మంది కలుషిత నీళ్లు తాగి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అడుగంటిపోతున్న గ్రౌండ్ వాటర్‌ను సిడబ్ల్యుఎంఐ సీరియస్‌గా తీసుకుంది. గ్రౌండ్ వాటర్‌ను అదే విధంగా వ్యవసాయానికి అవసరమైన నీళ్లను పెంచుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది.

## నన్ను ఎంతో అవమానించారు... కష్టపెట్టారు... వారిని పక్కన పెట్టకపోతే జగన్ కు భవిష్యత్తు ఉండదు

**పెన్ పవర్ డెస్క్:**కాకినాడ పోర్టు వాటాలను బలవంతంగా బదిలీ చేయించుకున్నారన్న కేసులో నిందితుడిగా ఉన్న మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి సీఐడీ విచారణ ముగిసింది. విచారణ అనంతరం ఆయన మీడియాలో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీలో ఎదగడానికి తనను కొందరు కిందకు లాగారని ఆయన అన్నారు. వైసీపీ అధినేత జగన్ చుట్టూ ఉన్న కోటరీ కారణంగా ఆయనకు తీవ్ర నష్టం జరుగుతోందని చెప్పారు. కోటరీ నుంచి బయటకు రాకపోతే జగన్ కు రాజకీయ భవిష్యత్తు ఉండదని అన్నారు.తన మనసులో జగన్ కు సుస్థిరమైన స్థానం ఉందని విజయసాయి చెప్పారు. జగన్ మనసులో మాత్రం తనకు స్థానం లేదని... అందుకే తాను పార్టీ నుంచి బయటకు వచ్చేశానని తెలిపారు. కోటరీ వల్లే తాను జగన్ కు దూరమయ్యానని చెప్పారు. కోటరీ మాటలు వినొద్దని జగన్ కు స్పష్టంగా చెప్పానని తెలిపారు. భవిష్యత్తుల్లో మళ్లీ వైసీపీలో చేరే అవకాశమే లేదని స్పష్టం చేశారు. విరిగిపోయిన మనసు మళ్లీ అతుక్కోదని అన్నారు. ఏ పార్టీలో చేరాలనేదానిపై తాను ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు.

నాయకుడు అనేవాడు చెప్పుడు మాటలు వినకూడదని విజయసాయి అన్నారు. చెప్పుడు మాటలు వింటే... ఆ నాయకుడే కాదు... ప్రజలు, పార్టీ కూడా నష్టపోకతప్పదని చెప్పారు. తనకు, జగన్ మధ్య కొందరు విభేదాలు సృష్టించారని తెలిపారు. కోటరీకి అనుకూలంగా ఉంటేనే జగన్ వద్దకు తీసుకెళతారని చెప్పారు. జగన్ వద్దకు ఎవరినైనా తీసుకెళ్లాలంటే... కోటరీకి లాభం చేకూర్చాల్సి ఉంటుందని తెలిపారు. జగన్ బాగుండాలనే పార్టీ నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా తాను కోరుకుంటున్నానని అన్నారు. కోటరీ నుంచి బయట పడకపోతే జగన్ భవిష్యత్తు కష్టంగా ఉంటుందని చెప్పారు. "సార్... మీ మనసులో నాకు స్థానం లేదు. మీ మనసులో స్థానం లేనప్పుడు నేను పార్టీలో ఉండలేను. ఎవరు నిజాలు చెబుతున్నారో... ఎవరు అబద్ధాలు చెబుతున్నారో అర్థం చేసుకోండి. కోటరీ నుంచి బయటపడండి" అని జగన్ తో తాను మాట్లాడినప్పుడు ఆయనకు స్పష్టంగా చెప్పానని విజయసాయి తెలిపారు. పార్టీలో తనకు ఎన్నో పదవులు ఇచ్చారని... దీన్ని తాను కాదనడంలేదని చెప్పారు. కానీ, తనను ఎన్నో విధాలుగా అవమానించారని, కష్టపెట్టారని... తన మనసు విరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో ఉండాలని జగన్ తనను కోరినప్పటికీ తాను ఒప్పుకోలేదని చెప్పారు.

## ఏపీ హైకోర్టులో పోసానికి ఎదురుదెబ్బ

**పెన్ పవర్ డెస్క్:**సీఐడీ పీటీ వారెంట్‌కు బ్రేక్ వేయాలన్న పోసాని కృష్ణమురళి ప్రయత్నం విఫలమైంది. ఆయన దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్ ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. సీఐడీ పీటీ వారెంట్ ను రద్దు చేయాలన్న ఆయన విజ్ఞప్తిని ఉన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. హైకోర్టు నిర్ణయంతో పోసాని తీవ్ర నిరాశకు గురయ్యారు. పోసానిని ఇప్పటికే పీటీ వారెంట్‌పై కర్నూలులో అదుపులోకి తీసుకున్నామని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలియజేశారు. ఆయన్ని మంగళగిరి మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచేందుకు కర్నూలు నుంచి తీసుకువస్తున్నట్టు పీపీ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయమూర్తి పోసాని పిటిషన్‌ను కొట్టివేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

# జనసేన ఆవిర్భావ సభకు నామకరణం చేసిన పవన్...

- మొదటి పేజీ తరువాయి

నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి జనసైనికులు, వీర మహిళలు తరలిరానున్నారని... ఇతర రాష్ట్రాల నుంచి కూడా జనసైనికులు, ముఖ్యంగా తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడుల నుంచి సైతం పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జరిగే ఈ సభ స్థానిక చరిత్ర, సంస్కృతికి అద్దం పట్టేలా ఉంటుందని మనోహర్ తెలిపారు. ఈ ప్రాంతానికి విశేష సేవలందించిన మహానుభావులను స్మరించుకునే విధంగా మూడు ముఖద్వారాలకు వారి పేర్లు పెట్టామని ఆయన వెల్లడించారు. తొలి ద్వారానికి పిఠాపురం మహారాజు శ్రీ రాజా సూర్యారావు బహదూర్ పేరు పెట్టామని తెలిపారు. ఆయన విద్యాభివృద్ధికి, సేవా కార్యక్రమాలకు ఎనలేని కృషి చేశారని వివరించారు.

రెండవ ద్వారానికి రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులకు సహాయం చేసిన డొక్కా సీతమ్మ పేరు పెట్టామని వెల్లడించారు. ఇక మూడవ ద్వారానికి విద్యాసంస్థలు స్థాపించి చరిత్ర సృష్టించిన మల్లాది సత్యలింగం నాయకర్ పేరు పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ ముగ్గురు మహానుభావులు ఆయా ప్రాంతాలకు చేసిన సేవలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తిని భావితరాలకు అందించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మనోహర్ పేర్కొన్నారు.భారతదేశ చరిత్రలో ఎన్నడూ

లేని విధంగా ప్రజలు జనసేనకు అఖండ విజయాన్ని అందించారని మనోహర్ అన్నారు. పోటీ చేసిన ప్రతి స్థానంలో జనసేన విజయం సాధించిందని, ఇది జనసైనికులు, వీర మహిళలు, నాయకుల నిస్వార్థ సేవలకు ఫలితమని ఆయన కొనియాడారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని, పవన్ కళ్యాణ్ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ, పిఠాపురం ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసేందుకు ఈ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మార్చి 14న జరిగే ఈ సభలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయని ఆయన వివరించారు.

# మోహన్ బాబు గురించి వస్తున్న వార్తల్లో నిజం లేదు

- మొదటి పేజీ తరువాయి

ఆరోపణలు చేశారు. దీనికి సంబంధించి ఫిర్యాదు కూడా చేశారు. హైదరాబాద్ జల్ పల్లిలో ఉన్న ఫామ్ హౌస్ ని కూడా తన అదుపులో ఉంచుకుని మోహన్ బాబు అనుభవిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సౌందర్య భర్త రఘు స్పందించారు. హైదరాబాద్ లోని ఒక ప్రాపర్టీ గురించి మోహన్ బాబు పేరును అనవసరంగా ప్రస్తావిస్తున్నారని రఘు చెప్పారు. ఆ వార్తలన్నీ అవాస్తవాలేనని అన్నారు. తన భార్య సౌందర్య ఆస్తులను మోహన్ బాబు చట్ట విరుద్ధంగా స్వాధీనం చేసుకోలేదని చెప్పారు. మోహన్ బాబుకు, తమకు మధ్య ఎలాంటి ఆస్తి లావాదేవీలు లేవని అన్నారు. తన భార్య, అత్త, బావమరిది ఆయనతో మంచిగా ఉండేవారని తెలిపారు. సౌందర్య మరణించిన తర్వాత కూడా... ఆయనతో తమకు మంచి స్నేహం ఉందని చెప్పారు. మోహన్ బాబుపై అసత్య వార్తలు వస్తున్న నేపథ్యంలోనే

తాను అసలు విషయాలు ఏమిటో చెప్పాలనుకున్నానని తెలిపారు. ఇలాంటి తప్పుడు కథనాలను ప్రచురించవద్దని కోరారు. సాఫ్ట్ వేర్ ఇంజినీర్ గా పని చేస్తున్న రఘును 2003లో సౌందర్య పెళ్లి చేసుకున్నారు. 2004లో హెలికాప్టర్ ప్రమాదంలో ఆమె దుర్మరణం చెందారు. 2004 లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ తరపున సౌందర్య ప్రచారం చేశారు. ఎన్నికల ప్రచారం కోసం బెంగళూరు నుంచి కరీంనగర్ కు బయల్దేరిన వెంటనే హెలికాప్టర్ క్రాష్ అయింది. ఈ ప్రమాదంలో ఆమె సజీవదహనం అయ్యారు.

# ఎప్పుడూ మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- మొదటి పేజీ తరువాయి

18 ఏళ్ల తర్వాత ఆ డబ్బులను కానుకగా ఇచ్చామని తెలిపారు. 8, 9, 10 తరగతి విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశామని, ప్రతిభా భారతికి స్పీకర్‌గా అవకాశం ఇచ్చి మహిళలందరినీ గౌరవించామని అన్నారు. ప్రస్తుతం దేశ రాష్ట్రపతి, ఆర్థిక మంత్రి మహిళలేనని, తమ ప్రభుత్వంలో ముగ్గురు మహిళా మంత్రులు ఉన్నారని, 175 ఎమ్మెల్యే స్థానాల్లో 21 మంది మహిళా ఎమ్మెల్యేలు ఉన్నారని పేర్కొన్నారు.ఎన్టీఆర్ 8 శాతంతో మొదలుపెట్టిన మహిళా రిజర్వేషన్లను తాను 33 శాతానికి చేర్చానని, ఇటీవల చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం లభించిందని చంద్రబాబు అన్నారు. రిజర్వేషన్లు అమలైతే చట్టసభకు 75 మంది మహిళా ఎమ్మెల్యేలు ఉంటారని తెలిపారు. కట్టెల పొయ్యిపై తన తల్లి పడుతున్న కష్టం చూసి దీపం పథకం తెచ్చానని, దేశంలో అత్యధికంగా 65 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామని, దీపం 2 కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు.

పసుపు కుంకుమ కింద ఒక్కో డ్వాక్రా మహిళకు రూ. 10 వేల చొప్పున రూ.9,689 అందించామని, స్త్రీ నిధి కింద రూ. 4,440 కోట్ల ఆర్థిక సాయం చేశామని గుర్తు చేశారు. తల్లిబిడ్డా ఎక్స్‌ప్రెస్, ఎన్టీఆర్ బేబీ కిట్స్, తల్లికి వందనం, అన్న అమృత హస్తం, బాలామృతం, బాలికలకు రక్ష, పెళ్లికానుక, గిరి గోరుముద్దలు, ఫుడ్ బాస్కెట్, మహిళలకు 11 రకాల ఉచిత వైద్య పరీక్షలు, మహిళల గౌరవాన్ని కాపాడేందుకు మరుగుదొడ్లు, సామూహిక శ్రీమంతాలు నిర్వహించామని తెలిపారు.

2014-2019 మధ్య డ్వాక్రా మహిళలకు రూ. 8,500 కోట్లు రుణమాఫీ చేశామని, ఈ 9 నెలల్లో 7,338 స్వయం సహాయక సంఘాలను, 18 జిల్లా అర్బన్ సమాఖ్యలను ఏర్పాటు చేశామని చంద్రబాబు అన్నారు. 4,91,221 మంది డ్వాక్రా గ్రూపులకు రూ.4,217 కోట్ల స్త్రీ నిధి రుణాలు ఇచ్చామని, బ్యాంకు లింకేజీ ద్వారా 51 లక్షల మందికి గ్రామీణ ప్రాంతాల్లో రూ.29,486 కోట్లు, పట్టణ ప్రాంతాల్లో రూ. ఒక లక్షా 4 వేల 578 కోట్లు, మెప్మా గ్రూపులకు రూ. 13,860 కోట్లు ఇచ్చామని చెప్పారు.

వచ్చే ఏడాదికి 15 వేల కోట్ల రుణాలు అందించడం లక్ష్యంగా పెట్టుకున్నామని, సెర్ప్ కింద డ్వాక్రాలో గ్రామీణ ప్రాంతాల్లో 8 లక్షల 48 వేల 497 సంఘాలు ఉండగా, వీటిలో 88 లక్షల 31 వేల 116 మంది సభ్యులు ఉన్నారని, వారంతా రూ. 33 వేల 942 కోట్లు రుణాలు తీసుకున్నారని, వచ్చే ఏడాదికి రూ. 50 వేల కోట్లు రుణాలు టార్గెట్ పెట్టుకున్నామని తెలిపారు.

సఖి నివాస్ కింద 23 వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు ఏర్పాటు చేశామని, 4,500మంది అందులో నివాసం ఉంటున్నారని, పబ్లిక్ ప్లేస్‌లలో 304 బేబీ ఫీడింగ్ సెంటర్లు ఏర్పాటు చేశామని, 5 లక్షల 544 మందికి బాల సంజీవని పథకం ద్వారా లబ్ధి చేకూరుస్తున్నామని చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా కుట్టు మిషన్లు, బ్యూటీ థెరపీ, నర్సింగ్, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ట్రైనింగ్ ఇస్తున్నామని చెప్పారు.63 లక్షల 36 వేల 932 మందికి పెన్షన్లు ఇస్తుండగా, అందులో 50 శాతంపైగా మహిళలేనని తెలిపారు. 37 లక్షల 39 వేల 522 మంది మహిళలు పెన్షన్లు అందుకుంటున్నారని, ఒక్క మహిళలకే పెన్షన్ల కింద నెలకు రూ.1,543 కోట్లు ఖర్చు చేస్తున్నామని అన్నారు. లక్షా 77 వేల 523 మంది ఒంటరి మహిళలకు పెన్షన్లు ఇస్తున్నామని, గతంలో ఎవ్వరూ ఇలా ఇవ్వలేదని, భర్త చనిపోతే వితంతు పెన్షన్ అందేది కాదని, ఒంటరి మహిళలకు అండగా నిలబడాలనే ఉద్దేశంతో వితంతు పెన్షన్లు ప్రవేశపెట్టామని తెలిపారు.మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేసేందుకు 24 సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నామని, వ్యవసాయ, వ్యవసాయేతర ఉత్పత్తులపై డ్వాక్రా మహిళలకు శిక్షణ ఇవ్వడానికి ఒప్పందం జరిగిందని, అమూల్ వలే మహిళలు తయారుచేసే ఉత్పత్తులకు ఒక బ్రాండ్ తీసుకొచ్చి ప్రమోట్ చేస్తే అంతర్జాతీయంగా మంచి పేరు వస్తుందని చంద్రబాబు అన్నారు. మన ఆడబిడ్డలు తయారుచేసే ఉత్పత్తులు ప్రపంచంలోని అన్ని మార్కెట్లలో పెడతామని, బనానా ఫైబర్ తో బ్యాగులు, శారీస్, బొమ్మలు తయారు చేస్తున్నారని, గుర్రపు డెక్కతో కూడా బ్యాగులు తయారు చేస్తూ సంపద సృష్టిస్తున్నారని తెలిపారు.ర్యాపిడోతో ఒప్పందం చేసుకున్నామని, వెయ్యి ఎలక్ట్రిక్ వాహనాలను మహిళలే నడపనున్నారని, దీని ద్వారా మహిళలకు అదనపు ఆదాయం వస్తుందని, హెూమ్ ట్రయాంగిల్ యాప్ ద్వారా మహిళలకు ఆన్ లైన్ ట్రైనింగ్ ఇప్పిస్తామని, నేషనల్ అప్రెన్ షిప్ స్కీమ్ కింద 25 వేలమందికి ఎంపిక చేసి శిక్షణ ఇప్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, అలీప్ సంస్థ విజయవాడ, అనాకపల్లి, కుప్పంలో ఇండస్ట్రియల్ పార్క్ పెట్టనున్నారని, లక్షా 50 వేల మందికి కుట్టుమిషన్లు ఇప్పిస్తున్నామని అన్నారు.చివరగా, మహిళా భద్రత, హక్కులు, గౌరవానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, మారుమూల పల్లెలో ఉండే ఆడబిడ్డ పట్టణాలకు వచ్చి గౌరవంగా ఉద్యోగం చేసుకునేలా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

# టీచర్లకు ఇక యాప్ ల భారం ఉండదు

- మొదటి పేజీ తరువాయి

స్పష్టం చేశారు. ఉధ్యాయులపై గతంలో పెట్టిన కేసులను ఎత్తివేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం విద్యాశాఖను నిర్లక్ష్యం చేసిందని, దాని ఫలితంగానే విద్యార్థులు నైపుణ్యాలను కోల్పోయారని ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న సమస్యలను పరిష్కరించి, రాబోయే నాలుగేళ్లలో విద్యావ్యవస్థను గాడిలో పెట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని, దీనికి ప్రధాన కారణం జీవో 117 అని లోకేశ్ పేర్కొన్నారు. ఈ జీవో కారణంగానే అనేక పాఠశాలలు మూతపడ్డాయని, సింగిల్ టీచర్ పాఠశాలల సంఖ్య పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, గత ప్రభుత్వం రికార్డులను తారుమారు చేసిందని, డ్రాప్ బాక్స్ వ్యవస్థ ద్వారా లక్షల మంది విద్యార్థుల వివరాలను తప్పుగా చూపించారని ఆరోపించారు. దీనివల్ల డ్రాపౌట్ రేటు 12.5%కి పెరిగిందని తెలిపారు. నాడు-నేడు కార్యక్రమం కింద చేపట్టిన పనులకు నిధులు విడుదల చేస్తామని, పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. ఆక్స్ ఫర్డ్ డిక్షనరీ, నోట్ బుక్స్, చిక్కీలు, గుడ్లు వంటి వాటిపై గత ప్రభుత్వం నాయకుల ఫోటోలు వేసుకుందని విమర్శించారు. ప్రస్తుతం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో స్కూల్ కిట్లు అందిస్తున్నామని, వాటిపై ఎలాంటి రాజకీయ రంగులు, నాయకుల ఫోటోలు ఉండవని స్పష్టం చేశారు. పాఠశాలల్లో పిల్లల పుస్తకాల బరువు తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నామని, సెమిస్టర్ విధానంలో మొదటి సెమిస్టర్ కు రెండు పుస్తకాలు, రెండో సెమిస్టర్ కు రెండు పుస్తకాలు చొప్పున అందిస్తామని తెలిపారు. సీబీఎస్ఈ విధానాన్ని అమలు చేయడానికి ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తామని వెల్లడించారు. టోఫెల్ విధానం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని, ఐబీ స్కూల్స్ కోసం గత ప్రభుత్వం రూ.5 కోట్లు వృథా చేసిందని ఆరోపించారు. ఉన్నత విద్యారంగంలోనూ సంస్కరణలు తీసుకురావడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని లోకేశ్ పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 3,282 పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, త్వరలోనే రిక్రూట్ మెంట్ ప్రక్రియను ప్రారంభిస్తామని తెలిపారు. విశ్వవిద్యాలయాలకు ఒక యూనిఫైడ్ చట్టం తీసుకువస్తామని, తద్వారా వాటి కార్యకలాపాల్లో మరింత పారదర్శకత ఉంటుందని చెప్పారు. నూతన విద్యా విధానంలో భాగంగా డీప్ టెక్ యూనివర్సిటీ, ఇండియన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, స్పోర్ట్స్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. చివరగా, విద్యావ్యవస్థలో మార్పులు తీసుకురావడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు అందరూ సహకరించాలని మంత్రి లోకేశ్ కోరారు.

## చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి పోలీసుల నోటీసులు

- మొదటి పేజీ తరువాయి

స్థానం నుంచి చెవిరెడ్డి పోటీ చేశారు.

ఎన్నికల సమయంలో ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఎర్రగొండపాలెంలో మూడు కేసులు, పెద్దారవీడు, దోర్నాలలో ఒక్కొక్క కేసు నమోదయ్యాయి. ఒంగోలు వైసీపీ కార్యాలయంలో చెవిరెడ్డికి పోలీసులు నోటీసులు అందించారు. ఈ కేసుల్లో యర్రగొండపాలెం ఆర్వో శ్రీలేఖను బెదిరించిన కేసు కూడా ఉంది.

## మే నుంచి 'తల్లికి వందనం'.. ఎంతమంది పిల్లలున్నా అకౌంట్లోకి డబ్బులు

- మొదటి పేజీ తరువాయి

2024 ఏపీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో బాబు సూపర్ 6ను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ 'తల్లికి వందనం' పథకం కూడా సూపర్ సిక్స్?లో ఒకటి కావడం గమనార్హం. ఈ పథకం ఇప్పటికీ అమలు చేయకపోవడంపై కూటమి ప్రభుత్వంపై వైసీపీ తీవ్ర విమర్శలు చేసింది. విద్యార్థుల తల్లులను బాబు ప్రభుత్వం మోసం చేసిందని, బూటకపు హామీలతో కూటమి పార్టీలు అధికారం దక్కించుకున్నాయని వైసీపీ నుంచి విమర్శలు వ్యక్తమయ్యాయి.

మే నెలలో 'తల్లికి వందనం' ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించడంతో అమలుపై ఏపీ రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతూ ఉంటే.. అంతమంది పిల్లలకు సంవత్సరానికి తలో రూ.15 వేలు ఇస్తామని బాబు సూపర్ సిక్స్?లో ప్రముఖంగా ప్రస్తావించిన సంగతి తెలిసిందే. ఏపీలో కూటమి అధికారంలోకి రావడంలో ఈ హామీ కూడా కీలక పాత్ర పోషించింది.

## మారిషస్ దేశ అత్యున్నత పురస్కారం అందుకున్న ప్రధాని మోదీ

**పెన్ పవర్ డెస్క్:**ప్రధాని నరేంద్ర మోదీ మారిషస్ పర్యటన కొనసాగుతోంది. మోదీకి మారిషస్ దేశ అత్యున్నత జాతీయ పురస్కారం ప్రదానం చేశారు. ఈ విశిష్ట పురస్కారాన్ని తాను వినమ్రంగా స్వీకరిస్తున్నానని, మారిషస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని మోదీ పేర్కొన్నారు. మారిషస్ సోదర సోదరీమణులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అంటూ సందేశం ఇచ్చారు. ఇది నా ఒక్కడికి లభించిన పురస్కారంగా భావించడంలేదని, 140 కోట్ల మంది భారతీయులకు లభించిన గౌరవంగా భావిస్తున్నానని మోదీ పేర్కొన్నారు. కాగా, మారిషస్ రాజధాని పోర్ట్ లూయిస్ లో మోదీకి నిన్న ఘన స్వాగతం లభించింది. మారిషస్ ప్రధాని నవీన్ రామ్ గులామ్ స్వయంగా ఎయిర్ పోర్టుకు వచ్చి భారత ప్రధానికి స్వాగతం పలకడం విశేషం.

## ప్రతి కార్యకర్తకి అండగా ఉంటా

- మొదటి పేజీ తరువాయి

రూ. 700 కోట్లు విడుదల చేసి చేతులు దులుపుకుందని మండిపడ్డారు. పిల్లలకు కేటాయింపులు చేయాల్సింది పోయి వారిని ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో ఏ పార్టీ చేయనంత సంక్షేమం, అభివృద్ధిని వైసీపీ ప్రభుత్వం అందించిందని అన్నారు. ఈరోజు నిర్వహిస్తున్న పోరుబాటలో పాల్గొంటున్న యువత, వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని చెప్పారు. ఇన్నేళ్లుగా వైసీపీతో కలిసి నడుస్తున్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## ఏపీ హైకోర్టులో కొడాలి నానికి స్వల్ప ఊరట

- మొదటి పేజీ తరువాయి

అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఫిర్యాదు మేరకు గత నవంబరులో మాజీ ఎమ్మెల్యే కొడాలి నానిపై విశాఖ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. అయితే, ఈ కేసును కొట్టి వేయాలంటూ కొడాలి నాని ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఆ మేరకు క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం కొడాలి నానికి స్వల్ప ఊరటనిచ్చింది. తొందరపాటు చర్యలు వద్దని, 35(3) సెక్షన్ కింద నోటీసులు ఇచ్చి వివరాలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది.

## తెలంగాణలో మండే ఎండలు... అవసరం అయితేనే జనం బయటకు రండి..!

- మొదటి పేజీ తరువాయి

జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకూ నమోదు కానుంది.ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నారాయణ్ పేట్, వనపర్తి, గద్వాల్ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల నుంచి 43 డిగ్రీల సెల్సియస్ వరకూ నమోదవుతుందని వాతావరణ శాఖ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎండలు మండుతున్నాయి. వేసవికాలం ప్రారంభమైన మొదట్లోనే టెంపరేచర్ 40 డిగ్రీలకు చేరువలో ఉంది. మరో రెండు నెలలు వేసవి కాలం ఉండడంతో ప్రస్తుత ఉష్ణోగతలను చూసి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. గతేడాదితో పోలిస్తే ఈసారి ఎండలు ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. గత మూడునాలుగు రోజుల నుంచి సూర్యాపేట జిల్లాలో నాలుగు ప్రాంతాల్లో 38 డిగ్రీలకు పైగా, 10 ప్రాంతాల్లో 37 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు వర్షాభావ పరిస్థితుల కారణంగా బోరుబావుల్లో నీరు తగ్గిపోయి పంటలు ఎండిపోతున్నాయి.ఏప్రిల్, మే నెలల్లో సాధారణంగా 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. కానీ మార్చి రెండో వారంలోనే 35 డిగ్రీలకు చేరుకొని ఆ తర్వాత 40కి అటు ఇటుగా నమోదవుతుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మార్చి 4న 39.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అంతకుముందు వారం రోజులుగా సాధారణ ఉష్ణోగ్రతలు ఉన్నాయి. ఈనెల 1న 33 డిగ్రీలు, 2న 35 డిగ్రీలు, 3న మరో రెండు డిగ్రీలు పెరిగి 37కు చేరింది. ఈనెల 4న ఏకంగా 39.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బుధవారం నాలుగు మండలాల్లో 38.03 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఈ ఎండాలను చూస్తున్న జనం రానున్న రోజుల్లో ఎలా ఉంటుందోనని భయపడుతున్నారు.

## సాయి నగర్ వీధిలో మంచినీటి సౌకర్యం కల్పించండి

**ఆరు నెలల నుండి మంచినీటికి ఇక్కట్లు**



**చింతపల్లి,పెన్ పవర్, మార్చి 12:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండల కేంద్రంలోని సాయి నగర్ కాలనీకి మంచినీటి సౌకర్యం కల్పించాలని కాలనీ వాసులు కోరుతున్నారు. సుమారు 6 నెలల నుండి వీధి కొళాయిలలో మంచినీరు రావటం లేదని, మంచినీరు కోసం సుమారు ఒక కిలోమీటర్ వెళ్లి ఊట నీరు తెచ్చుకుంటున్నామని పలువరు గిరిజన మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. కావున పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి మంచినీటి కొళాయిల మరమ్మత్తులు చేపట్టి సాయి నగర్ కాలనీ వాసుల దాహార్తిని తీర్చాలని అధికారులను వేడుకుంటున్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# పవనన్న నువ్వెక్కడ..?



- జరా.. పట్టించుకో జనసేననీ
- ప్రభుత్వాలు మారిన మారని బతుకులు
- స్పీకర్ నియోజకవర్గంలో తప్పని డోలి మోతలు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, అనకాపల్లి మార్చి 12:**అధికారంలోకి రాగానే డోరీమోతలన్నీ తగ్గిస్తా... కూటమి ప్రభుత్వం లో సకాలంలో వైద్యం అందక ఏ ఆడబిడ్డ మరణించిందనే వార్త వినిపించదు అని ఆనాడు జనసేననీ ఊక దంపుడు ఉపన్యాసాలు ఇచ్చాడు... అదే నమ్మి పవన్ అన్న వస్తాడు మా జీవితాలు బాగుపడతాయి అని పాపం పిచ్చి జనాలు నమ్మి ఓట్లు వేశారు... కట్ చేస్తే డ్యామిట్ కథ అడ్డం తిరిగింది. నమ్మీ ఓట్లేసి మళ్లీ మోసపోయామ అని గిరి పుత్రులు తమలో తామే అంతర్మాధనం పడుతున్నారు.

**వివరాల్లోకి వెళితే**

అనకాపల్లి జిల్లా స్వయాన స్పీకర్ నియోజకవర్గ నర్సీపట్నం పరిధిలో గొలుగొండ మండలం కే.ఎల్లవరం పంచాయతీ శివారు డొంకాడ కొందు గిరిజన గ్రామం ఉంది. ఈ గ్రామంలో 29 కుటుంబాలు 170 మంది జనాభా కలిగి ఉన్నారు. అర్ధరాత్రి ఒంటి గంట దాటింది ఆ గ్రామంలో మువ్వల మేరీ నిండు చులాలు వయస్సు 28 సంవత్సరాలు.మూడవ కాన్పు తెల్లవారి ఒంటిగంటన్నారా సమయం... పురిటి నొప్పులు రావడంతో, గ్రామస్తులు అంబులెన్స్ ఫోన్ చేయగా రోడ్డు లేదని రావడానికి అవ్వదని చెప్పారు. డోలు కట్టి అర్ధరాత్రి గొలుగొండ ఆసుపత్రికి తీసుకు వెళ్దామన్న సమయంలో ఇంటి వద్దే డెలివరీ అయింది. బాబు జన్మించారు. బుధవారం తెల్లవారుజాము ఏడు గంటల సమయంలో వైద్య పరీక్షలు నిమిత్తం డొంకాడ గ్రామం నుండి గొలుగొండ రోడ్డు వద్దగా పురటాలమ్మ చింతచెట్టు వరకు తీసుకొని వచ్చి, అక్కడినుండి అంబులెన్స్ కి ఫోన్ చేయగా... అంబులెన్స్ కాళీ లేదని చెప్పడంతో, ప్రైవేట్ ఆటోలో ప్రైవేట్ హాస్పటల్ కు తీసుకెళ్లడం జరిగిందని, గత సంవత్సర కాలంలో తాంబలి జ్యోతి, లక్ష్మి, తాంబలి సీత, వీరిని డోలి మోసుకొని తీసుకెళ్తున్న మార్గం మధ్యలోనే ప్రసవం అయ్యి బిడ్డలకు జన్మనిచ్చారు. కరక ఆర్ అండ్ బి రోడ్డు నుండి డొంకాడ వరకు జీ ఓ నెంబర్ 726 పంచాయతీరాజ్ ప్రాజెక్టు డిపార్ట్మెంట్ వారు 30-10-23 సంవత్సరంలో ఒక కోటి 35 లక్షల రూపాయలు బిటి రోడ్డు మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. గత సంవత్సరం ఫారెస్ట్ అనుమతి లేవని రోడ్డు పనులు మొదలు పెట్టలేదు. ఈ విషయంపై జనవరి 22వ తేదీన అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆదివాసీ గర్జన సంఘం 5వ షెడ్యూల్ సాధన కమిటీ ఆధ్వర్యంలో నెత్తి మీద అడ్డాకు పెట్టుకొని, డోలీలు కట్టుకొని నిరసన, ధర్నా నిర్వహించి, కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చామని, కలెక్టర్ ఫారెస్ట్ అనుమతులు ఇచ్చేశారు. రోడ్డుపనులు పెట్టాలని పి ఆర్ డి ఇ, కి చెప్పిన ఏం ఎల్ సీ ఎన్నికల కోడ్ ఉందన్న వల్ల పనులు మొదలుపెట్టలేదని చెప్పారు. ఎన్నికలు కూడా అయిపోయిన తర్వాత కూడా నేటికీ పనులు మొదలుపెట్టలేదు. దేవుడు వరమిచ్చిన. పూజారి మాత్రం గుడ్లు అనుమతి ఇవ్వనట్టుగా. మా కొంద ఆదివాసి గిరిజనులకు ఇప్పుడు లాగా రోడ్డు పనులు మొదలు పెట్టకపోతే. వర్షాకాలం వస్తే రోడ్డుపను చేయడానికి అవకాశాలు లేవు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని. రోడ్డు పనులు మొదలు పెట్టవలసిందిగా కోరుతున్నామని, గ్రామ పెద్దలు కొండ తామలి సత్తిబాబు. మగ్రి పోతురాజు అధికారులను కోరారు. వారం రోజుల్లో రోడ్డు పనులు మొదలు పెట్టకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆదివాసి గిరిజనులు డోలీలతో ఆందోళన చేస్తాం. ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం 5వ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా గౌరవ అధ్యక్షులు కే గోవిందరావు తెలియజేసారు. రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వదిలి, కేంద్రం పంపిస్తున్న పంచాయతీరాజ్ శాఖ నిధులు ఆ గ్రామాల అభివృద్ధి కి ఖర్చు పెడితే డోలి మోతల కష్టాలు తప్పి.. బాలింత మరణాలు తగ్గుతాయి.. ఇప్పటికైనా నాయకులు, అధికారులు, ఆ దిశగా అడుగులు వేస్తే గ్రామాలు పట్టుకొమ్మలే అవుతాయి.

### రాష్ట్ర సి.ఏం నారా చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర.ఎస్సీ.ఎస్టీ మాజీ సభ్యుడు అబ్రహం.



**హుకుంపేట పెన్ పవర్ మార్చి12.**అల్లూరి జిల్లా అరుకు నియోజవర్గం రాష్ట్ర.ఎస్సీ.ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు సివేరి అబ్రహం ఈ రోజు సీ.ఎం నారా చంద్రబాబు నాయుడును విజయవాడ సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా పలు సమస్యలు సీ.ఎం చంద్రబాబు దృష్టికి అబ్రహం తెలియజేశారు.మాజీ ఎమ్మెల్యే దిగవంత సీవేరి సోమ కుటుంబానికి ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని సీ.ఎం చంద్రబాబు అబ్రహంకు హామీ ఇచ్చారాని అనంతరం మీడియా సమావేశంలో ఆయన తెలిపారు సీ.ఎం చంద్రబాబు ఆదేశాల మేరకు అరకు నియోజకవర్గంలో కార్యకర్తలు అందరితో కలిసి పార్టీలో పని చేస్తానని అబ్రహం తెలిపారు.

## రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు ప్లాస్టిక్ సంచులను కట్టింది మతిస్థిమితం లేని వ్యక్తి మాత్రమే!



జీకే వీధి ఎస్సై అప్పల సూరి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 12:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని అవమానించడం బాధాకరం అని పెన్ పవర్ పత్రికలో వచ్చిన వార్తకు గూడెం కొత్త వీధి ఎస్సై అప్పలసూరి స్పందించారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి, అల్లూరి సీతారామరాజు విగ్రహాలు మండల కేంద్రంలో ఉన్నాయి. ఎస్సై అప్పలసూరి వాటిని పరిశీలించారు. వాటికి సమీపంలో ఉన్న మతిస్థిమితం లేని వ్యక్తిని, ఇతరులను విచారించారు. మతిస్థిమితం లేని వ్యక్తి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి, మరియు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి, అలాగే అక్కడ ఉన్న ఇనుప గొట్టానికి పిచ్చి వ్యక్తి కవరు సంచులను కట్టి ఖైని పొట్లాలు, ప్లాస్టిక్ గ్లాసులు,ఖాళీ సీసాలు ఉంచటం జరిగిందని, ఇది మతిస్థిమితం లేని వ్యక్తి చేసినదే మాత్రమే తప్ప, ఎవరు ఉద్దేశపూర్వకముగా చేయలేదని ఎస్సై అప్పలసూరి తెలిపారు.

పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్

## మడ అడవులను అభివృద్ధి చేయాలి





జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ అనకాపల్లి /రాంబిల్లి మార్చి 12:** సముద్రతీర ప్రాంతాలలో మడ అడవుల అబివృద్ధికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. బుధవారం, రాంబిల్లి మండలం, లాలంకోడూరు గ్రామ పంచాయతీ, సీతపాలెం తీరప్రాంతంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణా ఉపాధి పధకం మరియు వాస్కా ప్రాజెక్టు ఆధ్వర్యములో ఏర్పాటుచేసిన మడ అడవుల అభివృద్ధి పథకం కార్యక్రమంలో జిల్లా కలెక్టరు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో మడ అడవులు చాలా కీలకమని తెలిపారు. వాటిని కాపాడుకోవాలని, లేని చోట్ల అబివృద్ధి చేయాలని తెలిపారు. పర్యావరణ సమతున్యం కాపాడుటలోను, ప్రకృతి విపత్తుల సమయంలో నష్టతీవ్రత తగ్గించుటలో మడ అడవులు కీలకమని తెలిపారు. మడ అడవుల పెంపకం వలన నేల కోతను తగ్గించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం మరియు కార్బన్ డయాక్సైడ్ ను గ్రహించడంతో పాటు గ్రామీణ జనాభాకు ఉపాధి కలుగుతుందని తెలిపారు. ఈ ప్రాంతంలో మడ అడవులు అభివృద్ధికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా లక్షాడబ్బాయి వేల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జి.ఐ.జెడ్. జర్మనీ ఫౌండేషను మరియు భారత ప్రభుత్వం వారి సహకారంతో నిర్వహించబడుతుందని, ఈ మడ అడవులు పెంపకమునకు సంబందించి సాంకేతిక పరిజ్ఞనాన్ని ఏం ఎస్. స్వామినాథన్ ఫౌండేషన్, చెన్నై వారు సమకూర్చుడం జరుగుతుందన్నారు. నాటిన మొక్కలను ప్రజలు జాగ్రత్తగా సంరక్షించాలని తెలిపారు. తీరప్రాంతం వెంబడి గ్రీన్ వాల్ ను రూపొందించడానికి మడ అడవులు పెంపకం ఎంతో సహాయపడటం తో పాటు తుఫానులు మరియు సునామీ వంటి విపత్తుల నుండి రక్షణ కల్పిస్తాయని ఆమె తెలిపారు. అడిషనల్ కమీషనర్ ఎం. శివ ప్రసాద్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణా ఉపాధి పథకం మరియు వాస్కా ప్రాజెక్టు నిర్వహణ లో భాగం గా లాలం కోడూరు గ్రామము లో 24 ఎకరాలను ఎంపిక చేశామని, అందులో 4 ఎకరాలను భూమిని మోడల్ గా అభివృద్ధి చేయటం జరుగుతుందని అలాగే ఆంధ్ర ప్రదేశ్ లో సముద్ర ప్రాంతాల సమీపం లో ఉన్న అనువైన ప్రదేశములను గుర్తించి, అక్కడ మడ అడవుల పెంపకం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా పథక సంచాలకులు పూర్ణిమ దేవి, ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ సైంటిస్ట్ డాక్టర్ నాగరాజన్, వాస్కా ప్రాజెక్టు స్టేట్ కోఆర్డినేటర్ వనపర్ల సంతోష్ కుమార్, ఎంపీడీఓ విజయ మాధురి, గ్రామ సర్పంచ్ గుణా, ప్లాంటేషన్ మేనేజర్ సురేష్, వాస్కా జిల్లా సిబ్బంది దండే ప్రసాద్ ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# నీటి కాసుల వ్యాధి (గ్లకోమ) పై అవగాహన సదస్సు..

**45 సంవత్సరాలు దాటినతర్వాత విధిగా నేత్రపరీక్షలుచేయించాలి......జిల్లావైద్య ఆరోగ్యశాఖాధికారి డా. భాస్కరరావు**





**కురుపాం, పెన్ పవర్, మార్చి - 12,** "సర్వేంద్రియానం నయనం ప్రధానం" ఈ సృష్టిలో మానవునికి అన్నిటికంటే అపురూపమైనది, ప్రాధాన్యత కలది దృష్టి. కంటి వెలుగు లేకపోవడం అనేది ఒక శాపం. ఈ రోజు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నేత్ర వైద్య విభాగం మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా గ్లకోమ వ్యాధి పై అవగాహన సదస్సు,నివారణ చర్యలు,నేత్ర పరీక్షలునేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికరి డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటి ఆరోగ్యం సంరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలి. ముఖ్యముగా రక్త పోటు వున్నవారు గ్లకోమ పరీక్షలు చే యించుకోవడానికి ముందుకు రావాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది మార్చి 2 వ వారం వారోత్సవాలు ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది. నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాలు ప్రకారం అందత్వ కేసుల్లో 5 శాతం గ్లకోమ అంధత్వం ఆక్రమించి ఉన్నదని తెలుపుతుంది. మనదేశంలో 68 లక్షల మంది ఒకటి లేదా రెండు కళ్ళలో అంధత్వంతో బాధపడుతున్నట్టు, వీరిలో 10 లక్షల మంది రెండు కళ్ళు కూడా అంధత్వం వలన పూర్తిగా దృష్టి కోల్పోయారని అన్నారు. నేత్ర వైద్య నిపుణులు డా వెంకటేష్ మట్లాడుతూ వ్యాధి లక్షణాలు వున్నప్పుడు సకాలంలో సరైన చికిత్స పొందకపోవడం వలన, నిర్లక్ష్యం చేయడం వల్ల శాశ్వతంగా అంధత్వం పొందుతున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నేత్ర పరీక్షలు నిర్వహించారు. జిల్లాలో ఆప్తలమిక్ అధికారులు మరియు నేత్ర సహాయకులు ద్వారా నేత్రదానంపై అవగాహన సదస్సులు, ర్యాలీలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా శ్యామల, డా విజయమోహన్ జిల్లా ఎన్ జి ఓ అధ్యక్షులు కిషోర్, నేత్ర వైద్య అధికారి శ్రీనివాసరావు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రామిస్ లాండ్ ట్రైబల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గిరిజన విద్యార్థులకు స్టేషనరీ మరియు పౌష్టికాహారం పంపిణీ




**అనంతగిరి పెన్ పవర్ మార్చి 12.**ప్రామిస్డ్ లాండ్ ట్రైబల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం అనంతగిరి మండలం కాశీపట్నం, కొత్తూరు లక్ష్మీపురం, పల్లం వలస, సరవాని పాలెం, బంగారం పేట, గంగవరం, దింస రాయి, అనంతగిరి, లక్ష్మీ పురం, బీసు పురం, మర్ధ గూడ, వెంకయ్య పాలెం, బల్య గూడ, కితలంగి గ్రామాలలో గల పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, టేబుల్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్, ఎరేజర్స్, వేరు శనగలు, చక్కీలు, బిస్కెట్స్, స్నానపు సబ్బులు, సుమారు 512 మంది పేద పిల్లలకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని ఆసంస్థ ప్రతినిధులు దీసరి దేము డమ్మ, ఉపాటి చిన అప్పారావు, తెలిపారు వీరితో ఆ సంస్థ సిబ్బంది దీసరి బుదు, రాజు, జన్ని సింహాద్రి స్వాల్భి అప్పలరాజు, పాంగి ప్రసాద్ సమర్డి కృష్ణ. పాల్గొన్నారు.

## పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అట్టలు, పెన్ను, ప్రిన్సి పాల్ కు అందజేసిన వీరేష్ చంద్ర దేవ్ సిబ్బంది..





**కురుపాం, పెన్ పవర్, మార్చి - 12,** పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలం దొరజమ్ము గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అట్టలు పెన్నులు పెన్సిల్స్ అందజేసిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ సిబ్బంది

ఈ సందర్భంగా విరేష్ చంద్ర దేవ్ పర్సనల్ సిబ్బంది కాదా చంటి, శేషు మాట్లాడుతూ వీరేష్ చంద్ర దేవ్ ఆదేశాలతో ఈనెల 17వ తేదీ నుంచి జరగనున్న పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు సిద్ధమవుతున్న నేపథ్యంలో అట్టలు, పెన్నులు, పెన్సిల్స్ ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. బాగా చదివి 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు.

: శివ్వన్న పేట గిరిజన సంక్షేమ కళాశాల, పాఠ శాల లో విద్యార్థులకూ 16 ఫ్యాన్లు, 30 లైట్స్ ను వితరణ గా టిడిపి రాష్ట్ర కార్యదర్శి విరేష్ దేవ్ ఆదేశాల మేరకు సిబ్బంది కళాశాల ప్రిన్సిపాల్ సత్యవతి,సిబ్బంది కి అంద చేశారు.

ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ గణేష్, వార్డెన్ చక్రపాణి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత సివిల్స్ కోచింగ్ దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగింపు

ఇన్చార్జి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి జెసి డా.ఎం జె అభిషేక్ గౌడ



**పాడేరు,పెన్ పవర్ మార్చి 12.** అల్లూరి జిల్లా ఉచిత సివిల్స్ కోచింగ్ దరఖాస్తులు స్వీకరణ ఈనెల 15వ తేదీ వరకు పొడిగించామని ఐ.టి.డి.ఏ ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం.జె అభిషేక్ గౌడ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.గిరిజన అభ్యర్థుల అభ్యర్థన మేరకు దరఖాస్తులు గడువు పొడిగించడం జరిగిందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సివిల్స్ శిక్షణను విద్యావంతులైన గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

## సంక్షేమశాఖ మంత్రి 1/70 చట్టం పై కట్టుబడి ఉన్నామని ప్రకటించడం నిజమేనా లేక ఆదివాసులను నమ్మించి మోసం చేయడమా..????

- ఏజెన్సీలో గిరిజనేతరులకు పక్కా గృహాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే శిరీష దేవి అసెంబ్లీలో ప్రస్తావించడం తగదు
- ప్రభుత్వం1/70 చట్టం సవరణకు కుట్రలో భాగమేనా..???
- ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ.




**పాడేరు,పెన్ పవర్ మర్చి 12** రాష్ట్ర శాసనసభలో రంప చోడవరం ఎమెల్యే మిరియాల శిరీషాదేవి గిరిజనేతరులకు పక్కా గృహాలు మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని చట్టసభలో మాట్లాడడం ఆదివాసులకు ఆదివాసీ హక్కులు,చట్టాలకు ద్రోహం చేయడమేనని, ఆదివాసుల హక్కులు, చట్టాలు జోలికిస్తే సహించేది లేదని ఏ.పీ గిరిజన సమాఖ్య హెచ్చరించింది.ఏ.పీ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ పత్రిక విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 1952 ముందు నుండి రంపచోడవరం ఏజెన్సీలో నివసిస్తున్న గిరిజనేతరులకు పక్కా గృహాలు నిర్మించుకోవడం కోసం ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని రంపచోడవరం ఎమెల్యే శిరీషదేవి అడగడం పై 1/70 చట్టం ఉల్లంఘించడమే అవుతుందన్నారు.1/70 చట్టం పై ఇటీవల శాసనసభ స్పీకర్ ప్రకటనకు వ్యతిరేకంగా ఆదివాసులు తిరగ బడ్డారని, దీనికి ప్రభుత్వం దిగి వచ్చిందని,రాష్ట్ర ముఖ్యమంత్రి,గిరిజన సంక్షేమశాఖ మంత్రి 1/70 చట్టం రక్షణకై కట్టుబడి ఉన్నామని ప్రకటించడం నిజమేనా లేక ఆదివాసులను నమ్మించి మోసం చేయడమా అనీవారు ప్రశ్నించారు. ఆదివాసీ ప్రజాప్రతినిధి ఆదివాసీ హక్కులు,చట్టాలు నిర్వీర్యం చేసేవిధంగా మాట్లాడడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం1/70 చట్టం సవరణకు కుట్రలో భాగమేనని అనుమానించాల్సి వస్తుందని. ఎమెల్యే శిరీషదేవి మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసులు రాష్ట్రంలో అనేక సమస్యలతో సతమతమవుతున్నారని జీఓ నెంబర్-3 చట్టబద్ధత కల్పించాలని ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిపికేషన్ విడుదల చేయాలని ఆదివాసీ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఆదివాసుల సమస్యల పై మాట్లాడకుండా ఏజెన్సీ షెడ్యూల్ ఏరియాలో అక్రమంగా నివసిస్తున్న గిరిజనేతరులకు పక్కా భవనాలు నిర్మించాలని ప్రభుత్వానికి కోరడం1/70 చట్టం,పెసాచట్టాన్ని ఉల్లంఘించడమేనని తక్షణమే రంప చోడవరం ఎమెల్యే మిరియాల శిరీషదేవి ఆదివాసీ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణరావు,రాజు,చంటి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## హుకుంపేటలో విజయవంతంగా పాఠశాల సముదాయాల రెండవ సమావేశం





**పెన్ పవర్ మార్చి 12** హుకుంపేటలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ రెండవ సమావేశం జరిగింది. అన్ని యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు 105 మంది ఈ సమావేశంలో పాల్గొన్నారు. అని కాంప్లెక్స్ చైర్మన్ కే సువర్ణ రాజు తెలిపారు. జిల్లా ప్రాజెక్టు అధికారి సమగ్ర శిక్ష డాక్టర్ స్వామి నాయుడు స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి హాజరై వాటి యొక్క ఉద్దేశాన్ని ఉపాధ్యాయులకు వివరించారు వాటి యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతిష్టాత్మంగా ఈ సమావేశాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ చెల్లయ్య మరియు ఈశ్వరరావు పాల్గొని ఉపాధ్యాయులకు పలు సూచనలు తెలియజేశారు

## సికిల్ సెల్ ఎనీమియా కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి




**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మార్చి 12 :** సికిల్ సెల్ ఎనీమియా కేసులపై వైద్య అధికారులు స్వయంగా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా కేసులు వివిధ కారణాలతో భవిష్యత్తులో ముందడుగు వేయుటకు వెనుకంజ వేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ పరంగా వారికి అనేక ప్రయోజనాలు ఉన్నాయని, వాటిని వారు పొంది మంచి ఆరోగ్యం, భవిష్యత్తు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. గర్భిణీ స్త్రీల నమోదులో జాప్యం జరగరాదని ఆయన అన్నారు. అభా ఐడి వెంటనే వచ్చే విధంగా చేయాలని ఆయన పేర్కొన్నారు. మొండెంఖల్లు తదితర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో శత శాతం ప్రసవాలు ఆసుపత్రిలో చేయడం పట్ల వైద్య అధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. అసంక్రమిత వ్యాధుల సర్వే బాగా చేపట్టాలని అన్నారు. అందులో ఆర్ ఆర్ బీ పురం వైద్య అధికారి బాగా చేయడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. భద్రగిరి, సాలూరు, కురుపాం ఆసుపత్రుల అదనపు భవనాల పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. జిల్లాకు ఐదు అంబులెన్స్ లు, ఒక సంచార ఎక్స్ రే యూనిట్ వచ్చాయని వాటిని త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్ భాస్కర రావు మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న వైద్య ఆరోగ్య సేవలను వివరించారు.

ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారి ఎం వినోద్, డిప్యూటీ డి.ఎం.హెచ్. ఓ లు టి జగన్మోహన రావు, పద్మజ, ఆర్ బి ఎస్ కె జిల్లా సమన్వయ అధికారి పి ఎల్ రఘు కుమార్, సహాయ మలేరియా అధికారి సూర్యనారాయణ, మలేరియా కన్సల్టెంట్ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సాగు, విక్రయం, రవాణా చట్ట రీత్యా నేరం

- ప్రజలకు పరివర్తన - అవగాహన సదస్సు.
- మండల వ్యవసాయాధికారి ఎమ్ శ్రీనివాసబాబు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 12.**గంజాయి సాగు, విక్రయం, రవాణా చెయ్యటం చట్టరీత్య నేరమని, వాటి జోలికి పోకుండా ప్రజలు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని మండల వ్యవసాయధికారి ఎమ్ శ్రీనివాసబాబు అన్నారు. మండలంలో గల బరడ పంచాయతీ బిమిడి గ్రామంలో జిల్లా కలెక్టరు ఆదేశాలతో రైతులు, మహిళా సంఘాలు, గ్రామ పెద్దల సమక్షంలో పరివర్తన - సద్దసును బుదవారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. గంజాయి జోలికి పోవద్దని, గంజాయి కేసుల్లో ఇరుక్కుని జీవితాలను నాశనం చేసుకోవద్దని, గంజాయి సాగు చేయటం వల్ల జరిగే నష్టాలను ప్రజలు గూర్చి వివరించారు. ప్రజలకు ఆదాయాన్ని, ఆరోగ్యాన్ని ఇచ్చే సాంప్రదాయ పంటలు, వాణిజ్య పంటలు, కూరగాయ పంటలు సాగు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులందరిచేత గంజాయి సాగుచేయమని ప్రతిజ్ఞ చేయించారు. గంజాయికి ప్రత్యామ్నాయంగా మామిడి, జీడి మామిడి, సిల్వర్ ఓక్, కాఫీ, మిరియాలు, పసుపు, అల్లం వంటి పంటల సాగుకు ప్రభుత్వం మొక్కలు, విత్తనాలు ఇవ్వాలని రెట్కతులు కోరగా అవి ఏర్పాటుకి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ ప్రతినిధులు అద్దు, బిస్నాథ్, వెంకట్ రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాడేరు నియోజకవర్గం నుండి ఆవిర్భావ సభకు సమన్వయకర్తగా గొర్లె వీర వెంకట్ నియామకం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 12:** పిఠాపురంలో ఈనెల 14వ తేదీన నిర్వహించనున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం నుండి సమన్వయకర్తగా అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గొర్లే వీర వెంకట్ ను జనసేన పార్టీ అధిష్టానం నియమించింది. పాడేరు నియోజకవర్గం నుండి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలను సమన్వయ పరుస్తూ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు తరలించటం వంటి కార్యక్రమాలను వీరు నిర్వహించాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా వీర వెంకట్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తనను ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు పాడేరు నియోజకవర్గం నుండి సమన్వయకర్తగా నియమించినందుకు పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, అలాగే పాడేరు అసెంబ్లీ, అరకు పార్లమెంట్ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వంపురీరు గంగులయ్యకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని వారు ఇచ్చిన బాధ్యతలను అంతఃకరణ శుద్ధితో నిర్వహిస్తానని గొర్లె వీర వెంకట్ తెలిపారు.

# జిల్లాలో మత్స్య సంపద అభివృద్ధికి చర్యలు..






**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మార్చి 12:** జిల్లాలో మత్స్య సంపద అభివృద్ధి చెందడానికి పలు చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా మత్స్య శాఖ అధికారి వేముల తిరుపతయ్య తెలిపారు.
మత్స్య సంపద వృద్ధి చేయాలన్న సంకల్పంతో చేపల పెంపకంలో ఫిషర్ మెన్ కోపరేటివ్ సొసైటీస్, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, వందనవికాసకేంద్రాలతో భాగస్వామ్యం చేసి మత్స్య ఉత్పత్తి వృద్ధి చేయడానికి క్యాప్టింగ్ ఫిష్ సీడ్ రేరింగ్ యూనిట్స్" (చెరువులలో చెరువు) నిర్మించుకునే లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్ఆర్ఈజిఎస్, నీటిపారుదల శాఖ, డిఆర్డిఏ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిపి ట్యాంక్లు 30ఇ15ఇ1.5 మీటర్లు లేదా 40%ఇ20 ఇ% 1.5/2 మీటర్ల కొలతలతో ట్యాంక్లను నిర్మించుకోవాలని సూచించారు. చేపల పెంపకంలో మత్స్యకారులను భాగస్వామ్యం చేసి తద్వారా మేలైన, నాణ్యమైన చేపపిల్లలు అధిక ఉత్పత్తి సాధించుటకు అవకాశం ఉంటుందన్నారు. మత్స్యకారుల్లో శాస్త్రీయ, సాంకేతిక అవగాహన పెరిగి వారి జీవన స్థితిగతులు పెంపొందించి జీవనొపాధి మరింత మెరుగుపడుతుందని తెలిపారు. ఒక హెక్టర్ లో క్యాప్టిల్ సీడ్ నర్సరీ చెరువులో 1 కోటి స్పాన్ వేస్తే 30 రోజుల్లో 25 నుండి 30 లక్షలు ఫ్రై, 20 రోజుల్లో 10. నుండి 12 లక్షల ఫింగర్లింగ్స్ చేపపిల్లలు ఉత్తత్తి అవుతాయని వివరించారు.
జాతీయ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్ ఫాం (ఎన్ఎఫ్డిపి), శ్రమ్ పోర్టల్స్ లో ఫిషర్స్, ఫిష్ వెండర్స్, ఎంటర్ ప్రెన్యూర్స్, టేడర్స్, ఫిష్ వర్కర్స్, మత్స్యకారుల కోపరేటివ్ సొసైటీ సభ్యులు తప్పనిసరిగా వారి వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. నమోదు చేయనుకోవడం వల్ల వారికి జీవిత భీమా, బ్యాంక్ రుణాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు.
మత్స్యకారుల కోపరేటీవ్, ఆర్గనైజేషన్స్,ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ కన్వర్షన్స్ చేయించుకోవాలని సూచించారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా 2021-22, 2022-23లలో మిగులు నిధులతో నలబై శాతం సబ్సిడీతో 10 లక్షల విలువైన మూడు కియోస్కోలు, 20 లక్షల విలువైన లైవ్ ఫిష్ వెండింగ్ సెంటర్లు, 50 లక్షల యూనిట్ల ఫిష్ రెస్టారెంట్స్, కోటి యూనిట్ల ఆక్వా హబ్, 20లక్షల నాలుగు చక్రాల లైవ్ ఫిష్ రవాణా, ఇన్సులేటెడ్ వాహనాలను నిరుద్యోగులు పొందవచ్చని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అభివృద్ధి అధికారులు డి. గోపీకృష్ణ,శ్రీదేవి, జిల్లా మత్స్య సహకార సంఘం ఉపాధ్యక్షులు లక్ష్మణరావు, ఎన్ జి ఓ సభ్యులు, నీటిపారుదల శాఖ జేఈ, ఏఈఈఎస్, ఎన్ ఆర్ఈజిఐఎస్, ఏపిఒఎస్, టెక్నికల్ అసిస్టెంట్స్, ఎస్ హెచ్ జి టి, మత్స్య సహకార సంఘ అధ్యక్షులు, డైరెక్టర్స్, ప్రెసిడెంట్లు,గ్రామ మత్స్య సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైసీపీ 15వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**పాడేరు,పెన్ పవర్ మర్చి 12.** అల్లూరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పాడేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసన సభ్యులు వైసీపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు వైసీపీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు కలిసి జెండా ఆవిష్కరణ చేసి కేక్ కటింగ్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు,పాడేరు పాత బస్టాండ్ వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.
శాసన సభ్యుడు విశ్వేశ్వర రాజు పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజా సంక్షేమం పార్టీ కులాలకు మతాలకు అతీతంగా రాజకీయాలకు అతీతంగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమమే ధ్యేయంగా నడుచుకుంటుందని అన్నారు, జగన్మోహన్ రెడ్డి పార్టీ స్థాపించినప్పటి నుండీ ఇప్పటి వరకు రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అండగా నిలుస్తూ దివంగత నేత రాజశేఖరరెడ్డి ఆశయాలతో నడుచుకుంటూ ప్రజలు మన్ననలు పొందారు అని అన్నారు.జగన్మోహన్ రెడ్డి గతంలో ప్రతిపక్షంలో ఉండి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని కూడా రాష్ట్ర ప్రజలకు అండగా ఉంటూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఉన్నారని తెలిపారు.ఇచ్చిన మాట తప్పకుండా 2019 లో ప్రభుత్వం ఏర్పడి పూర్తి స్థాయిలో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి మరెన్నో పథకాలు అందించి రాష్ట్ర ప్రజలకు అవ్వ తాతలు మొదలుకొని అక్క చెల్లెమ్మలు అన్న తమ్ముళ్లు వరకు ప్రతివాడు మోకంలో చిరునవ్వును అందించారు.బి
ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం ఓటమీ భయంతో మూడు పార్టీలు జతకట్టి ప్రజలకు సూపర్ సిక్స్ హామీలు పేరు చెప్పి అధికారంలోకి వచ్చారు.ప్రస్తుతం రాష్ట్రంలో రాక్షస పరిపాలన కొనసాగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ ఈ తొమ్మిది నెలల్లోనే సంక్షేమం అభివృద్ధికి పూర్తిగా మోసం చేశారని.ప్రజలందరూ ఒకటే కోరుకుంటున్నారు మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలని కోరుతున్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో అరకు శాసన సభ్యులు రేగం మత్యలింగం, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, మాజీ శాసన సభ్యులు చెట్టి పాల్గుణ, కొట్టగుల్లి భాగ్య లక్ష్మి, రాష్ట్ర జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు,పాడేరు, అరకు నియోజక వర్గాల వైఎస్ఆర్ సీపీ జడ్పీటీసీలు, ఎంపీపీలు,మండల పార్టీ అధ్యక్షులు,వైస్ ఎంపీపీ లు,నియోజక వర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు ఎంపీటీసీలు,సర్పంచులు, వివిధ పార్టీ పదవుల్లో ఉన్న నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# జాబ్ క్యాలెండర్ పేరుతో యువతను వంచనకు గురిచేసిన వైసిపి



**గాజువాక పెన్ పవర్, మార్చి 12**
ఎన్నికల సమయంలో ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఇస్తానని యువతను నమ్మించి దారుణంగా మోసం చేసింది మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని నవ్యాంధ్రప్రదేశ్ నిరుద్యోగ సంఘం జిలా మహిళా అధ్యక్షురాలు పావని ప్రసన అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్చి 12వ తేదిన యువతపోరు అనే నినాదంతో మరలా యువతను మోసం చేయడానికి రోడ్డు ఎక్కటం సిగ్గుమాలిన చర్య అని ఎద్దేవా చేశారు . వాస్తవానికి జగన్మోహన్ రెడ్డి జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులతో పాటు, విద్యార్థులకు విద్యా దీవెన, వసతి దీవెన ,అమ్మఒడి పేర్లతో ప్రజలను మభ్యపెట్టి,మోసం చేసి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన అనంతరం కొన్ని కోట్ల బడ్జెట్ ను విడుదల చేయకపోవడం వలన చాలామంది ఆ ఫీజులు చెల్లించలేని విద్యార్థులు కోకొల్లలు అని , చివరకు కాలేజీల యాజమాన్యాల పరిధిలోనే సర్టిఫికెట్లు ఉండటం ప్రతి ప్రైవేట్ కాలేజీలలో మీరు ఎంక్వయిరీ చేస్తే తెలుస్తుందని చెప్పారు. అంతేకాకుండా జగన్మోహన్ రెడ్డితో పాటు తమ వైసిపి నాయకుల అక్రమ సంపాదన కొరకు యువతను ఉపయోగించి లిక్కర్, గంజాయి, హెరాయిన్ లాంటి మత్తు పదార్థాల క్రయవిక్రయాలతో చేపించి కోట్ల రూపాయల సంపాదించారు. ఈ రాష్ట్ర అభివృద్ధికి ప్రధానంగా వనరుగా ఉండవలసిన యువతను పక్కదారి మళ్ళించి ఆ విద్యార్థుల తల్లిదండ్రుల కడుపుకోతకు కారణం జగన్మోహన్ రెడ్డి కదా అని చెప్పారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకులు లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువతకు ఉపాధి, ఉద్యోగాలే లక్ష్యంగా ప్రైవేటు ,ప్రభుత్వ ఉద్యోగాల కొరకు అన్వేషిస్తూన్నారని గుర్తు చేశారు. త్వరలో సుమారు 17000 టీచర్ ఉద్యోగాలకు కూడా నోటిఫికేషన్ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు . ఇప్పటికే ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఎన్నికల సమయంలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనలో భాగంగా ఇప్పటికే చాలా మంది యువతకు రాష్ట్ర ,దేశం విదేశాలలో ఉద్యోగాలు కల్పించారని గుర్తు చేశారు. యువత చాలా మేధావులని జగన్మోహన్ రెడ్డి గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు

# ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలి



**విశాఖ ఉత్తరం, పెన్ పవర్ మార్చి 12:** ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ సిపిఐ విశాఖ జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం పెద్ద సంఖ్యలో పేదలు విశాఖ సీతమ్మధార కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎం రమేష్ కి ఎం పైడిరాజు, పాత్రపిల్లి చంద్రశేఖర్ తదితరులు ప్రజలు చేత వ్యక్తిగత దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా హామీ అమలుకు చర్యలు తీసుకోలేదన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 3.20 లక్షల కోట్ల భారీ బడ్జెట్లో ఇళ్ల స్థలాల కోసం నిధులు కేటాయించలేదని, కనీసం 10 వేల కోట్ల రూపాయలు దీనికి కేటాయించాలని, ఈబడ్జెట్ సమావేశాల్లో దీనిపై నిర్ణయం తీసుకోవాలని, లేని పక్షంలో పేద ప్రజలను సమీకరించి పోరాటం చెయ్యడానికి వెనుకాడమని హెచ్చరించారు. టిడ్కో ఇళ్ల కోసం లబ్ధిదారులకు 25వేలు, 35వేలు, 50వేలు, ఒక లక్ష చొప్పున కట్టారని, టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేసి, మౌలిక సదుపాయాలు సమకూర్చి లబ్ధిదారులకు వెంటనే ఇవ్వాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ తాసిల్దార్లకు కలెక్టర్లకు దరఖాస్తులను అందజేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాపితంగా వేలాది మంది పేదలు దరఖాస్తులు అందజేశారని తెలిపారు.
ఇంకో పక్క జగన్ మోహన్ రెడ్డి ప్రచార అఆర్భాటంతో 35 లక్షలు మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చామని చెపుతున్నా నివాశాలకు 50 కీ మీ దూరంగా వర్షాలు వస్తే కోట్టుకుపోయేవి ఎందుకు పనికిరాని ఇచ్చి గొప్పగా చేసామని చెప్పుకుంటున్నారన్నారుచంద్రబాబు కూటమి ప్రభుత్వం పట్టణాలలో రెండు సెంట్లు ఇస్తామని చెప్పి ఊరికి దూరంగా గ్రామాల్లో ఇస్తే మూడు సెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.
పేదలకు ఇవ్వడానికి ప్రభుత్వం భూములు లేవని చెపుతున్నారని వేల ఎకరాల భూములు కబ్జాదారుల కోరల్లో ఉన్నాయని వాటిని స్వాధీనం చేసుకొని అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గం సభ్యులు షేక్ రహిమాన్ , జి.ఎస్.జె. అచ్యుత్ రావు , సిపిఐ జిల్లా సమితి సభ్యులు పడాల.గోవింద్ నెయ్యల.నాగభూషణం, వాసపల్లి.నల్లయ్య, ఆదారి ఆదినారాయణ ఏఐవైఎఫ్ నాయకులు ఎన్.మధురెడ్డి, ఆర్.అశోక్, అడ్డూరు.శంకర్రావు, లంక.గోవింద్, లక్ష్మణ్ రెడ్డి, పార్టీ తదితరులతో పాటు ఇళ్ళు లేని పేదలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చట్టసభలకు ఎన్నికైన ఆదివాసీ ప్రజాప్రతినిధుల వలనే ఆదివాసులకు పెద్ద ముప్పే రానుంది

- మేలుకో! ఓ ఆదివాసి...
- ఎమ్మెల్యే శిరీషదేవి గిరిజనేతరులకు ఏజెన్సీలో గృహాలు మంజూరు చేయాలని అసెంబ్లీలో మాట్లాడటం విడ్డూరం
- ఇది ముమ్మాటికి ఆదివాసుల హక్కులను ఉల్లంఘించడమే!
- రింతాడ ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్



గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 12:ఆదివాసి చట్టాలపై అవగాహన రహితంగా రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి మంగళవారం అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడుతూ ఆదివాసేతరులకు ఏజెన్సీలో గృహాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం ఆదివాసుల హక్కుల ఉల్లంఘించడమేనని రింతాడ ఉప సర్పంచ్ సోమేష్ కుమార్ తీవ్రంగా ఖండించారు.బ్రిటిష్ కాలం నుంచి ముఖ్యంగా ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతంలో ఆదివాసి ప్రాంతాల పాలన ప్రత్యేకంగా ఉంది.సాధారణ పాలన నుంచి ఆదివాసి ప్రాంతాలను పాక్షికంగా మినహాయించడం జరిగింది.ఆదివాసి భూమి హక్కుల పరిరక్షణ,దోపిడి నుండి విముక్తి,ప్రభుత్వ పాలనలను ఆదివాసులకు మరింతగా చేరువగా ఉంచడమే చట్టాల ముఖ్య ఉద్దేశం.ఆదివాసి హక్కులు,చట్టాలు కాపాడాల్సిన ప్రజాప్రతినిధులే. ఆ చట్టాలను ఉల్లంఘిస్తూ, అవగాహన రహితంగా మాట్లాడుతూ ఆదివాసి చట్టాలకి మరో గండంగా నెట్టుతున్నారు.ఆదివాసి రిజర్వేషన్ తో గెలిచిన రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి ఆదివాసుల సమస్యలను వదిలి,ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతంలో ఎటువంటి హక్కులు లేని ఆదివాసేతరులకు వత్తాసు పలకడం,అభివృద్ధి పేరిట పెట్టుబడులు పెట్టుటకు 1/70 భూ బదలాయింపు చట్టం ని సడలించాలని అదే పార్టీకి చెందిన శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలతో ఆదివాసులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నది చట్టసభలో ఎన్నికైన ప్రతినిధులే.కనుక చట్టసభలకు ఎన్నికైన ఆదివాసీ ప్రజాప్రతినిధుల వలనే ఆదివాసులకు పెద్ద ముప్పే రానుంది అని సోమేశ్ కుమార్ పేర్కొన్నారు.ఓ ఆదివాసి మేలుకో!...తరతరాలు బతకాలంటే,నీ ఉనికి ఉండాలంటే,నీ ప్రాంతం కాపాడాలనుకుంటే,నీ హక్కులు,నీ చట్టాలు,నీ సంస్కృతి కాపాడాలంటే,నీ భూమి,నీరు,సంపద,నీ అడవి కావాలనుకుంటే ప్రతి ఒక్కరు ఆడ మగ పిల్ల-పెద్దలు,అన్ని తెగలవారు,అన్ని ప్రాంతాలవారు చైతన్యవంతులై,ఐక్యతతో నిరంతర పోరాటం మన హక్కుల సాధనకు మార్గం...అందుకై బూర్జువ రాజకీయ పార్టీల మీద కాని,మన తరపున ఎన్నికైన ప్రతినిధుల మీద గాని ఆధారపడవద్దు.మనందరం ఐక్యం పోరాటంతోనే ఆదివాసి చట్టాలు,హక్కులు సాధించుకోగలమన్నారు.

# ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు





**గాజువాక :పెన్ పవర్, మార్చి 12:** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో పాత గాజువాక జంక్షన్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ డిప్యూటీ రీజినల్ కోఆర్డినేటర్, మాజీ శాసనసభ్యుడు తిప్పల నాగిరెడ్డి విచ్చేసి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి గజమాల వేసి పార్టీ జెండాని ఎగురవేశారు. అనంతరం జిల్లా పరిషత్ జంక్షన్ నుండి కలెక్టరేట్ వరకు జరగనున్న యువత పోరులో పాల్గొనేందుకు ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, వార్డు ఇంచార్జిలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేదల గృహ నిర్మాణాల కోసం అదనపు ఆర్థిక సహాయం

**జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**

**స్టాఫ్ రిపోర్టర్, అనకాపల్లి, మార్చి 12:** జిల్లాలో అసంపూర్తిగా ఉన్నఇళ్ల నిర్మాణంపూర్తి చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. అదనపు ఆర్థిక సహాయం వినియోగించుకొని ఇంటి నిర్మాణాలను పూర్తిచేసుకోవాలని జిల్లా కలెక్టరు తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం క్రింద ఎస్సీ, బీసీ, ఎస్టీ, పివిటిజి లబ్దిదారులకు గృహాలు మంజూరై వివిధ దశల్లో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్నలబ్దిదారులకు ఈ అదనపు ఆర్థిక సహాయం అందజేయబడుతుందని తెలియజేసారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంలో భాగంగా 2029 నాటికి 'అందరికీ ఇళు' నిర్మించాలనే లక్ష్యంలో భాగంగా వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న ఇళ్ల నిర్మాణం పూర్తి చేయుటకు ప్రస్తుత యూనిట్ విలువ 1.80 లక్షల రూపాయలకు అదనంగా ఎస్సీ, బీసీలకు 50 వేలు, ఎస్టీలకు 75 వేలు, పివిటీజీలకు లక్ష రూపాయలుచొప్పునఅదనపు మొత్తాన్ని ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు.
అనకాపల్లి జిల్లాలో ప్రస్తుతం 17,749 గృహాలు నిర్మాణ దశలో ఉన్నాయని, వీటిలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించి 13,548 మంది లబ్దిదారులకు 70.04 కోట్ల రూపాయలుఅదనపుఆర్థిక సహాయం అందచేస్తారని చెప్పారు. జిల్లాలో మే నెలాఖరు నాటికి 13,687 గృహాలు పూర్తి చేసేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు తెలిపారు. లబ్దిదారులు కూడా ప్రభుత్వం అందిస్తున్న ఈ అదనపు ఆర్థిక లబ్ది సదవకాశాన్ని వినియోగించుకొని సొంతింటి కల సాకారం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.



## కాఫీ పంట యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పాడేరు మర్చి 12:** అల్లూరి సీతారామరాజు జిల్లా డి గొందురూ ల్యాండ్ స్కేప్ పరిధిలో మద్దులబంధ గ్రామంలో ఆర్ వై ఎస్ ఎస్ మరియు సభల్ ప్రాజెక్టులో భాగంగా మండల స్థాయి కాఫీ యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మార్చి ఏప్రిల్ మరియు మే నెలలో కాఫీ తోటల్లో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు క్లుప్తంగా సభల్ సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ నాయుడు గారు రైతులకు వివరించారు. ఆర్ వై ఎస్ ఎస్, వాసన్ సంస్థల ఆధ్వర్యంలో 100 మంది ఆదర్శ రైతులను గుర్తించి కాఫీ మోడల్ ప్లాట్ లను తయారు చేయించి వారికి ప్రతి నెల యాజమాన్యం పద్ధతులపై మరియు చీడపీడల యాజమాన్యలపై అవగాహన కార్యక్రమాలు సబల్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని సంస్థ ప్రతినిధులు తెలియజేశారు. కాఫీ మరియు మిరియాలు పంటల్లో దిగుబడి పెంచడమే ప్రధాన ధ్యేయంగా ప్రాజెక్టు కృషి చేస్తుందని ఆర్ వై ఎస్ ఎస్ ప్రతినిధి రవీంద్ర గారు తెలియజేశారు. కాఫీలో వచ్చు కాండం తొలచు పురుగు ఆకుమచ్చ తెగులు నివారణ చర్యలు వవివరిస్తూ వేసవికాలంలో చేయాల్సిన ఇతర కార్యక్రమాలు అయిన అగ్గి లైన్లు, మల్చింగ్, ఎండు కొమ్మలు తీయుట, ఫ్రెంచ్లు ఏర్పాటు చేయుట వంటి వాటిన గురించి క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా నేర్పించిన కార్యక్రమాలను కాఫీ తోటలో రైతుల చే ప్రత్యేకంగా చేయించి డెమో చూపించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సబల్ ప్రాజెక్టు ప్రతినిధులు సత్యనారాయణ, ఆర్ వై ఎస్ ఎస్ సిబ్బంది ,కాఫీ బోర్డు లైజన్ వర్కర్లు, వివిధ గ్రామాలకు చెందిన కాఫీ రైతులు పాల్గొన్నారు. రైతులు తమ యొక్క అభిప్రాయాలను వ్యక్తపరుస్తూ ఇటువంటి కార్యక్రమాలు జరపడం వలన తమకు చాలా ఉపయోగం ఉంటుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలి

**వార్డ్ పర్యటించిన రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం**



**గాజువాక :పెన్ పవర్, మార్చి 12**

మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరిస్తానని వార్డు పర్యటనలో భాగంగా రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం అన్నారు. 87 వార్డు పరిధిలో పాత వడ్లపూడి అంబేద్కర్ కాలనీ వాసులు ఎప్పటి నుంచో మంచినీటి సమస్యతో బాధపడుతున్నారని వారి సమస్యను పరిష్కరించేందుకు వాటర్ డిపార్ట్మెంట్ ఏఈ తో పర్యటించారు . ఫిబ్రవరి నెలలో సుమారు 20 లక్షలు వ్యయంతో వాటర్ పైప్ లైన్ మనుమతులకు శంకుస్థాపన చేయడం జరిగిందని, త్వరలో నీటి సమస్య తో బాధపడుతున్న వారందరికీ ఊరట కలుగుతుందని, తక్షణమే పనులు ప్రారంభించిన పూర్తయ్య విధంగా కృషి చెయ్యాలని జగన్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు రాజన్న రాజు, సీనియర్ నాయకులు ప్రగడ దానయ్య, కాణితి నాగేశ్వరరావు, పోతల కృష్ణ, జాన్ రమేష్, గండేపల్లి రాము, ముత్యాల నాయుడు, వాటర్ డిపార్ట్మెంట్ సిబ్బంది అప్పారావు, శ్రీను,గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ మోడల్ టెస్ట్ పరీక్షను నిర్వహించిన పోలీస్ శాఖ

సిఐ వి.వర ప్రసాద్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్ , మార్చి 12 :** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు సంబంధించి మోడల్ టెస్ట్ పరీక్షను నిర్వహించినట్లు జీకే వీధి సిఐ వి.వరప్రసాద్ మీడియాకు తెలిపారు. గూడెం కొత్త వీధి మండలంలో రెండు పోలీస్ స్టేషన్ల పరిధిలో రింతాడా,జీకే వీధి,పెదవలస,దారకొండ,సీలేరు ఐదు స్కూల్స్ కూడాను ఈ మోడల్ టెస్ట్ అనేది కండక్ట్ చేయడం జరిగింది అని తెలిపారు. పిల్లలు ఎవరైతే పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ కి ప్రిపేర్ అవుతున్నారో ముందుగానే మనం మోడల్ టెస్ట్ కండక్ట్ చేయడం వల్ల ఎగ్జామ్ పేపర్,క్వశ్చన్ పేపర్ ఎలా ఉంటుంది అలాగే ఓఎంఆర్ షీట్ ఎలా ఫిల్ చేయాలి ఇవన్నీ కూడా ముందుగా ప్రాక్టీస్ అవ్వడమే కాకుండా వాళ్లకు ఎలా చేయగలిగాలి అనేది ఒక ప్రాక్టీస్ అనేది అవుతుందని ఉద్దేశంతో ఈ టెస్ట్ కండక్ట్ చేయడం జరిగింది దీనికి మంచి స్పందన వచ్చింది. పిల్లలు కూడాను చక్కగా పాల్గొన్నారు.వాళ్లకు కూడా చాలా ఉపయోగం అయింది. వాళ్ళందరూ కూడా చాలా చక్కగా స్పందించడం జరిగింది. అలాగే స్కూల్ టీచర్స్ సహకారంతో ఇది విజయవంతంగా నిర్వహించడం జరిగింది అని ఆయన తెలిపారు.

# కుంబిడి సింగ్ బిర్జీనీ వెంటనే నిర్మించాలి

- సొంత ఖర్చులతో గ్రామాల్లో త్రాగు నీరు ఏర్పాటు
- కనీస సౌకర్యాలు కల్పనలో పాలకుల నిర్లక్ష్యాన్ని ఉపేక్షించం
- సి.పి.ఎం పార్టీ ప్రజా చైతన్య యాత్ర లో పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పల నరస డిమాండ్



**పాడేరు,పెన్ పవర్ మర్చి 12.** అల్లూరి జిల్లా ఆదివాసీ గ్రామాలైన కుంబిడి సింగ్ వాగు వద్దు బిర్జీనీ వెంటనే నిర్మించాలని, ఆదివాసీ ప్రాణాలను రక్షించాలని సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పల నరస ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సి.పి.ఎం పార్టీ జి.మాడుగుల మండల కమిటీ అధ్యర్వంలో స్థానిక సమస్యలు పరిష్కారం కోసం ప్రజా చైతన్య యాత్రను కుంబిడి సింగ్ పంచాయితి లో గద్దె రాయి,కుంబిడి సింగ్ గ్రామాల్లో సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పలనరస తో కూడిన ప్రతినిధిల బృందంతో చైతన్య యాత్ర ను నిర్వహించారు.గ్రామాల్లో ప్రజల నుండి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు.రాళ్ళ గెడ్డ, కుంబిడి సింగ్ గ్రామాల మధ్యలో ఉన్న మత్యగడ్డ వాగులను పరిశీలించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పలనరస పత్రికల విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మత్యగడ్డ వాగుల్లో ఇప్పటికీ 5 మంది వరకు అత్యవసర పరిస్థితుల్లో వాగు ఒడ్డున వచ్చి వరదలకు గల్లంతు అయ్యారని,పాలకుల నిర్లక్ష్యానికి ఇంకా ఎంత మంది ప్రాణాలు బలి చేయాలని చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో 40లక్షల రూపాయలకు తో బిర్జి నిర్మాణానికి కేటాయించాలని నిధులు కూడా దారీ మళ్ళించడం అన్యాయం అన్నారు.వృద్దులు,గర్భిణీలు, చిన్నపిల్లలు వర్షం కాలం లో ప్రయాణం అత్యంత దయనీయ స్థితిలో ఉంటుందని,కనీసం అంబులెన్స్ కూడా గ్రామాల్లో రావడం లేదని అన్నారు.

బిర్జి లేక గ్రామాల్లో ఇతర అభివృద్ధి పనులు కూడా ముందుకి వెళ్ళ లేని పరిస్థితి సుమారు 15 గ్రామాల్లో ప్రధాన మైన రహదారి పై బిర్జి నిర్మాణం వల్ల సంతలకు అటవీ,వ్యవసాయ ఉత్పత్తుల రవాణకు,ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు ఇబ్బంది ఉండదని,గద్దె రాయి గ్రామాల్లో స్థానిక ప్రజలు 1లక్ష రూపాయలు సొంత నగదుతో త్రాగునీరును ఊటగడ్డ నుండి తీసుకొని వచ్చి సేవిస్తున్నారని పేర్కొన్నారు.జల జీవన్ మిషన్ లో కేటాయించిన వాటర్ మోటార్ మరమ్మత్తులు గుర్రై నేటికీ సంత్సరమైన కనీసం బాగోలేదని అన్నారు.కుంబిడి సింగ్ గ్రామాల్లో ఊటనీరు మాత్రమే ఆధారంగా మారిందని,డ్రైనేజీలు నిర్మాణం,ఇల్లు మంజూరు చేయడం వంటి మొదలగు గ్రామాల్లో కనీస సౌకర్యాలు కల్పనలో పాలకులు తీవ్రమైన తప్పిద్దం చేస్తున్నారని ఆరోపించారు.విద్యుత్ స్థంబాల నేలకొరిగాయి.తక్షణమే సిమెంటు పోల్ ను ఏర్పాటు చేయడం మంచిది అని అన్నారు.

మత్యగడ్డా పైన లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మించే అవకాశం ఉన్న ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల సుమారు 1000 ఎకరాల భూములు సాగునీటి కొరతతో పంట ఉత్పత్తి తగ్గిందని అన్నారు.అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూములకు పట్టాలు ఇవ్వకుండా అధికార యంత్రాంగం జాప్యం సరికాదని అన్నారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ 10 ఎకరాలకు తక్కువ కాకుండా పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు తక్షణమే భూమి సర్వేలు నిర్వహించాలని,గ్రామసభ నిర్వహించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జి.మాడుగుల మండల నాయకులు జె.దిన బందు, జిల్లా కమిటీ సభ్యుడు వంతలా దాస్,స్థానిక పీసా కమిటీ ఉపాధ్యక్షుడు,కార్యదర్శి, వార్డు సభ్యులు,మాజీ సర్పంచ్ తోపాటు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉందాం





### ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

### ప్రత్యేక డ్రైవ్ ద్వారా ప్రజలకు, వర్తకులకు అవగాహన కల్పించిన వైద్యారోగ్య శాఖ

**విశాఖ ఉత్తరం, పెన్ పవర్ మార్చి 12:** పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉందాం.. ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అని వైద్యారోగ్య శాఖ అధికారులు, సిబ్బంది ప్రజలకు, వర్తకులకు పిలుపునిచ్చారు. సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం, 2003 అమలు, ఆవశ్యకత, ఇతర అంశాలపై అవగాహన కల్పించే నిమిత్తం వైద్యారోగ్య శాఖ, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్ పేరుతో బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. స్టేట్ కన్సల్టెంట్ శివశంకర్ ఆధ్వర్యంలో సత్యం జంక్షన్ కూడలి వద్ద పలు పాన్ షాప్ లలో పొగాకు ఉత్పత్తులను పరిశీలించి, కొన్ని దుకాణాలకు జరిమానాలు విధించారు. (సీ ఓ టి పి ఎ ) చట్టం ఆవశ్యకత, అందులో పేర్కొన్న నిబంధనల గురించి ప్రజలకు, వర్తకులకు వివరించారు. ముఖ్యంగా విద్యా సంస్థల సమీపంలో పొగాకు ఉత్పత్తులు విక్రయించరాదనే అంశాన్ని నొక్కి చెప్పారు. ఉత్పత్తుల అమ్మకాలు, ప్రచారం, ప్రకటనలపై ఉన్న పరిమితుల గురించి అవగాహన కల్పించారు. చట్టంలో పొందుపరిచిన అంశాలను అందరూ అవగతం చేసుకొని పొగాకు ఉత్పత్తుల వినియోగానికి దూరంగా ఉండాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. డ్రైవ్ లో భాగంగా నక్కవానిపాలెం ప్రాథమిక



పాఠశాలను సందర్శించి పొగాకు ఉత్పత్తుల వినియోగం ద్వారా కలిగే అనర్థాలపై అవగాహన కల్పించి, పోస్టర్ ను ప్రదర్శించారు. అంతకముందు వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ డ్రైవ్ కు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు.

కార్యక్రమంలో స్టేట్ కన్సల్టెంట్ శివశంకర్, ఎన్.సి.డి. ప్రోగ్రాం ఆఫీసర్ డా. హారిక, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైసిపి 15వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**గాజువాక :పెన్ పవర్, మార్చి 12:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గాజువాక ఎస్సీ సెల్ అధ్యక్షుడు మార్పుడి పరదేశి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పెదగంట్యాడ 75 వ వార్డు జంక్షన్ వద్ద ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు . కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉత్తరాంధ్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ మాజీ గాజువాక శాసనసభ్యుడు తిప్పల నాగిరెడ్డి , గాజువాక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి విచ్చేసి కేక్ కటింగ్ చేసి పార్టీ జెండా ఆవిష్కరణ చేసి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసిన ఘన నివాళులు అర్పించారు.అనంతరం తిప్పల మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ 14 సంవత్సరాల కూడా ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న ప్రజల కోసం ప్రతిపక్ష నాయకుడిగా ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఎనలేని సేవా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజలు హృదయాలు నిలిచే విధంగా కృషి చేయడం జరిగిందని , దివంగత నేత రాజశేఖర్ రెడ్డి



పలు సంక్షేమ పథకాలో ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాది స్తున్నారు దించుకున్నారని, అదేవిధంగా జగన్ మోహన్ రెడ్డి కూడా ఇప్పుడు ప్రతిపక్ష నాయకుడిగా ఈ రాష్ట్రంలో జరుగుతున్న కూటమి ప్రభుత్వం అరాచకాలు రెడ్ బుక్ రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తూ ప్రజలకు అండగా గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు నేడు టిడిపి ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని అన్నారు, పలు ఉద్యమాలు చేపడుతూ ప్రజలకు భరోసా ఇస్తున్నారు అన్నారు. గాజువాక నియోజవర్గంలో తిప్పల దేవన రెడ్డి నాయకత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని నాగిరెడ్డి అన్నారు

ఈ కార్యక్రమంలో కొయ్య భారతి, వెంపాడ అప్పారావు, గంగులూరి రోజా రాణి , మంత్రి శంకర్ నారాయణ, పెట్టా రెడ్డి, ములకలపల్లి వెంకటేష్, కాకినాడ పెంటారావు, డాక్టర్ రాజారావు, గొందేశ రమణారెడ్డి ఈతలపాక మంగరాజు, వంగలపూడి శ్రీను, టేకటి వెంకటరమణ, ఊరుకుటి దేముడు, గొందేసి అప్పల రెడ్డి, గొందేసి రాము, తదితరులు పాల్గొన్నారు.

## 5 ఏళ్లుగా విద్యార్థులను మోసం చేసిన జగన్ రెడ్డి,

- ఇప్పుడు యువత కోసం పోరాటమంటూ డ్రామా?
- వైసీపీ పై తీవ్ర విమర్శలు చేసిన రాష్ట్ర గిరిజన సహకార సంస్థ అరకు పార్లమెంట్ అధ్యక్షుడు మాజీ మంత్రి కిడారి శ్రవణ్ కుమార్



**పాడేరు, పెన్ పవర్ మర్చి 12.**

అల్లూరి జిల్లా పాడేరు కేంద్రం లో కిడారి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షుడు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారీ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో విద్యార్థులను మోసం చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేసి ఇప్పుడు యువత పోరు పేరుతో యువతను వైసీపీ మోసం చేస్తుంది అని యువతకు వైసీపీ చేసిన మోసం వల్ల యువత యొక్క వయోపరిమితి కూడా పెరిగిపోయింది అని నిరుద్యోగులకు శాపంగా గత వైసీపీ ప్రభుత్వం మారింది కాబట్టి ప్రజలు వైసీపీ నీ ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు అని ఇంకా యువతను మభ్యపెట్టడానికి యువత పోరు చేస్తే గత ఎన్నికల్లో వచ్చిన ఫలితాల కన్నా దారుణం గా ఉంటుంది అని 5 ఏళ్ళ పాలనలో ఒక్క డీఎస్సీ పోస్ట్ అయినా తీశారా అని ప్రశ్నించారు.జరిగన నిరుద్యోగులకు గుండెకాయలాంటి జీవో నెం 3 రద్దుపై కనీసం రివ్యూ పిటిషన్ కూడా వైయలేని

దౌర్భాగ్యదుస్థితి వైసీపీ పార్టీది అని ఏద్దవా చేశారు గత జగన్ రెడ్డి ప్రభుత్వంలో వేలాది జీపీఎస్ స్కూల్స్ ని రాష్ట్ర వ్యాప్తంగా రద్దు చేశారు. కుటుంబంలో ఎంత మంది ఉన్నా ఫీజ్ రీయంబర్స్మెంట్ ఇచ్చేది అని అమ్మవడి కింద పేరు మార్చి కుటుంబలో ఇద్దరికి 15000/- ఇస్తామని తిరిగి ఒక్కరికే 13000/- ఇచ్చారు.అమ్మవడి విద్యార్థులకు పూర్తిగా అందని ద్రాక్ష అని కూటమి ప్రభుత్వంలో ప్రతి విద్యార్థికి ప్రతి నిరుద్యోగ యువతకి డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి అని ప్రైవేట్ కంపెనీ ద్వారా 25 లక్షల ఉద్యోగాలు ఇచ్చే భాద్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన అన్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో కొత్తగా ఒక్క రేషన్ కార్డ్ గానీ పెన్షన్ గానీ ఇవ్వలేదుఅని కూటమి ప్రభుత్వంలో ప్రతీ ఒక్కరికి అభివృద్ధి సంక్షేమ అందించే విధంగా ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమం లో బాకూరు సర్పంచ్ వెంకట రమణ రాజు,అందిబా సర్పంచ్ సత్యనారాయణ, శోభ కోట సర్పంచ్ శశి భూషణ్ నాయుడు,దారేలా సర్పంచ్ పాండు రంగ స్వామి,మండల ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం,స్టేట్ ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు,మాజీ వైస్ ఎంపీపీ అమ్మన్న,మాజీ సర్పంచ్ రామలింగం,టీడీపీ నాయకులు నూక రాజు రామారావు గిరి రాజు సునీల్ అచ్చి బాబు బీజేపీ నాయకులు గంగా రాజు తదితరులు పాల్గున్నారు.

# ఎన్నికల ప్రక్రియ బలోపేతానికి సలహాలివ్వండి

- రాజకీయ పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం లేఖ
- ఏప్రిల్ 30 లోగా సూచనలు, సలహాలకు ఆహ్వానం

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, అనకాపల్లి మార్చి 12:** భారత రాజ్యాంగ చట్టాలకు అనుగుణంగా ఎన్నికల ప్రక్రియను మరింత బలోపేతం చేయడానికి పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులనుండి భారత ఎన్నికల సంఘం సలహాలు, సూచనలు ఆహ్వానిస్తోందని భారత ఎన్నికల సంఘం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు ఒక ప్రకటనను కేంద్ర ఎన్నికల సంఘం నుండి జిల్లా ఎన్నికల అధికారులకు పంపినట్లు జిల్లా కలెక్టరు మరియు జిల్లా ఎన్నికల అధికారి విజయ కృష్ణన్ తెలిపారు.

ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా ఎన్నికల అధికారి, ప్రధాన ఎన్నికల అధికారి స్థాయిలో పరిష్కారం కాని ఏవైనా సమస్యల కోసం భారత ఎన్నికల సంఘం ఏప్రిల్ 30 నాటికి అన్ని జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల నుండి సలహాలు, సూచనలను కోరిందన్నారు. రాజకీయ పార్టీలకు జారీ చేసిన లేఖలో, ఎన్నికల చట్టాలకు అనుగుణంగా ఎన్నికల ప్రక్రియలను మరింత బలోపేతం చేయడానికి, పరస్పరం అనుకూలమైన సమయంలో పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ సభ్యులతో సంభాషణను కూడా కమిషన్ నిర్వహించనున్నట్లు తెలిపిందన్నారు. గత వారం జరిగిన భారత ఎన్నికల సంఘం సమావేశంలో, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన ఎన్నికల అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులను రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సంభాషణలు నిర్వహించాలని, అటువంటి సమావేశాలలో వచ్చిన ఏవైనా సూచనలను ఇప్పటికే అమలులో ఉన్న చట్టపరమైన చట్రంలో ఖచ్చితంగా పరిష్కరించాలని, 2025 మార్చి 31 నాటికి తీసుకున్న చర్యల నివేదికను కమిషన్ కు సమర్పించాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రజాప్రాతినిధ్య చట్టం 1950,1951, ఓటర్ల నమోదునియమాలు 1960, ఎన్నికల నిర్వహణ నియమాలు ప్రవర్తన 1961, సుప్రీంకోర్టు ఆదేశాలు, భారత ఎన్నికల కమిషన్ ఎప్పటికప్పుడు జారీ చేసిన సూచనలు, మాన్యువల్, హ్యాండ్ బుక్ లు ఇసిఐ వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్నాయి. స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించడానికి వికేంద్రీకృత, బలమైన పారదర్శక చట్టపరమైన చట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కమిషన్ రాజకీయ పార్టీలకు రాసిన లేఖలో తెలిపిందన్నారు.




## పదవ తరగతిలో శతశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయండి

- చింతపల్లి ఏ టి డబ్ల్యు ఓ జయనాగలక్ష్మి



**చింతపల్లి పెన్ పవర్ 12:-** ఈనెల 17వ తేదీ నుంచి జరగబోయే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థిని విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చయాలని చింతపల్లి గిరిజన సంక్షేమ సహాయ అధికారిణి జయ నాగలక్ష్మి అన్నారు. చింతపల్లి, జీకే వీధి మండలాలకు చెందిన గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలుర, బాలికల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వసతి గృహాల నిర్వాహకులు, పాఠశాలల ఉపాధ్యాయులతో చింతపల్లి గిరిజన సంక్షేమ సహాయ కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించి, పదవ తరగతి పరీక్షలపై దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు పరీక్షల సమయంలో ఇబ్బందులకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించాలని, పరీక్ష కేంద్రాల వద్ద త్రాగునీరు ఏర్పాటు చేయాలని, అదే క్రమంలో ఆరోగ్యశాఖ సలహాలు సూచనలు తీసుకొని విద్యార్థులు ఇబ్బంది పడకుండా వైద్య సిబ్బంది పాఠశాల ఆవరణంలో మందులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పరీక్షలు రాసే విద్యార్థులకు సమయానికి భోజన సదుపాయం కల్పించాలని, వారిపై ఒత్తిడి చేయరాదని ఆమె సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వసతి గృహ నిర్వాహకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విశాఖలో ఘనంగా 15 వ వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 12:** వైయస్సార్సీపి 15 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు మద్దిలపాలెం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు. జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, వై.యస్.ఆర్ విగ్రహాలకు నివాళులర్పించి , అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి, మాజీశాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, మల్ల విజయ ప్రసాద్,తైనాలవిజయకుమార్, చింతలపూడివెంకటరామయ్య, సమన్వయకర్తలు తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, పార్టీ కార్యాలయ పర్య వేషకులు రవి రెడ్డి, రాష్ట్ర అనుబంధ విభాగం అధ్యక్షులు పేర్ల విజయ్ చంద్ర, బొల్లవరపు జాన్ వెస్లీ పార్టీ ముఖ్య నాయకులు డాక్టర్ జహీరాబాద్, ఉడా రవి , జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు నడింపల్లి కృష్ణంరాజు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీ వాస్తవ, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి బింగి హరి కిరణ్ రెడ్డి, డా.మంచా నాగ మల్లీశ్వరి, అనుబంధ విభాగ అధ్యక్షులు పెడాడ రమణి కుమారి, బోని శివ రామకృష్ణ , బొండా మహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియలను మరింత మెరుగుపరిచేందుకు సూచనలు ఇవ్వండి

రాజకీయ పార్టీలకు విడివిడిగా లేఖలు పంపిన ఎన్నికల సంఘం : జిల్లా కలెక్టర్



**విశాఖ ఉత్తరం, పెన్ పవర్ మార్చి 12 :** ఈఆర్వో, డీఈవో, సీఈవో స్థాయిలో పరిష్కారంకాని ఏవైనా సమస్యలపై భారత ఎన్నికల సంఘానికి నేరుగా సూచనలు ఇవ్వొచ్చని, ఈ మేరకు జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీలకు ఆహ్వానం తెలుపుతూ ఎన్నికల సంఘం వెసులుబాటు కల్పించిందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఏప్రిల్ 30, 2025 నాటికి అన్ని జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలు సూచనలను అందజేయాలని సూచించినట్లు పేర్కొన్నారు. చట్టానికి అనుగుణంగా ఎన్నికల ప్రక్రియలను మరింత బలోపేతం చేయడానికి, పరస్పరం అనుకూలమైన సమయంలో పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ సభ్యులతో చర్చించేందుకు కూడా యోచిస్తోందని వెల్లడించారు. వివిధ స్థాయిల్లో పెండింగ్ సమస్యలనూ తమ దృష్టికి తీసుకురావాలని కోరినట్లు గుర్తు చేశారు. రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సంభాషణలు నిర్వహించాలని, అటువంటి సమావేశాలలో వచ్చిన ఏవైనా సూచనలను ఇప్పటికే అమలులో ఉన్న చట్టపరమైన నిబంధనలకు లోబడి కచ్చితంగా పరిష్కరించాలని, మార్చి 31, 2025 నాటికి తీసుకున్న చర్యలపై ఎన్నికల సంఘానికి నివేదికను సమర్పించాలని గత వారం జరిగిన ఈసీఐ సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల సీఈవోలు, డీఈవోలు, ఈఆర్వోలను ఆదేశించినట్లు కలెక్టర్ వివరించారు. ఈఐసీ కల్పించిన ఈ అవకాశాన్ని ముందస్తుగా ఉపయోగించుకోవాలని రాజకీయ పార్టీలను ఈ సందర్భంగా కోరిందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో దోహదపడే వివిధ చట్టాల భాగస్వామ్యాన్ని, ఆవశ్యకతలను కూడా రాజకీయ పార్టీలకు రాసిన లేఖలో ప్రస్తావించినట్లు వివరించారు.

## అసంపూర్తి గృహ నిర్మాణాలకు రూ.73.09 కోట్ల అదనపు సహాయం

- ఎస్సీలు, బీసీలకు రూ.50 వేలు ,ఎస్టీలకు రూ.75 వేలు, పివిటిజి లకు లక్ష రూపాయలు..
- ఏప్రిల్ 2025 లోగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న వారికి అదనపు ఆర్థిక లబ్ధి..



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మార్చి 12 :** అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాల పూర్తికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ ఏ .శ్యామ్ ప్రసాద్ తెలిపారు. స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ సాకారంలో భాగంగా 2029 నాటికి అందరికీ సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా పీఎంఏవై 1.0 లో ఇల్లు మంజూరై, వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు యూనిట్ విలువకు అదనంగా ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు (జివో నెం.9 తేది 10.03.2025) విడుదల చేసిందని ఆయన చెప్పారు. టి టి డి కళ్యాణ మండపంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ దశలలో నిర్మాణాలు ఆగిన బీసీ, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు చెందిన 10,717 గృహాలు పూర్తి చేయుటకు మంచి అవకాశం అన్నారు. ఇందులో
బీసీ లబ్ధిదారులు 4109, ఎస్సీ లబ్ధిదారులు 1169, ఎస్టీ లబ్ధిదారులు
3073, ఎస్టీ (పీవీటీజి) లబ్ధిదారులు 2366 మంది ఉన్నారని వివరించారు. జిల్లాలో లబ్ధిదారులకు రూ. 73,09,75,000/- అదనంగా ప్రయోజనం కలుగుతుందని ఆయన చెప్పారు. గృహ నిర్మాణం యూనిట్ విలువ రూ.1.80 లక్షలు కాగా, ఎస్సీలు, బీసీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు, పివిటిజి (ఆదివాసి గిరిజనులకు) లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అదనంగా అందిస్తుందని తెలిపారు. గృహ నిర్మాణాలను 2025 ఏప్రిల్ లోగా పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. నిర్మాణం పూర్తి చేసుకొనే దశల వారీగా అదనపు మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాకు నేరుగా జమ చేస్తారన్నారు. లబ్ధిదారులు ఇల్లు పూర్తి చేసుకోవడానికి తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సంబంధిత అధికారులు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. గృహ నిర్మాణ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గ్రామ, వార్డు ఎమెనిటిస్ సహాయకులు, ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు ఈ విషయాన్ని విసృతంగా ప్రచారం చేసి లబ్దిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా సమన్వయం చేయాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. లబ్దిదారులందరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని
ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. ఈ మేరకు సర్వేకు వచ్చిన సచివాలయ, గృహ నిర్మాణ సంస్థ సిబ్బందికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సర్వే మార్చి 15 నుండి 22వ తేదీ వరకు జరుగుతుందని అన్నారు.
ఈ మీడియా ప్రతినిధుల సమావేశంలో గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి డా.పి.ధర్మ చంద్రా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర చిత్తశుద్ధితో నిర్వహించాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్
- పరిసరాల శుభ్రత, టెర్రాస్ గార్డెనింగ్, తడిపొడి చెత్త నిర్వహణపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచన



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, మార్చి 12 :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్ర మాలను చిత్తశుద్ధితో నిర్వహించాలని, సత్ఫలితాలు వచ్చేలా కార్యాచరణ రూపొందించు కొని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ప్రతి మూడో శనివారం చేపడుతున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల నిర్వహణపై బుధవారం ఉదయం తన ఛాంబర్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఒక్కరోజు చేసి సరిపెట్టే విధంగా కాకుండా కొనసాగింపు ఉండేలా పనులు చేప ట్టాలని సూచించారు. అజెండా అంశాలకు అను గుణంగా క్షేత్ర స్థాయిలో సేవా కార్యక్రమాలు చేప ట్టాలని, మెగా క్లీనింగ్ డ్రైవ్ పెట్టి పరిసరా లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హితవు పలికారు. ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉం దామని పిలుపునిచ్చారు. స్వచ్ఛాంధ్ర సాధనలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించా లని, అంకితభావం ప్రదర్శించాలని చెప్పారు.

జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాల యాలు, విద్యా సంస్థలు, దేవాలయాలు, చర్చి లు, మసీదులు, పార్కులు, బస్, రైల్వే స్టేషన్లు, వసతి గృహాలు, ఆసుపత్రులు తదితర ప్రాంతా ల్లో ఈ నెల మూడో శనివారం స్వచ్ఛందంగా పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని ఆయా విభా గాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పర్యా టక ప్రాంతాల్లో అత్యంత నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పరిసరాలను శు భ్రంగా ఉంచా లని పేర్కొన్నారు. ఆసుపత్రులు, విద్యా సంస్థ లు, అంగన్వాడీ కేంద్రాలు, పారిశ్రామిక ప్రాంతా లు, ఆసుపత్రుల్లో చేపట్టే కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లో, కార్యాలయాల పరిధిలో చేపట్టిన పనులకు సంబంధించి ఫోటోలు, ఇతర నివే దికలు సీపీవో ద్వారా నివేదించాలని సూచిం చారు. కార్యక్రమ నిర్వహణకు సీపీవో నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని, ఏమైనా సందేహా లు ఉంటే ఆయన్ని సంప్రదించాలని చెప్పారు. టెర్రాస్ గార్డెనింగ్, తడిపొడి చెత్త నిర్వహణ, పబ్లిక్ టాయిలెట్ల వినియోగం, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై సచివాలయ సిబ్బంది ద్వారా ప్రజల్లో విరివిగా అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అధికారులు ముందుగానే ప్రణాళికలు రూపొందించుకొని స్వర్ణాంధ్ర - స్వ చ్ఛాంధ్ర కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి విజయవంతంగా నిర్వహించాలని, అందరినీ భాగస్వామ్యం చేసుకొని ముందుకు సాగాలని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.




## హుకుంపేట మండలంలో మారెల వద్ద ఆటో మరియు బైక్ ప్రమాదంలో ఒకరు మృతి



**హుకుంపేట పెన్ పవర్ మార్చి12.** హుకుంపేట మండల పరిధి మారాల వద్ద ఆటో మరియు ద్విచక్ర వాహనం ప్రమాదంలో పెద్దపల్లి మండలం మొండికోటకు చెందిన పల్లిపోయిన నాగరాజు తీవ్రంగా గాయపడ్డారు స్థానికులు పాడేరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు మృతుడు అత్తవారింటికి వచ్చి వెళుతుండగా ప్రమాదం జరిగింది . కాగా అతనికి భార్య మరియు నలుగురు పిల్లలు ఉన్నట్లు బంధువులు తెలిపారు

## మర్చి 15న పాడేరులో మెగా జాబ్ మేళా

- 12 వేల రూపాయలు నుండి రూ.35 వేల వరుకు వేతనంతో 2500 మందికి ఉపాధి అవకాశం
- జేసి డా. అభిషేక్




**పాడేరు,పెన్ పవర్ మర్చి 12.** అల్లూరి జిల్లాలో ఈ నెల 15వ తేదీ నుండి పాడేరు పరభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహి0చనున్నట్లు సంయుక్త కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ తెలిపారు.బుధవారం జెసి చాంబర్ లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో సంకల్ప కార్యక్రమంలో భాగంగా చేపట్టిన మెగా జాబ్ మేళా పోస్టర్ ను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఇలాంటి కలెక్టర్ మాట్లాడుతూ అత్యంత ప్రతిష్ట గల సుమారు 28 సంస్థలు ఈ మెగా జాబ్ మేళాలో పాల్గొని వారికి అవసరమైన నిరుద్యోగ అభ్యర్థులను ఎంపిక చేసి వెంటనే వారికి నియామక ఉత్తర్వులు అందజేస్తారని ఈ అవకాశాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.18ఏళ్ళు నిండిన పదవ తరగతి ఆ పైన ఉన్నత చదువులు,డిగ్రీ పూర్తీ చేసిన వారు,ఫార్మసీ,ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ పూర్తి చేసిన నిరుద్యోగ యువత ఈ మెగా జాబ్ మేళాకు హాజరై ఉపాధి పొందాలని జేసి సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు వారి విద్య,నైపుణ్యాల ఆధారంగా 12 వేలు నుండి 35 వేలు వరకు వేతనం లభిస్తుందని జెసి వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అదికారి డా. పి.రోహిణి,సహాయకులు నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## హుకుంపేటలో ఘనంగా వైఎస్ఆర్సిపి 15వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు



**హుకుంపేట పెన్ పవర్ మార్చ్ 12** వైస్సార్సీపీ పార్టీ ఆవిర్భవ దినోత్సవము సందర్భంగా హుకుంపేట మండల కేంద్రం లో హుకుంపేట మండల అధ్యక్షులు పాంగి అనిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైస్సార్సీపీ పార్టీ జెండాను ఎగురావేసి వైస్సార్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమం లో హుకుంపేట ఎంపీపీ రాజుబాబు, జిల్లా ఉప అధ్యక్షులు రవి ప్రసాద్, జిల్లా జనరల్ సెక్రటరీ సత్యం, హుకుంపేట సర్పంచ్ పూర్ణిమ, సత్యవతి, ఎంపీటీసీ లు సుశీల, నాగలక్ష్మి, నాయకులు కాసులమ్మ, విశ్వేస్, సూరిబాబువెంకట్ , తదితరులు పాల్గొన్నారు...

# పెరిగిన గృహ నిర్మాణ వ్యయం సద్వినియోగం చేసుకోండి





● జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్

**పాడేరు,పెన్ పవర్ మార్చ్12.** అల్లూరి జిల్లా ఇటీవల గృహ నిర్మాణ వ్యయాన్ని పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం గృహ నిర్మాణ లబ్దిదారులు గృహాలు నిర్మించుకొని లబ్ది పొందాలని జిల్లా కలెక్టర్ సూచించారు. బుధవారం పాడేరు మండలం సలుగుపంచాయతి ఫరిధిలోని కప్పర మజ్జి గ్రామంలో పిఎం జన్ మన్ కింద మంజూరైన 28 గృహ నిర్మాణాలకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,గృహ నిర్మాణ రంగ0లో పెరుగుతున్న ఖర్చులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆదనపు వ్యయాన్ని మంజూరు చేసిందని,దీనిని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. పిఎంఎవై, పిఎం జన్ మన్ పథకాల కింద చేపట్టిన ఇళ్ళ నిర్మాణాలకు అయ్యే ఖర్చును పెంపుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తద్వారా ఎస్ సి, బిసి లకు అదనంగా రూ.50 వేలు,ఎస్ టి లకు రూ.75 వేలు,పివిటిజిలకు లక్ష రూపాయలు చొప్పున అదనంగా లబ్ది చేకూరుతుందని కలెక్టర్ వారికి అవగాహన కల్పించారు.

పెంపుదల చేసిన వ్యయ మంజూరుకు సంబంధించి గురువారం సచివాలయ ఇంజినీరింగ్ అధికారులను కలుపుకొని జిల్లా వ్యాప్తంగా సంభందిత అధికారులకు వర్చువల్ విధానంలో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ నెల 15 నుండి 23 వరకు సర్వే చేసి ప్రతి లబ్దిదారుని గృహ నిర్మాణ దశలను ఇంజినీరింగ్ సహాయకుల ద్వారా ఫోటో తీయించడం జరుగుతుందని, 20వ తేదీ నాటికి పెంచిన వ్యయంకు సంబంధించి మొదటి విడత లబ్దిని జనరేట్ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి బి.బాబు,ఎఇ టి.ఈశ్వర్ రాజు, ఎంపిటిసి ఎర్రయ్యమ్మ, సర్పంచ్ జి.అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ





● చంద్రబాబు సర్కార్ పై యువత పోరు నిరసన

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం మార్చి 12.** :విశాఖపట్నం జిల్లా పరిషత్ జంక్షన్ వద్ద గల కృష్ణ మందిరం నుండి పాదయాత్రగా విశాఖప ట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయంనకు వెళ్లి ఉత్త రాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబా బు , జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నా థ్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం మీడియా తో మాట్లడుతూ గుడివాడ అమర్నా థ్ కామెంట్స్.మూడు ప్రధాన డిమాండ్లతో విన తిపత్రం ఇచ్చాం.. ప్రభుత్వం హామీలు ఇచ్చి విస్మరించడంపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం.. యువతకు ఇచ్చిన హామీల అమలుకు బడ్జెట్ లో కేటాయింపులు లేవు.. రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు వచ్చాయి అంటే అది జగన్ గారి కృషి.. మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వ హించాలి.. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ అన్నారు.. ఇప్పుడు మోసం గ్యారెంటీ అన్నట్టు ఉంది.. మా పార్టీ ఆవిర్భావం నాడు ప్రజల సమ స్యలపై పోరాడుతున్నాం.. రానున్న రోజుల్లో ప్ర జల పక్షాన పోరాటం చేస్తాం.. ప్రభుత్వం మెడ లు వంచి ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకూ పోరాడుతాం..కూరసాల కన్నబాబు, రిజనల్ కో ఆర్డినేటర్..యువత పోరు కార్యక్రమాన్ని పోలీ సుల ద్వారా ప్రభుత్వం అడ్డుకునే ప్రయత్నం చేసింది.. ప్రజా పోరాటాలు చూసి చంద్రబాబు ఎందుకు వణికిపోతున్నాడు.. కూటమి ఇచ్చిన హామీలు వారి గెలుపు కోసం ఇచ్చినవి.. ప్రజల మంచి కోసం కాదు.. 10 నెలలు గడవక ముందే వైసీపీ పిలుపు ఇస్తే ఇంత మంది ఎందుకు రోడ్ల మీదకు వస్తున్నారో ఆలోచించాలి.. జగన్ గారి హయాంలో విద్యార్థులకు అనేక పథకాలు అం దించాం.. విద్యార్థులకు హాల్ టికెట్స్ వస్తాయో రావో తెలియని పరిస్థితి నెలకొంది..ప్రభుత్వ పరిధిలో మెడికల్ కాలేజీలను జగన్ తీసుకొస్తే సిగ్గు లేకుండా బాబు వాటిని అమ్మాలని చూస్తున్నాడు.. మెడికల్ కాలేజీలను ప్రైవేట్ వారికి కట్టబెట్టే ఆలోచన పెద్ద స్కామ్.. ప్రైవేట్ వ్యక్తులకు కొమ్ము కాయడమే చంద్రబాబు పాలన.. విద్యా, వైద్య రంగంలో ఉన్న రూ. 4 వేల కోట్లు బకాయిలు కూడా చెల్లించలేరా.. తెచ్చిన అప్పులు ఏమి చేశారు.. రాష్ట్రంలో లోకేష్ రాసిన రాజ్యాంగం అమలు చేస్తున్నారు.. ప్రభుత్వ చేతకాని తనం వలన పోరాటానికి భయపడుతుంది..చంద్రబాబు ఎన్ని ఆంక్షలు పెట్టినా ప్రజల పక్షాన పోరాడే ప్రతిపక్షం వైసీపీనే.. ప్రతిపక్ష నాయకుడు జగన్ మోహన్ రెడ్డే అని తెలియజేస్తున్నా.. ఎన్ని ఆంక్షలు పెట్టినా.. ప్రజల పక్షానా వైసీపీ పోరాటం చేస్తుంది..కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదములు..10 లక్షల కోట్లు అప్పులని అన్నారు.. అసెంబ్లీ సాక్షిగా నిజం బయటపడింది.. తండ్రి అబద్దాలకోరు లోకేష్ ఏమవుతాడు.. ఇన్ని అప్పులు చేసిన ప్రభుత్వం విద్య, వైద్య రంగంలో ఉన్న బకాయిలను ఎందుకు తీర్చలేదు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి, మాజీ శాసనసభ్యులు వాసు పల్లి గణేష్ కుమార్ , తిప్పల నాగిరెడ్డి, మళ్ళ విజయ ప్రసాద్, తైనాల విజయకుమార్, చింతలపూడి వెంకటరామయ్య, సమన్వయ కర్తలు కేకే రాజు, తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, పార్టీ కార్యాలయ పర్య వేక్షకులు రవి రెడ్డి, రాష్ట్ర అనుబంధ విభాగం అధ్యక్షులు బొల్ల వరపు జాన్ వెస్లీ పేర్ల విజయ్ చంద్ర మత్యఖర , కాంతి మహంతి సత్యనారాయణ , జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు నడింపల్లి కృష్ణంరాజు, చెన్నా జానికి రామ్, బాణాల శ్రీనివాసరావు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ముప్వల సురేష్, ద్రోణంరాజు శ్రీ వాస్తవ, అల్లు శంకర్ రావు, జిల్లా పార్టీ ఆధికార ప్రతినిధి బింగి హరి కిరణ్ రెడ్డి, పల్లా దుర్గారావు, దొడ్డి రామనాథ్, డా.మంచా నాగ మల్లీశ్వరి, షేక్ మహ్మద్ గౌస్, పార్టీ ముఖ్య నాయుకులు మొల్లి అప్పారావు అనుబంధ విభాగ అధ్యక్షులు పెడాడ రమణి కుమారి బోని శివ రామకృష్ణ , సేనాపతి అప్పారావు , పీలా ప్రేమ కిరణ్ , కర్రి రామారెడ్డి , సకలభక్తుల ప్రసాద్ రావు , రాయపు అనిల్ కుమార్, బోండా ఉమా మహేశ్వరరావు , లావణ్య చిమట , వాసుపల్లి యల్లాజీ , గున్నంటి పూర్ణానంద శర్మ , కార్పొరేటర్లు డౌలపల్లి ఎడుకొండల రావు, కోరుకో%శీ%డ వెంకట రత్న స్వాతి దాస్, కెల్లా సునీత సత్యనారాయణ, కటారి అనిల్ కుమార్, మొల్లి లక్ష్మి అప్పారావు, గేదాల లావణ్య నాగరాజు , నక్కిల్ల లక్ష్మి , సాడి పద్మా రెడ్డి , బిపిన్ కుమార్ జైన్, మాసిపోగ్ మెర్సి రాజు, చెన్న జానికి రామ్, గుండపూ నాగేశ్వ రరావు , కోడిగుడ్ల పుర్ణమి , అల్లు శంకర్ రావు , రెయ్యి వెంకట రామన్, ముర్రు వాణి , గులిగిం దల లావణ్య , పి.వి సురేష్, కొణతాల సుధా, బల్లా లక్ష్మణ్ , మహ్మద్ ఇమ్రాన్ , గుడివాడ సాయి అనుష లతిష్, ఉరుకూటి రామచంద్ర రావు (చందు) , తిప్పల వంశీ రెడ్డి, వార్డు అధ్యక్షులు విద్యార్థులు స్టూడెంట్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ నెల 14 న పాడేరులో జూనియర్ మైదానంలో మెగా మెడికల్ క్యాంప్

● ప్రజాగాయకుడు డాక్టర్ దుడ్డు సత్యనారాయణ ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ వారి మెడికల్ క్యాంప్



**పాడేరు,పెన్ పవర్ మర్చి 12.** అల్లూరి జిల్లా పాడేరు కేద్రంలో పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో మన్యం ప్రజాగాయకుడు డాక్టర్ దుడ్డు సత్యనారాయణ ఆధ్వర్యంలో జరగబోయే శంకర్ ఫౌండేషన్ వారి మెడికల్ క్యాంప్ కోసం మైక్ పర్మిషన్ విషయమై పాడేరు సి.ఐ దీనబందుని కలిసి పరిమెషన్ అడిగారు అనంతరం సి.ఐ దీనభందు మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమంలకు ప్రజలుకు ఉపయోగపడే పనులకు మా పోలీస్ శాఖ ఎపుడు సపోర్ట్ కచ్చితంగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# పేదల అసంపూర్తి ఇళ్ల నిర్మాణాలకు



## రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం

## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్.

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మార్చి 12.** : జిల్లాలో అసంపూర్తి ఇళ్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అంది స్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్ర సాద్ వెల్లడించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి గృహ నిర్మా ణాలకు అదనపు ఆర్థిక సహాయం వివరాలు తెలిపేందుకు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ పిఎంఎవై లో ఇల్లు మం జూరై ఇంకనూ వివిధ దశలలో నిర్మాణంలో ఉ న్న గృహాలకు అదనంగా ఆర్థిక సాయం అందిం చాలని ప్రభుత్వం సంకల్పించిందని చెప్పారు. ఎస్సీ, బీసీ, ఎస్టీ, పివిటిజి లకు గృహాలు మం జూరై ఇంకను వివిధ దశల్లో అసంపూర్తిగా నిర్మా ణంలో ఉన్న గృహాలను పూర్తి చేయడానికి అ దనపు ఆర్థిక సహాయం అందించేందుకు అను మతిస్తూ జిఓఆర్ టి నంబర్ 9 ద్వారా ప్రభు త్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంలో భాగంగా 2029 నాటికి 'అందరికీ ఇళ్లు' నిర్మించాలనే లక్ష్యంలో భాగంగా అసంపూర్తి నిర్మాణంలో ఉన్న గృహాలను పూర్తి చేయడానికి అదనపు ఆర్థిక సహాయం అంది స్తుందన్నారు. ఇళ్లు మంజూరై ఇంకనూ వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్న ప్రస్తుత యూనిట్ వి లువ 1.80 లక్షల రూపాయలకు అదనంగా ఎస్సీలకు 50 వేలు, బీసీలకు 50 వేలు, ఎస్టీలకు 75 వేలు, పివిటీజీలకు లక్ష రూపాయలు చొ ప్పున అదనపు సాయం అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పి.ఎం.ఎ.వై అర్బన్, గ్రామీణ క్రింద ఒకటి, రెండు ఆప్షన్ లో



జిల్లా హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్, విశాఖపట్నం

రేఖా సంఖ్య. 36/2021/Engg, తేది 11.03.2025

పత్రికా ప్రకటన / పత్రికా సమాచారం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం G.O.Rt.No. 09 dated 10.03.2025 Department of Housing (R&UH.A2) ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము నందు గృహ నిర్మాణం చేపట్టిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (అర్బన్ & రూరల్) 1.0 పథకం నందు లబ్దిదారులకు తెలియజేయునది ఏమనగా యూనిట్ విలువ రూ. 1,80,000/- తో అదనముగా ప్రభుత్వం వారు ఈ క్రింద విధముగా అదనపు సబ్సిడీ ని ఈ క్రింది విదముగా మంజూరు చేసియున్నరు.

ఒక యూనిట్ విలువ (ఒక ఇంటి నిర్మాణము) : రూ. 1,80,000/- పూర్తి సబ్సిడీ

| | అదనపు సబ్సిడీ | మొత్తం యూనిట్ విలువ |
|---|---|---|
| షెడ్యూల్ కులములకు (SCs) | రూ. 50,000/- | రూ. 2,30,000/- |
| షెడ్యూల్ తెగలకు (STs) | రూ. 75,000/- | రూ. 2,55,000/- |
| వెనుకబడిన తరగతులకు (BCs) | రూ. 50,000/- | రూ. 2,30,000/- |
| పి.వి.టి.జి. (పర్వత ప్రాంత షెడ్యూల్ తెగలకు) | రూ. 1, 00,000/- | రూ. 2,80,000/- |

11/3/25
జిల్లా కలెక్టర్ వారి తరుపున
(డిస్ట్రిక్ట్ హెడ్ — హౌసింగ్)
విశాఖపట్నం

24696 గృహాలు నిర్మాణంలో ఉన్నాయని, వీటిలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించి 8619 మంది లబ్ధిదారు లకు 43.40 కోట్ల రూపాయల అదనపు సాయం అందుతుందన్నారు. నిర్మాణం పూర్తి చేసుకునే దశల వారీగా అదనపు మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాకు నేరుగా జమ చేస్తారని చెప్పారు. జిల్లా లో మే నెలాఖరు నాటికి 7,750 గృహాలు పూర్తి చేసేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు తెలి పారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా బీ సీ,ఎస్సీ, ఎస్టీ గృహ నిర్మాణ లబ్ధిదారులు యొ క్క ఇంటి నిర్మాణ దశలను గుర్తించి అదనపు సాయం మంజూరు జరుగుతుందన్నారు. లబ్ధి దారులు కూడా ప్రభుత్వం అందిస్తున్న ఈ అద నపు ఆర్థిక లబ్ధి సదవకాశాన్ని వినియోగించు కొని సొంతింటి కల సాకారం చేసుకోవాలని కలె క్టర్ తెలిపారు.

ఈ అవకాశాన్ని గృహ లబ్ధిదారులు సద్వి నియో గం చేసుకునేందుకు విస్తృత ప్రచారం క ల్పించా లని కలెక్టర్ కోరారు. ఈ పత్రికా సమావేశంలో హౌసింగ్ పి.డి సిహెచ్.సత్తిబాబు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులు పరీక్షలు రాసేటప్పుడు ఆందోళన చెందవద్దు

జీకే వీధి తహసిల్దార్ టి. రామకృష్ణ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 12** : పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో ఆందోళన చెందవద్దు అని గూడెం కొత్త వీధి మండల తహసిల్దార్ టి రామకృష్ణ అన్నారు. ఆయన మండల కేంద్రంలోని కొత్తూరులో గల ట్రైబల్ వెల్ఫేర్ బాలురు ఆశ్రమ పాఠశాలను పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు పరీక్షలు రాసేటప్పుడు తీసుకోవలసిన సూచనలు సలహాలను వివరించారు. అలాగే పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన తర్వాత విద్యార్థులు ఎటువంటి కోర్సులు తీసుకోవాలి అనే అంశంపై విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు చక్కగా పరీక్షలు రాసి మంచి ర్యాంకులు తెచ్చుకోవాలని సూచించారు. అనంతరం ఇతర పిల్లలతో మాట్లాడటం జరిగింది పాఠశాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. అలాగే పిల్లలకు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని మెనూ సక్రమంగా పాటించాలని యాజమాన్యానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో లింగాలు తదితరులు పాల్గొన్నారు.

## షాపుల చోరీలకు పాల్పడిన ముఠా అరెస్ట్

● బొబ్బిలి డిఎస్పీ జి.భవ్య రెడ్డి



**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్ ,విజయనగరం, మార్చి 12 :** విజయనగరం జిల్లా గజపతినగరం పట్టణంలో ఇటీవల వరుసగా మూడు చోట్ల షాపుల షట్టర్లు పగులగొట్టి నిందితులు నేరాలకు పాల్పడగా, గజపతినగరం పోలీసులు కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారని డిఎస్పీ భవ్య రెడ్డి తెలిపారు. ఈ నేరాలను తీవ్రంగా పరిగణించి, వాటిని చేధించేందుకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ గారి ఆదేశాలతో ప్రత్యేకంగా ఒక టీంను ఏర్పాటు చేశామన్నారు. ఈ తరహా నేరాలకు పాల్పడేది కర్నాటక, మహారాష్ట్ర లకు చెందిన నేరస్తుల ముఠాగా గుర్తించామన్నారు. ఈ ముఠా సభ్యులు ఎటువంటి భయం లేకుండా షట్టర్లు లిఫ్ట్ చేసి, నగదు, వస్తువులు దోచుకొని పోతారన్నారు. నేరస్తుల ఆచూకీని సాంకేతికత ఆధారంగా గుర్తించి గజపతినగరంలో నేరాలకు పాల్పడిన వారిని గుర్తించామన్నారు. షేక్ బాషా, రావుల రమణ, శ్రీను నాయక్, బుల్లిపల్లి కిరణ్ కుమార్ అనే నిందితులు మార్చి 11 రాత్రి గజపతినగరం పట్టణంలో మళ్ళీ నేరాలకు పా ల్పడే ఉద్దేశ్యంతో రెక్కీ నిర్వహించి, గజపతి నగ రం రైల్వే ట్రాక్ వెంబడి వెళ్తుండగా వచ్చిన ఖచ్చి తమైన సమాచారంతో వారిని గజపతి నగరం పోలీసులు అరెస్టు చేశారన్నారు. నింది తులు పోలీసులను చూచి, పారిపోయేందుకు ప్రయ త్నించగా, వారిని వెంబడించి, పట్టుకున్నామ న్నారు. అరెస్టు కాబడిన నిందితుల నుం డి ఒక లాప్టాప్, రూ.88,720/- ల నగదు, 9 స్మార్ట్ ఫో న్లు, 3 గోల్డ్ కలర్ రిస్ట్ వాచీలను రికవరీ చేశా మని బొబ్బిలి డిఎస్పీ తెలిపారు. అరెస్టు కాబ డిన నిందితుల పై ఇప్పటికే నెల్లూరు, తిరు పతి, తుని, విజయనగరం టౌన్, బొండపల్లి, ఎస్.కోట పోలీసు స్టేషన్ లలో 9 కేసులు ఉన్నా యన్నా రు. విచారణలో నిందితులు తిరుపతి, గజపతి నగరంలో కూడా గతంలో నేరాలకు పాల్పడిన ట్లుగా అంగీకరించారని డిఎస్పీ తెలిపారు.

ఈ కేసులో గజపతినగరం ఎస్సై కే.లక్ష్మణరావు మరియు పోలీసు సిబ్బంది ఎంతో ధైర్యంతో క్రియాశీలకంగా పని చేసి, నిందితులను అరెస్టు చేశారన్నారు. గజపతినగరం సిఐ జి.ఎ.వి.రమ ణ కూడా ఎస్సై మరియు సిబ్బందికి ఎప్పటి క ప్పుడు సమయానుకూలంగా ఆదేశాలు ఇస్తూ, ఈ నేరాలను చేధించుటలో సమర్ధవంతంగా ప ని చేశారని బొబ్బిలి డిఎస్పీ జి.భవ్య రెడ్డి అభి నం దించారు. గజపతినగరం పీఎస్ లో నిర్వ హించిన మీడియా సమావేశంలో గజపతినగరం సి. ఐ.జి.ఎ.వి.రమణ, ఎస్సై కే.లక్ష్మణరావు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ సేవలు పున:ప్రారంభం 50 వ వార్డ్ లో



**మాధవధార , పెన్ పవర్ మార్చ్ 12:** 50వ వార్డు మాధవధారలో బుధవారం పోస్ట్ ఆఫీస్ సేవలు పున:ప్రారంబించారు. గత కొద్దిరోజులుగా 50వ వార్డులో పోస్ట్ ఆఫీస్ ను ఇండస్ట్రియల్ ఎస్టేట్ కు తరలించడంతో ఉత్తర నియోజకవర్గంలో చాలా వరకు ప్రజలు ఎంతగానో ఇబ్బందులు పడుతుండడం 50వ టిడిపి అధ్యక్షులు,మురళి నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సనపల వరప్రసాద్,బీజేపీ నాయకులు కిల్లి శ్రీరామ్ మూర్తి స్పందించారు. ఈ విషయంపై విశాఖ ఎంపీ శ్రీ భరత్ ను,ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజును,జిల్లా కలెక్టర్ ను కూడా వారు పలుమార్లు కలిసి మాధవదారలో పోస్ట్ ఆఫీస్ ఏర్పాటు చేయాలని వినపత్రం అందజేశారు. ఇందులో భాగంగా మాధవదారలో గల శ్రీ మాధవజన సమాజం ప్రాంగణంలో బుధవారం పోస్ట్ ఆఫీస్ తిరిగి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు టీడీపీ అధ్యక్షులు సనపల వరప్రసాద్,కార్పొరేటర్ వావిలాపల్లి ప్రసాద్, పోస్ట్ ఆఫీస్ సూపర్ ఇండెంట్ గజేంద్ర కుమార్ మీనా చేతులు మీదుగా ప్రారంభించారు. నేటి నుంచి ప్రజలకు పోస్ట్ ఆఫీస్ సేవలు తిరిగి ప్రారంభించడం జరిగిందన్నారు. పోస్ట్ ఆఫీస్ ను ఏర్పాటు చేయడానికి సహకరించిన విశాఖ ఎంపీ శ్రీ భరత్ కు నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుకు ,శ్రీ మాధవ యువజన సమాజం కమిటీకి ఆయన అభినందనలు తెలిపారు. 50వ వార్డు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో 50వ వార్డు జనసేన అధ్యక్షులు సనపల సాగర్,పప్పులరామచంద్రరావు,సనపల రామ్ గోపాల్, బీజేపీ నాయకులు వెంకటరావు,సనపలనరసింహస్వామి, సనపల నాగచంద్రుడు,సనపల రామకృష్ణ, లోహిత్ రావు,పూజారి ఉదయ్ కుమార్, ఎండా ధాత్రి,మానవ సేవే మాధవ సేవా అసోసియేషన్ సభ్యులు,మురళి నగర్ వాకర్స్ పార్క్ సభ్యులు,శ్రీ మాధవ యువజన సమాజం సభ్యులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణాలకు నిధుల పెంపు

- గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి
- ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు విడుదలలో జాప్యం వద్దు
- ఎంపీడీవో ఉమామహేశ్వరరావు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 12:** ప్రభుత్వం గృహ నిర్మాణాల వ్యయాన్ని పెంచిందని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గృహ నిర్మాణాలకు సంబంధించి గృహ నిర్మాణ శాఖ, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గృహ నిర్మాణాల కోసం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 90 రోజుల పని దినాలు కల్పించాలని, 27 వేల రూపాయలు త్వరగా లబ్ధిదారులకు అందేలా చూడాలని వారికి సూచించారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం పిఎం ఏవై, పీఎం జన్మన్ పథకాల ద్వారా నిర్మిస్తున్న గృహాల వ్యయాన్ని పెంచిందని,ఎస్సీ,ఎస్టీ, బీసీలకు అదనంగా 50 వేల రూపాయల నుండి 75 వేల రూపాయల వరకు అలాగే పివిటిజీలకు లక్ష రూపాయల వరకు ప్రతి లబ్ధిదారునికి అదనపు లబ్ధి చేకూరుస్తుందని , కావున గృహ నిర్మాణ లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గృహాలను నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి పాపారావు, గృహ నిర్మాణ శాఖ ఏఈ సిగ్గే సూరిబాబు, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఏపీవో చల్లంగి రాంప్రసాద్, ఈసీ శ్రీనివాస్, వర్క్ ఇన్స్పెక్టర్ చిట్టి పడాల్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం పంపిణీలో తూకం పక్కాగా ఉండాలి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 12:** బియ్యం పంపిణీలో ఎండియూ ఆపరేటర్లు కార్డుదారులకు సక్రమంగా బియ్యం పంపిణీ చేయాలని గూడెం కొత్త వీధి మండల తహసిల్దార్ టీ. రామకృష్ణ ఎం డి యు ఆపరేటర్లకు తెలిపారు. బుధవారం ఆయన పూజారి పాకలు, కొత్తూరు లలో బియ్యం పంపిణీ చేస్తున్న ఎండియు వాహనాన్ని పరిశీలించి బియ్యం పంపిణీలో సక్రమంగా తూకం వేస్తున్నారో లేదో అని పరిశీలించారు. కార్డుదారులకు బియ్యం పంపిణీలో పక్కాగా తూకం వేసి ఇవ్వాలని, అలాగే ఇతర వస్తువులను అధిక రేట్లకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో లింగాలు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న వైసిపి మండల అధ్యక్షులు బెహరా భాస్కరరావు





**గోపాలపట్నం, పెన్ పవర్, మార్చి 12 :** జీవీఎంసీ 92వ వార్డు, బంటాకాలనీలో శ్రీ అభయాంజనేయస్వామి, శ్రీ గణపతి సంయుక్త శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి ఆల వార్షికోత్సవం సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు బెహరా భాస్కరరావు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 91వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, జావాన శంకర్రావు, షేక్ వల్లి, సిహెచ్ వెంకట్రావు, రాంబాబు, సింహాచలం వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్వరలో నవోదయం కార్యక్రమం





- జిల్లా కలెక్టర్ సుడి గాలి పర్యటన
- జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్

**పాడరు,పెన్ పవర్ మర్చి 12.** అల్లూరి జిల్లాలో పాడేరు మండలంలోని పలు గ్రామాలలో జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్ సుడి గాలి పర్యటన చేశారు ముందుగా అయినాడ గ్రామాన్ని సందర్శించి అక్కడ జల జీవన్ పనులను, సచివాలయ భవనం,రైతు సేవా కేంద్రాలను పరిశీలించారు. సచివాలయంలో ఎ.పి ఫైబర్ నెట్ సరిగా పనిచేయడం లేదని గుర్తించి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ఖాళీగా ఉన్న ఐదు వేల లీటర్ల నీటి సారధ్యం గల ట్యాంక్ ను గుర్తించి దానిని అవసరమైన ప్రాంతానికి తరలించి వినియోగం లోకి తీసుకు రావాలన్నారు. గ్రామంలో ఎక్కువగా సారా వల్ల మగ వారు చనిపోతున్నారని గ్రామంలోని మహిళలు కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా త్వరలోనే నవోదయం పేరుతో సారా నిర్మూలనకు చర్యలు తీసుకుంటామని,మహిళలు సహకరించాలని కోరారు.

రాయిపోలం గ్రామం సందర్శించి జల జీవన్ పనులు,రహదారి పనులు పరిశీలించిన కలెక్టర్ రహదారిని మే నెలాఖరులోగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.జే జే ఎం కింద మంజూరైన రూ.4.50 లక్షలుతో వెంటనే పైపులు కొనుగోలు చేసి నీటి సరఫరా చేయాలని ఆదేశించారు. రహదారి నిర్మాణంలో ఫారెస్ట్ క్లియరెన్స్ ఇవ్వాల్సి ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు.కొన్ని రహదారుల నిర్మాణాలలో కాంట్రాక్టర్లు మధ్యలో పనులు వదిలేసి పోతున్నారని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా కాంట్రాక్టర్ల నమోదు ఆధారంగా వారి ట్రాక్ రికార్డు డాటా తయారు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

ఈదులపాలెం ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్ అక్కడ రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీసారు.ఫార్మసీని మందుల స్టోరేజ్ గదిని, పరిశీలించారు.కాలం చెల్లిన మందులను ముందుగానే గుర్తించాలని సూచించారు. ఆసుపత్రి నిర్వహణ సరిగా లేకపోవడమై అసంతృప్తి వ్యక్త పరచిన కలెక్టర్ స్వీపర్ ప్రసాద్ పై మండిపడ్డారు.అంబులెన్స్ కోసం చిన్న షెడ్ ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

మలకపోలం బాలుర ఆశ్రమ పాటశాలను తనిఖీ చేసిన కలెక్టర్ విధ్యార్ధులతో ముచ్చటించారు.విద్యార్థుల రైటింగ్ సామర్ధ్యాన్ని పరిశీలించి విద్యార్థులు ఆంగ్లం కర్సివ్ రైటింగ్ ను మెచ్చుకొని ఆంగ్ల ఉపాధ్యాయులు రామారావును అభినందించారు.బి.డి గ్రేడులలో ఉన్నవారిని ఎ.బి గ్రేడులకు తీసుకురావాలని, వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అదే విధంగా స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను పరిశీలించి పలు ప్రశ్నలకు సమాధానాలు రాబట్టారు శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయుల పక్కనే కూర్చుని అత్యంత శ్రద్ధగా శిక్షణను విన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,బి,డి గ్రేడులలో ఉన్న విద్యార్థులు వెనుక బడటానికి గల కారణాలతో రిజిస్టర్ నిర్వహించి ప్రతి విధ్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. టీచర్ లెర్నింగ్ మెటీరియల్ వినియోగించి విద్యార్థులకు అర్ధమయ్యే రీతిలో బోధించాలని ఆదేశించారు. బెస్ట్ ప్రాక్టీసెస్ ను గుర్తించి ఒకరికి ఒకరు షేర్ చేసుకొని అవలంభించాలని ఆదేశించారు.ఈ పర్యటనలో గ్రామీణ నీటి సరఫరా ఇఇ కే. జవహర్ కుమార్,హౌసింగ్ పిడి బి.బాబు,గిరిజన సంక్షేమ డిడి ఎల్ రజని,ఎఇ దుర్గా ప్రసాద్,తహసిల్దార్ త్రినాధరావు నాయుడు, ఎంపిటిసి ఎర్రయ్యమ్మ, ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి విద్యానికేతన్ స్కౌట్స్ మరియు గైడ్స్ ఆధ్వర్యంలో







**ఆధునిక మానవుడు సైన్స్ %డ% టెక్నాలజీ సైన్స్ ఎక్స్పో**
**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మార్చి 12. :**
స్వామి విద్యానికేతన్, సాయిరాం నగర్, హై స్కూల్ రోడ్, జీవీఎంసీ 67 వార్డులో గల స్వామి విద్యానికేతన్ పాఠశాల ఇండోర్ ఆడిటోరియం లో స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో "ఆధునిక మానవుడు – సైన్స్ అండ్ టెక్నాలజీ" అనే అం శంపై "సైన్స్ ఎక్స్పో" డ్రిప్ ఇరిగేషన్, రెయిన్ వాటర్, హార్వెస్టింగ్, విండ్ మిల్, సోలార్ ఎనర్జీ, ఎకో ఫ్రెండ్లీ హౌస్, ప్లాంట్ సెల్, ఎలక్ట్రికల్ జనరే టర్, వాల్కోన్, ఎన్విరాన్మెంటల్, సోలార్ సిస్టం, డిఫరెంట్ బాడీ ఆర్గాన్స్ ప్రాసెస్. మొదలగు ప్రధాన అంశాలపై సైన్స్ ఎక్స్పో కొనసాగింది. ఈ కార్యక్రమం విద్యార్థులతో ఏర్పాటు చేయడానికి 45 రోజులు సమయం పట్టిందని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఎంతో నిబద్ధతతో నిర్వహించినట్లు పాఠశాల కరస్పాం డెంట్ పాలూరు దేవి తెలిపారు.ఆధునిక మానవుడు సైన్స్ అండ్ టెక్నాలజీ అనే సైన్స్ ఎక్స్పోకు ఎంతో సామాజిక స్పృహ కలిగిన వ్యక్తి, ముఖ్యఅతిథిగా గాజువాక మండల రెవె న్యూ అధికారి తోట శ్రీవల్లి మరియు పట్టణం లోనే ఉన్నతమైన సామాజిక స్పృహ కలిగిన స్త్రీ మూర్తి, విశాఖపట్నంలో గైనకాలజీ విభాగంలో మంచి పేరు గన్న వైద్యాధికారిని, ప్రస్తుతం పెద గంట్యాడ మండలం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ పి హేమలత గారు తదితరులు సైన్స్ ఎక్స్పోకు హాజరైనట్లు పాఠశా ల ప్రిన్సిపల్ మరియు జన విజ్ఞాన వేదిక విశాఖ జిల్లా పర్యావరణ కమిటీ కన్వీనర్ డాక్టర్ లక్ష్మణ స్వామి పాలూరు తెలియజేశారు.గాజువాక ఎమ్మార్వో శ్రీవల్లి ఆధునిక మానవుడు సైన్స్ అండ్ టెక్నాలజీ గురించి స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వా తంత్రం వచ్చినప్పుడు మన దేశ జనాభా 36 కోట్లు అప్పటికే వ్యవసాయం మీద ఆధారపడే జీవించే ప్రజల 90 శాతం ఉండేవారు అయిన ప్పటికీ చాలామంది ప్రజలు కరువుతో అలమ టించి చనిపోయేవారు కానీ నేటి భారతదేశపు జనాభా 140 కోట్లు పైబడి ఉన్నప్పటికీ ప్రస్తుతం వ్యవసాయం మీద ఆధారపడే ప్రజలు కేవలం 36.5% తగ్గినప్పటికీ ప్రస్తుతం ఎక్సెస్ ఆఫ్ ఫుడ్ ఉంది వీటన్నింటికీ కారణం వ్యవసాయ రంగం లో ఎంఎస్ స్వామినాథన్ చేసిన గ్రీన్ రివల్యూ షన్ కారణంగా హైబ్రిడ్ విత్తనాలు, ఫెర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ వాడకము వలన ఆహార ఉత్పత్తి గణనీయంగా పెరగడం అదేవిధంగా డాక్టర్ వర్గీస్ కురియన్ స్టార్ట్ చేసిన వైట్ రివల్యూషన్ కారణంగా మిల్క్ ప్రొడక్ట్స్ అందరికీ అందుబా టులోకి రావడం మరొక కారణం డాక్టర్ హీరోలా ల్ చౌదరి స్టార్ట్ చేసిన బ్లూ రివల్యూషన్ వలన చేపలు రొయ్యల ఉత్పత్తి పెరిగింది అని విద్యా ర్థులకు వివరించారు.ప్రభుత్వ వైద్యాధికా రిని డాక్టర్ హేమలత గారు మాట్లాడుతూ వైద్యరం గంలో వైద్య శాస్త్రవేత్తలు ఎన్నో డ్రగ్గులను కనుగొన్నారు వాటిని ఉపయోగించి అనేక డెడ్ డిసీజెస్ ను క్యూర్ చేయగలుగుతున్నాం కానీ క్యాన్సర్, ఎయిడ్స్, సార్స్, మరియు కోవిడ్ వంటి రోగాలకు ఇప్పటికీ స్పెసిఫిక్ మందులు కొనుక్కోవడంలో ట్రీట్మెంట్ చేయడంలో నేటికీ చాలెంజ్ గా ఉంది మిగతా రంగాల వల్లే వైద్య రంగంలోనూ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రతిరోజు వండర్స్ చేస్తున్నాయి అని విద్యార్థులకు తెలియజేశారు.స్కౌట్స్ మరియు గైడ్స్ విశాఖ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ లక్ష్మణస్వామి మాట్లాడుతూ.ఆధునిక మానవుడు ఇంత అద్భుతంగా తయారు కావడానికి కారణం సైన్స్ అండ్ టెక్నాలజీ.,సైన్స్ అనగా మన చుట్టూ ఉండే ప్రకృతిలోని ప్రతి అంశాన్ని పరిశీలించి పరిశోధించి ప్రయోగాలు చేసి ఎందుకు ?, ఏమిటి ?, ఎలా ?, అని ఆలోచన చేసి నిరూపణ చేసేదే సైన్స్ అని.టెక్నాలజీ అంటే శాస్త్రీయ పరికరాలు ద్వారా మన సమస్యలను పరిష్క రించుకొని జీవన విధానాన్ని సుఖతరం సుఖమ యం చేసుకోవడమే.మనిషి తన కన్నుతో కొం చెం దూరం వరకే చూడగలుగుతాడు కానీ సైన్స్ ద్వారా ఆర్టిఫిషియల్ ఐస్ తయారుచేసుకుని బైనాక్యులర్స్, టెలిస్కోప్స్ ద్వారా వేల కిలోమీ టర్ల వరకు చూడగలుగుతున్నాడు. ఆర్టిఫిషియ ల్ వింగ్స్ లాగా ఏరోప్లేన్స్, హెలికాప్టర్స్ తయా రు చేసుకుని ఎగరుగలుగుతున్నాడు క్రేన్సు సహాయంతో టన్నులుకొద్ది బరువులను ఎత్తగ లుగుతున్నాడు.ఆదిమానవుడుగా అనాగరి కముగా గడిపిన మానవుడు నేడు సృష్టికి ప్రతి సృష్టి చేయగలిగే స్థితికి చేరుకున్నాడు. అవని నుండి అంతరిక్షం వరకు అనేక అద్భుత విష యాలను పరికరాలను కనుగొన్నాడు.పాఠశాల ఇంచార్జ్ పద్మజా పూర్ణ మాట్లాడుతూ ఒక ప్రదే శం నుండి మరొక ప్రదేశానికి ఎద్దుల బండి నుం డి ఏరోప్లేన్స్ వరకు నేల నుండి నింగి వరకు ఆ ధునిక మానవుడు ప్రయాణానికి వాహనాలు తయారు చేసుకుంటున్నాడు అని విద్యార్థులకు తెలిపారు.పాఠశాల గైడ్ టీచర్ తూర్పాటి సూర్య కుమారి మాట్లాడుతూ ఏదైనా సమా చారాన్ని చేరవేయడానికి పావురాల ద్వారా సమాచారం పంపించేవారు కానీ నేడు ఈమె యిల్ ప్రింటెడ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా సెకండ్లలో సమాచారం ప్రపంచానికి చేరవేయ డానికి పరిస్థితులు ఉన్నట్లు తెలియజేశారు.

పాఠశాల ఫిక్స్ టీచర్ శ్రీమతి సింగిరెడ్డి లక్ష్మి మాట్లాడుతూ సైన్స్ అండ్ టెక్నాలజీ వలన మనిషికి లీజర్ టైం పెరిగిందని వినోదాలు కోసం వీధి నాటకాలు, హరికథలు, బుర్రకథలు, రేడి యోలు, టీవీ చానల్స్ అభివృద్ధి చెందాయని విద్యార్థులకు తెలియజేశారు.పాఠశాల తెలుగు ఉపాధ్యాయుని అచ్యుతుని లక్ష్మీ మాట్లాడు తూ ఒకప్పుడు చంద్రుడు దగ్గరకు వెళ్లడం కలగా ఉండేది నేడు అది రియాల్టీ. ఆధునిక మానవుడు గిఫ్ట్ ఆఫ్ సైన్స్ అయినా ఎలక్ట్రిసిటీ ఫ్యాన్స్, ఎయిర్ కండిషన్స్, టెలివిజ న్ మొబైల్, మోటార్ వెహికల్స్ వంటివి మనిషి జీవితాన్ని పూర్తిగా మార్చివేసాయి అని అన్నారు. పాఠ శాల ఎన్ఎస్ టీచర్ కుమార్ మాట్లాడుతూ ఒకప్పుడు మనిషి నిప్పును కొనుక్కోవడం గొప్ప ఆవిష్కరణ అనుకున్నాడు తర్వాత చక్రం, పేప ర్, ప్రింటింగ్ మిషన్, రేడియో టీవీ, కంప్యూ టర్, ఇంటర్నెట్ ఇలా అనేక అద్భుతాలను సృష్టించగ లిగాడని తెలియజే శారు.స్వామి విద్యానికేతన్ ప్రిన్సిపల్ లక్ష్మణ స్వామి ఆధునిక మానవుడు సైన్స్ అండ్ టెక్నాలజీ గురించి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచం యావత్తు శాస్త్రవేత్తలను చూసుకుంటే కేవలం 0.01% శాస్త్రవేత్తలు ఆలోచనల ద్వారా తయారు చేసిన డివైసెస్ ఈ ప్రపంచాన్ని ఇంతగా మార్చితే 10% నుండి 15% వ్యక్తులు సైంటిస్టులుగా ఈ ఆలోచిస్తే ఇంకా ఎంత బాగా మానవ జీవితం ఉంటుందో కదా అని విద్యార్థులను ఆలోచింపజేస్తూ..! ఆశ్చర్యపరుస్తూ..! సైన్స్ అండ్ టెక్నాలజీ డిసడ్వాంటేజెస్ ఏంటంటే..ఎన్విరాన్మెంట్ పొల్యూషన్ అవుతుంది, బయోడైవర్సిటీ దెబ్బతింటుంది, ఇన్ రెస్పాన్సిబిలిటీ పర్సన్స్ దీనిని చెడి కార్యక్రమాలకు ఉపయోగించగలరు, లైఫ్ స్టైల్ చేంజ్ అయిపోయి హెల్త్ ప్రాబ్లమ్స్ వస్తున్నాయి అందువలన ప్రతి విద్యార్థి "థింక్ గ్లోబల్లి యాక్ట లోకల్లీ" భావన కలిగి ఉండాలని స్వామి విద్యానికేతన్ కురుమమ్మా స్కౌట్స్ మరియు గైడ్స్ విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమం అనంతరం ముఖ్య అతిధులు గాజు వాక ఎమ్మార్వో తోట శ్రీవల్లి కి, పెదగంట్యాడ మండల ప్రభుత్వ వైద్యాధికారిణి డాక్టర్ హేమ లత కి మరియు గాజువాక పట్టణంలో ఎంతో కాలంగా సేవలందిస్తున్న రెవిన్యూ అధికారి శ్రీ ఆనంద్ కుమార్ గారికి, మరియు 67వ వార్డు లోగల సాయిరాం నగర్ మరియు శంకర్ నగర్ ల వీఆర్వో శ్రీ సిహెచ్ రవికుమార్ కి పాఠశాల యాజమాన్యం పుష్పగుచ్ఛం,సాలువ, మెమెం టోలతో సన్మానం చేయడంతో పాటు వచ్చిన అతిథులు చేతుల మీదుగా ఆధునిక మానవు డు సైన్స్ అండ్ టెక్నాలజీ కార్యక్రమంలో మంచి ప్రతిభ కనబరిచిన కుమారి ఆసపు వరలక్ష్మి తొమ్మిదవ తరగతి, కుమారి డి ఇందుమతి 9వ తరగతి, మాస్టర్ నాగిరెడ్డి రమేష్ 9వ తరగతి, మాస్టర్ జీ అక్షయపాల్, ఆరవ తరగతి మాస్టర్ డి తనుషాయి ఏడవ తరగతి, మాస్టర్ టి డాన్విక్ నాయుడు నాలుగవ తరగతి. విద్యా ర్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు మరియు మెమెం టోలతో అభినందించారు.

ఈ కార్యక్రమం దిగ్విజయం కావడానికి 45 రోజులు అహర్నిశలు సహకరించిన ప్రతి తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులకు, మేనేజ్మెంట్కు పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మణస్వామి కృత జ్ఞతలు మరియు అభినందనలుతెలియజేశారు.



# అంధకారంలో ఆంధ్రప్రదేశ్.వెన్నుపోటు చంద్రబాబు





- చంద్రబాబు,పవన్ కళ్యాణ్ చేష్టలకు ప్రజలే బుద్ధి చెబుతారు
- దక్షిణ నియోజకవర్గంలో ఘనంగా "వైసీపీ ఆవిర్భావ దినోత్సవం
- వైయస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 12 :**రాజకీయ వికలాంగుడు పవన్ కళ్యాణ్ పిచ్చి చేష్టలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పూర్తిగా అంధకారంలోకి వెళ్ళిపోతుందని మాజీ ఎమ్మెల్యే వాసు పల్లి గణేష్ కుమార్ ఆరోపించారు. విశాఖపట్నం జిల్లా దక్షిణ నియోజకవర్గంలో గల 29వ వార్డు జగదాంబ జంక్షన్ వైయస్సార్ విగ్రహం వద్ద వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకులు ఘనంగా జరిగాయి. ముం దుగా మాజీ ఎమ్మెల్యే, దక్షణ నియోజకవర్గ సమన్వయ కర్త వాసుపల్లి గణేష్ కుమార్, మా జీ ఎమ్మెల్యే తైనాల విజయ్ కుమార్, వైసీపీ సీనియర్ నాయకులు ద్రోణంరాజు శ్రీ వాత్సవ్, జాన్ వెస్లీ, కొండా రాజీవ్ గాంధీ వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళుల ర్పించారు. అనంతరం 29వ వార్డు వైసిపి అధ్య క్షుడు పీతల వాసు యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. అనంతరం మహి ళలకు పేద చీరల పంపిణీ చేశారు. అనంతరం వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ 14 ఏళ్ల లో వైయస్సార్సీపి ప్రజల తరపున ఎన్నో పోరా టాలు చేసిందన్నారు. ఐదేళ్లు ముఖ్యమం త్రిగా జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు రామరా జ్యాన్ని అందించిన చరిత్ర వైసీపీ ది మాత్రమే నన్నారు. వైసిపి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఒంటరిగా పార్టీని స్థాపించి ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయే సంక్షేమ నందించార న్నారు. జత కట్టకపోతే ఎమ్మెల్యే కూడా అవ్వలే ని పవన్ కళ్యాణ్, కుటిల రాజకీయాల చేసే చంద్రబాబు నేడు పచ్చి అబద్ధాలతో జగన్మోహన్ రెడ్డిని, ప్రశ్నించే వైసిపి శ్రేణులపై కక్ష సాధింపు చర్యలు చేయడం దుర్మార్గమన్నారు. నిజంగా దమ్ముంటే జగన్మోహన్ రెడ్డిలా ఇచ్చిన హామీల ను, యువతకు రైతుకు మహిళలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నింటినీ అమలు చేసి మాట్లాడాలని హితవు పలికారు.నేడు"యువత పోరు" కార్యక్రమం అన్ని జిల్లాల హెడ్ క్వార్టర్స్ లో విజయవంతంగా జరిగిందన్నారు.రూ.3000 నిరుద్యోగ భృతి, యువతకి ఉద్యోగ అవకా శాలుతో పాటు, జగన్మోహన్ రెడ్డి హయాంలో జరిగిన 17 మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిరుద్యోగ యువత ఆగ్రహానికి కూటమి ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, సౌత్ వార్డు ప్రెసిడెంట్స్, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సౌత్ వైఎస్ఆర్సీపీ నాయకులు మరియు మహిళా నాయకులు పాల్గొన్నారు.

## పేద పిల్లలపై కక్ష సాధింపు చర్యలకు దిగిన చంద్రబాబు ప్రభుత్వం

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మర్చిపోయిన కూటమి ప్రభుత్వం





**పాడేరు,పెన్ పవర్ మర్చి 12.**రాష్ట్రంలో ఉన్న విద్యార్థులు నిరుద్యోగులు పక్షాన నిలుస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన "యువత పోరు"నిరసన గళం అనే కార్యక్రమం పాడేరు శాసన సభ్యులు మరియు అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అధ్యక్షతన జరిగిన ర్యాలీలో 11 మండలాల నుంచి తరలివచ్చి ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3 వేల రూపాయలు తక్షణమే చెల్లించాలని కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించిన వైసీపీ ప్రజా ప్రతినిధులు శాసన సభ్యులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పేద పిల్లలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్ పెట్టడం వల్ల ఫీజు కట్టకపోవడంతో దిక్కు తోచని స్థితిలో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని అన్నారు. కాలేజీలకు వెళ్ళాల్సిన విద్యార్థులు కూలీ పనులకు వెళ్లాల్సిన దుస్థితి ఈ చంద్రబాబు ప్రభుత్వం పరిపాలిస్తుందని అన్నారు.

పిల్లలు తల రాతలు మార్చాలంటే అది ఒక్క చదువుతోనే సాధ్యమని నమ్మిన జగన్మోహన్ రెడ్డి గతంలో అధికారంలో ఉన్నప్పుడు వైయస్సార్ బాటలోనే అడుగులు వేసి జగన్మోహన్ రెడ్డి 93 శాతం మంది పిల్లలకు మేలు చేశారని చెప్పారు.పిల్లలకు ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లిస్తూ అమ్మ ఒడి,విద్య దీవెన వసతి దీవెన లాంటి మంచి పథకాలు ఇచ్చి విద్యార్థులకు ఆదుకున్నారు.యువతకు ఇచ్చిన హామీలను కూడా చంద్రబాబు నాయుడు గాల్లో వదిలేసారని అలాగే 20 లక్షల ఉద్యోగాలు లేదా ప్రతినెల ప్రతి నిరుద్యోగికి 3 వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిఆ మరొక్కసారి యువతకు పొట్టన పెట్టుకున్నాడని అన్నారు.విద్యార్థుల పడుతున్న కష్టాలు వారి ఉసురు తగిలి తొందర్లోనే కూటమి ప్రభుత్వం మూల్యం చెల్లించాల్సి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అరకు శాసన సభ్యులు రేగం మత్యలింగం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాజీ శాసన సభ్యులు చెట్టి పాల్గుణ కొట్టగుల్లి భాగ్య లక్ష్మి రాష్ట్ర మరియు జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు,పాడేరు,అరకు నియోజక వర్గాల వైఎస్ఆర్ సీపీ జడ్పీటీసీలు,ఎంపీపీ లు, మండల పార్టీ అధ్యక్షులు,వైస్ ఎంపీపీ లు,నియోజక వర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు ఎంపీటీసీలు,సర్పంచులు, వివిధ పార్టీ పదవుల్లో ఉన్న నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అందరూ ఆర్.ఎస్.కె ల ద్వారా ధాన్యం కొనుగోలు చేసుకోవాలి.......



ఆర్డిఓ వి.వి.రమణ.......

**నాతవరం పెన్ పవర్ మార్చి 12):** మండలంలో ఎనిమిది ఆర్ ఎస్ కె ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 5623 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది . ఇంకను 3000 మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోలు చేయడానికి మిగిలి ఉందని అంచనా వేయడం జరిగింది కానీ పి పి సి జిల్లా లక్ష్యం ముగియడం తో ధాన్యం కొనుగోలు లో ఇబ్బంది అయినది.కానీ శాసన సభాపతి చింతకాయల అయ్యన పాత్రుడు చొరవ తో అదనపు లక్ష్యం కేటాయించడం జరిగింది. ఇందులో భాగము గా రైతులకు ఎటువంటి ఇబ్బందీ జరగకుండా చూడాలి అని నర్సీపట్నం ఆర్ డి ఓ వి వి రమణ ఆర్ ఎస్ కె మరియు పౌర సరఫరాల సిబ్బంది కి ధాన్యం కొనుగోలు పై సమీక్ష చేయడం జరిగింది.రైతులను ధాన్యం వెంటనే నూర్చి దాన్ని కొనుగోలు కేంద్రాలకు ఈనెల 25 వ తేదీలోపు అమ్మవలసినదిగా తెలియజేస్తూ మరియు మండలంలో గల 8 ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బందికి ఈ విషయాన్ని రైతులకు తెలియజేయాలని సమీక్ష లో ఆదేశాలు ఇవ్వడం జరిగింది. తరువాత హిమగిరి వాస రైస్ మిల్లును ధాన్యం కొనుగోలు ప్రక్రియను తనిఖీ మరియు ధాన్యం నూరుస్తున్న వరి పొలాలును క్షేత్ర పర్యటన చేసి రైతులతో ప్రభుత్వం అందించే కనీస మద్దతు ధర పొందాలి అని కోరారు.ఈ సమావేశం లో ఇన్చార్జి ఏడిఏ పాయకరావుపేట కే.ఉమా ప్రసాద్ నాతవరం మండల ఆర్.ఎస్.కె సిబ్బంది,పౌర సరఫరాల టి ఏ రవి తేజ పాల్గొన్నారు.

## వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న పేడాడ రమణి కుమారి





**ఎన్ఏడి, పెన్ పవర్, మార్చి 12 :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి పాల్గొన్నారు. విశాఖ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాయంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ 14 వసంతాలు పూర్తి చేసుకుని, మార్చి 12వ తేదీన 15వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా జెండా ఆవిష్కరణ మరియు కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఉత్తరాంధ్ర పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ కురసాల కన్న బాబు, విశాఖ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, నగర మేయర్ హరి వెంకటకుమారి, మాజీ ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, రాష్ట్ర మరియు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## టెన్త్ క్లాస్ ఫేర్వెల్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తనయుడు మౌర్యసింహ








**ఎన్ఏడి, పెన్ పవర్, మార్చి 12 :** జీవీఎంసీ 58వ వార్డు, శ్రీహరిపురం జీవీఎంసీ హైస్కూల్ 2024-2025 టెన్త్ క్లాస్ బ్యాచ్ యొక్క ఫేర్వెల్ మరియు హాల్ టికెట్ పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు తనయుడు మౌర్య సింహ పాల్గొన్నారు. విద్యార్థులు పదవ తరగతి తరువాత వారి భవిష్యత్ లో ఎంపిక చేసుకోబోయే కోర్సుల కోసం విద్యార్థులకు అవగాహన కల్పించినారు. ఈ సందర్భంగా కోరాడ శీను ఆధ్వర్యంలో ఎగ్జామ్ కిట్స్ పంపిణీ జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మజ, వార్డు ప్రెసిడెంట్ కోరాడ శీను, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ రామ్మోహన్ నాయుడు, వార్డ్ సెక్రటరీ పోతాబతల శ్రీను ఉన్నారు.

## జూన్ లోపు టిడ్ కో గృహాలకు మౌలిక వసతులు కల్పిస్తాం



టిడ్ కో ఈ.ఈ సుధాకర్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం మార్చి 12** :గాజువాక నియోజక వర్గ పరిధి లోని బా నో జి తోట, పెద గంట్యాడ లో గల టిడ్ కో గృహాలకు జూన్ లోగా మౌలిక వసతులు కల్పిస్తామని టిడ్ కో ఈ ఈ సుధాకర్ వెల్లడించారు . బుధ వారం టిడ్ కో అధికారులు , టాటా ప్రాజెక్టు అధికారు లు టిడ్ కో గృహ సముదాయాలు పరిశీలించా రు . అనంతరం టిడ్ కో గృహ లబ్ధి దారులతో మాట్లాడారు . సిపిఐ ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమానికి సిపిఐ గాజువాక నియోజక వర్గ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ అధ్యక్షత వహించారు . టిడ్ కో గృహాలలో నెల కొన్న సమస్యలను అధికారులు అడిగి తెలుసుకు న్నారు కసి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ టిడ్ కో గృహాలకు తక్షణమే మౌలిక వసతులు కల్పించాలని అన్నారు . సిపిఐ విజ్ఞప్తి కి స్పందిం చిన అధికారులు వారం రోజుల్లో పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు .టిడ్ కో గృహ లబ్ధి దా రుల సమస్యల పరిష్కారం లో వెంటనే చర్యలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమం లో డి ఈ రాజేష్ , టాటా ప్రాజెక్టు ఇన్చార్జి ఏ.శ్రీనివాస్ రావు. మేనేజర్ రాజ బాబు , సిపిఐ నాయకులు జి. ఆనంద్ ,టిడ్ కో లబ్ధి దారులు పి .అప్పల రాజు ,భాస్కర్ రావు , ఖాన్ , రహీనా , కృష్ణా రావు, రమా దేవి ,తిరుపతి రావు ,రమేష్ పాల్గొ న్నారు

## కూటమి ప్రభుత్వంపై గళమెత్తిన విద్యార్థిలోకం





**ఎన్ఏడి, పెన్ పవర్, మార్చి 12 :** విశాఖపట్నంలో వైయస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో ఈరోజు జరిగినవెయిట్ యువత పోరుకి భారీగా తరలివచ్చిన విద్యార్థులు, నిరుద్యోగులు, వారి తల్లిదండ్రులు. 10 నెలల్లోనే కూటమి ప్రభుత్వంపై ఏర్పడిన వ్యతిరేకతకి సాక్ష్యంగా నిలిచిన యువత పోరు. నీ పని అయిపోయింది, నారా చంద్రబాబు నాయుడు వైఎస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫీజు పోరు ర్యాలీలో భాగంగా విశాఖపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయం అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు, మాజీ మంత్రి మారాయి, విశాఖ జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్, వెస్ట్ నియోజకవర్గం ఇన్ ఛార్జ్ మళ్ళా విజయ్ ప్రసాద్, నార్త్ ఇంచార్జ కె.కె.రాజు, సౌత్ ఇంచార్జ్ వాసుపల్లి గణేష్ కుమార్, మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, విశాఖ జిల్లా యువజన విభాగ అధ్యక్షులు దొడ్డ కిరణ్ నగర మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి పెద్ద ఎత్తున కార్పొరేటర్ల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రూ.41.50 లక్షల జీవీఎంసీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**ఎన్ఏడి, పెన్ పవర్, మార్చి 12 :** జీవీఎంసీ 90వ వార్డ్ లో మౌలిక వసతులకు, అభివృద్ధి పనులకు వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రవణ శంకుస్థాపన చేశారు. 90వ వార్డ్ లో విమాననగర్ వాసుల మరియు అసోసియేషన్ వారి విన్నపం మేర గౌరవ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు, గతంలో కట్టిన సామాజిక భవనంపై అదనపు భవనం సమస్యను వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ దృష్టికి తీసుకురాగా ఆయన స్పందించి, పశ్చిమ నియోకవర్గం శాసనసభ్యులు గణబాబు సూచన మేరకు రూ.41.50 లక్షల జీవీఎంసీ వార్డ్ అభివృద్ధి నిధులు మంజూరు చేయించి, శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ విభాగం ఏఈ వెంకట లక్ష్మి, జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ ఇన్స్పెక్టర్ రామ కృష్ణ, సోమేశ్, విమాన నగర్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ చౌదరి, జగన్ మోహన్ రావు, రాజు, బ్రహ్మేశ్వరరావు, శ్రీకాంత్, రమేష్, బీడీ రాజు, శివ ప్రసాద్, ఉమా, కేకే, ఏఎస్ఆర్ శ్రీను, నర్సింగ్ రెడ్డి, సత్యం, శ్యామ్, వేగి వెంకటరావు, సన్నీ పెద్ద ఎత్తున కాలనీ వాసులు పాల్గొన్నారు.

## యువత పోరు నిరసన లో కె.కె రాజు




**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, మార్చి 12.** :విద్యార్థులు,నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ చంద్రబాబు సర్కార్ పై యువత పోరు నిరసన కార్యక్రమం జిల్లా పరిషత్ జంక్షన్ వద్ద గల కృష్ణ మందిరం నుండి పాదయాత్రగా విశా ఖపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయంనకు వెళ్లి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్ర మంలో ఉత్తరాంధ్ర పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్, మాజీ మంత్రివర్యులు కురసాల కన్నబాబు, జిల్లా అధ్యక్షులుగుడివాడ అమర్నాథ్ ,ఇతర ప్రజా ప్రతినిధులు,మాజీ ఎమ్మెల్యేలు,పార్టీ సీనియర్ నాయకులతో కలిసి పాల్గొన్న విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు

# అమరావతి నిర్మాణానికి రూ.64వేల కోట్ల ఖర్చు



**విజయవాడ, మార్చి 12, పెన్ పవర్:** రాజధాని నిర్మాణానికి దాదాపు రూ.64వేల కోట్లు ఖర్చవుతుందని మంత్రి నారాయణ ఏపీ అసెంబ్లీలో ప్రకటించారు. రాజధాని నిర్మాణం కోసం బహుళ పక్ష ఏజెన్సీలు, భూములు అమ్మడం,లీజుల ద్వారా నిధులు సేకరిస్తామన్నారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల్లో బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి అడిగిన ప్రశ్నకు మంత్రి నారాయణ సమాధానమిచ్చారు.అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్(ఏజీసీ)లో ఇళ్లు,భవన నిర్మాణాలు,ట్రంక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఎల్పీఎస్ మౌళిక సదుపాయాల అభివృద్ధి కోసం 64,721.48 కోట్లు ఖర్చవుతుందని వివరించారు. .ఈ నిధులను వివిధ రూపాల్లో సేకరించి అమరావతి నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు.బహుళ పక్ష ఏజెన్సీలు, బ్యాంకుల నుండి లోన్ లు,కేంద్ర ప్రభుత్వం నుండి గ్రాంటులను పొందడం ద్వారా అమరావతికి నిధుల సేకరిస్తున్నామని చెప్పారు. రైతులకు అభివృద్ధి చేసిన ప్లాట్లను దశల వారీగా మూడేళ్లలో అప్పగించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.2019–24 మధ్య విధానపరమైన అనిశ్చితుల కారణంగా ఈ ప్రక్రియలో జాప్యం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు గారి మీద నమ్మకంతో 58 రోజుల్లోనే 34 వేల ఎకరాలు రైతులు ప్రభుత్వానికి ఇచ్చారని...ప్రపంచంలోనే టాప్ 5 రాజధానిగా అమరావతి ఉండాలని ముఖ్యమంత్రి గారు ఈ ప్రాజెక్ట్ డిజైన్ చేసారని చెప్పారు.రాజధాని నిర్మాణానికి అయ్యే ఖర్చులో ప్రపంచ బ్యాంకు,ఏడీబీ కలిసి 13,400 కోట్లు రుణం ఇస్తున్నాయని చెప్పారు. ఐఈచి బ్యాంకు 5 వేల కోట్లు లోన్ ఇస్తుందని, హడ్కో నుంచి 11000 కోట్లు రుణం రెండు మూడు రోజుల్లో వస్తుందని చెప్పారు.కేంద్రం గ్రాంట్ కింద మరో 1560 కోట్లు ఇస్తుందని అమరావతి లోపల భూములు అమ్మడం,లీజు ద్వారా అలాగే జాతీయ,అంతర్జాతీయ మార్కెట్ లో తక్కువ వడ్డీకి లోన్ తీసుకోవడం ద్వారా మిగిలిన నిధులు సమీకరిస్తామని మంత్రి నారాయణ అసెంబ్లీలో తెలిపారు.అమరావతిలో 106 ప్రభుత్వ,ప్రభుత్వేతర రంగ సంస్థలు తమ కార్యాలయాలు ఏర్పాటుచేసేందుకు సిద్దంగా ఉన్నాయన్నారు. టెండర్ల ప్రక్రియ పూర్తయి పనులు ప్రారంభించేందుకు లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ లు ఇచ్చేందుకు అథారిటీ అనుమతి తీసుకుంటున్నట్లు మంత్రి నారాయణ చెప్పారు.అమరావతిలో ట్రంక్ రోడ్లు(మెయిన్ రోడ్లు) 165 అడుగులు,185 అడుగులతో రెండేళ్లలో పూర్తి చేస్తామని చెప్పారు. ఎల్పీఎస్ రోడ్లు మూడేళ్లలో పూర్తి చేస్తామని సగానికి పైగా నిర్మాణం జరిగిన అధికారుల భవనాలు ఏడాదిన్నరలో...మిగతావి రెండేళ్లు ,,అసెంబ్లీ,సెక్రటేరియట్,హైకోర్టు నిర్మాణాలను మూడేళ్లలో పూర్తి చేస్తామని మంత్రి నారాయణ చెప్పారు.2014–19 మధ్యలో అమరావతిలో 131 సంస్థలకు 1277 ఎకరాలు కేటాయించగా....గత ఐదేళ్లలో జరిగిన పరిణామాలతో కొన్ని సంస్థలు వెనక్కి వెళ్లిపోయాయని అన్నారు.గతంలో కేటాయించిన మొత్తం 31 సంస్థలకు 629.3 ఎకరాలు కొనసాగిస్తుండగా, రెండు సంస్థలకు 5.5 ఎకరాలు వేరొక ప్రాంతాల్లో కేటాయిస్తున్నామన్నారు.మరో 16 సంస్థలకు గతంలో చేసిన కేటాయింపుల్లో మార్పులు చేయడంతో పాటు వేరొక చోట 48.74 ఎకరాలు కేటాయించామన్నారు.మరోవైపు 13 సంస్థలకు 177.24 ఎకరాలు గతంలో చేసిన కేటాయింపులు రద్దు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. మొత్తంగా 683.6 ఎకరాలను వివిధ సంస్థలకు కేటాయిస్తూ ఈనెల 10న జరిగిన కేబినెట్ సబ్ కమిటీ భేటీలో నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.అమరావతి నిర్మాణానికి 30 వేల ఎకరాలు కావాలని జగన్ గారు ఇదే అసెంబ్లీ సాక్షిగా చెప్పారని ప్రభుత్వం మారగానే ప్లేటు ఫిరాయించి మూడు ముక్కలాట ఆడి ఎక్కడా రాజధాని చేయలేదన్నారు.గత ఐదేళ్లలో రాజధాని కి భూములిచ్చిన రైతులను నానా ఇబ్బందులు పెట్టారని శాడిజంతో కక్ష సాధింపుతో ఆర్ – 5 జోన్ చేసి 50 వేల మందికి ఒక సెంట్ భూమి ఇచ్చారని వారికి కూడా ప్రత్యామ్నాయాలు ఆలోచిస్తున్నామని చెప్పారు.వేరొక చోట స్థలం కేటాయించి అమరావతి భూములను రాజధాని కోసం తీసుకుంటామన్నారు.

# యాక్షన్.. రియాక్షన్...




**తిరుపతి, మార్చి 13, పెన్ పవర్:** వైసీపీ ప్రభుత్వం యాక్షన్‌కు ఇప్పుడు ఎన్ డీఏ ప్రభుత్వం రియాక్షన్. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చెలరేగిపోయి, తమను ఇబ్బంది పెట్టిన నేతల టార్గెట్‌గా పావులు కదుపుతున్నారనేది ఓపెన్ సీక్రెట్. వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులుగా పని చేసిన వారితో పాటు పార్టీని భుజానికెత్తుకుని.. అప్పటి ప్రతిపక్ష నేతలు చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్‌పై ఇష్టమొచ్చినట్లు మాట్లాడిన నేతలపై వరుస కేసులు బుక్ అవుతున్న పరిస్థితి. ఎవరికీ మినహాయింపు ఉండదన్నట్టుగా అడుగులు వేస్తోంది కూటమి ప్రభుత్వం.లేటెస్ట్‌గా మాజీ ఎంపీ విజయసాయికి ఏపీ సీఐడీ నోటీసులు ఇచ్చింది. రాజకీయ సన్యాసం తీసుకున్నప్పటికీ ఆయనను వదిలట్లేదన్న చర్చ జరుగుతోంది. కాకినాడ పోర్టు వాటాల బదిలీ ఇష్యూలో విచారణకు హాజరుకావాలంటూ విజయసాయిరెడ్డికి ఏపీ సీఐడీ నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్‌గా మారింది.మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ తర్వాత నెక్స్ట్ ఎవరు? అన్న ప్రశ్నకు సినీ నటుడు పోసాని కృష్ణమురళి అరెస్ట్‌తో సస్పెన్స్‌కు తెరదించినట్లు అయింది. ఇప్పుడు పోసాని తర్వాత ఉమ్మడి కృష్ణా లేదా రాయలసీమ నేతలు క్యూలో ఉండొచ్చన్న టాక్ వినిపిస్తుండగా.. ఎవరి ఊహలకు అందకుండా వైసీపీ మాజీ నేత విజయసాయిరెడ్డి కేసు తెరమీదకు వచ్చింది.కాకినాడ సీపోర్టు వాటాలను బలవంతంగా లాక్కున్నారనే ఆరోపణలపై గతేడాది డిసెంబర్‌లో విజయసాయిరెడ్డిపై కేసు నమోదైంది. ఈ కేసులో ఇప్పటికే ఈడీ విచారణను ఎదుర్కొన్న విజయసాయిరెడ్డికి ఇప్పుడు సీఐడీ నుంచి పిలుపు వచ్చింది.కాకినాడ సీపోర్టు యాజమాని కేవీ రావు ఫిర్యాదుతో విజయసాయిరెడ్డితో పాటు పలువురిపై కేసు నమోదైంది. అయితే ఈ విషయంపై దర్యాప్తు సంస్థలు ఫోకస్ చేయడంతో కాకినాడ పోర్టు వాటాలు దక్కించుకున్న అరబిందో కంపెనీ సీపోర్టు వాటాలను వెనక్కి ఇచ్చింది. పెద్దల సమక్షంలో రాజీ కుదిరినా, కేసు మాత్రం వాపసు తీసుకోకపోవడంతో సీఐడీ రంగంలోకి దిగింది. దాంతో వైసీపీ మాజీ నేతకు ఉచ్చు బిగించేలా అడుగులు వేస్తోందని అంటున్నారు.వాస్తవానికి కేసు రాజీ అయిన తర్వాత పోలీసు చర్యలు ఉండవని విజయసాయి భావించినట్లు చెబుతున్నారు. కానీ వాటాలు రిటర్న్ ఇవ్వడంతోనే ఇంకా ఇరికిపోయారన్న చర్చ జరుగుతోంది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు విజయసాయిరెడ్డి చంద్రబాబుపై అడ్డగోలుగా మాట్లాడారని.. టీడీపీ నేతలను తీవ్రంగా ఇబ్బంది పెట్టారని కూటమి నేతలు చెబుతున్నారు. కాబట్టి రాజకీయాల్లో ఉన్నా లేకున్నా అడ్డగోలుగా వ్యవహరించినోళ్లను వదిలిపెట్టే ప్రసక్తే లేదంటున్నారు.కాకినాడ సీపోర్టు కేసే కాదు.. మాజీ స్పీకర్ కోడెల కేసు కూడా..విజయసాయిరెడ్డి మెడకే చుట్టుకునేలా కనిపిస్తోంది. 2019లో కోడెల శివప్రసాదరావు సూసైడ్ చేసుకున్నారు. కోడెల ఆత్మహత్య వెనక అప్పటి వైసీపీ ప్రభుత్వం వేధింపులు ఉన్నాయని టీడీపీ నేతలు ఆరోపించారు. అలా రాజకీయ రచ్చ నడుస్తూ వచ్చింది. ఇంతలోనే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కేసు మళ్లీ లైమ్‌లైట్‌లోకి వచ్చేసింది. కోడెల ఆత్మహత్య వెనక వైసీపీ మాజీ నేత విజయసాయిరెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఉన్నారని ఆరోపిస్తూ టీడీపీ నేతలు నరసరావుపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆరేళ్ల క్రితం నాటి కోడెల కేసు ఇప్పుడు మళ్లీ జీవం పోసుకుని ఏ మలుపు తిరుగుతుందోనన్న ఉత్కంఠ కొనసాగుతోంది. రాజకీయాలకు గుడ్‌బై చెప్పినప్పటికీ కాకినాడ పోర్టు వాటాల వ్యవహారం, కోడెల కేసు విజయసాయిరెడ్డికి తలనొప్పిగా మారే అవకాశం ఉంది.ఇక వైసీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగినట్లు ఆరోపిస్తోంది కూటమి. ఈ విషయంపై ఏపీ అసెంబ్లీలో చర్చ జరిగిన తెల్లారే ఏసీబీ విచారణకు ఆదేశిస్తూ ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. ఆడుదాం ఆంధ్రా కోసం గత ప్రభుత్వం రూ.120 కోట్లు విడుదల చేస్తే..

అందులో మేజర్ అమౌంట్ పక్కదారి పట్టినట్లు అలిగేషన్స్ చేస్తున్నారు టీడీపీ నేతలు.ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం చేపట్టినప్పుడు ఏపీ స్పోర్ట్స్ మినిస్టర్‌గా ఆర్కే రోజా ఉన్నారు. ఆమె టర్మ్‌లోనే పెద్దఎత్తున స్కామ్ జరిగిందని ఆరోపిస్తూ వస్తున్నారు కూటమి నేతలు. ఇప్పుడు ఏసీబీ విచారణతో రోజా చుట్టూ ఉచ్చు బిగించే ప్రయత్నం జరుగుతోందన్న టాక్ వినిపిస్తోంది. రోజా కూడా వైసీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు, లోకేశ్, పవన్‌పై సెటైర్లు వేయడం వంటివి గుర్తు చేస్తున్నారు.ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ అప్పుడప్పుడు ప్రెస్‌మీట్లు పెడుతూ కూటమి ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ వస్తున్నారు. ఇలా గత సర్కార్ హయాంలో చెలరేగిన వారిపై వరుస కేసులు నమోదవుతూ వస్తున్నాయి. నెక్స్ట్ టార్గెట్ ఎవరో చూడాలి మరి.

# కనీస అవసరమైన ఆధార్ కార్డుకు దూరంగా గిరిజనులు

**గిరిజనుల అభ్యున్నతిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది**

**అసెంబ్లీలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**

**అమరావతి: పెన్ పవర్:** సర్వేపల్లి నియోజకవర్గంలోని పైనాపురం పంచాయతీలో రెండు గిరిజన కాలనీలున్నాయి.. చిన్న సంఘం కాలనీలో 88 మందికి ఆధార్ కార్డులు, 60 కుటుంబాలకు రేషన్ కార్డులు లేవు, 19 మందికి అర్హత ఉన్నా పింఛన్ రావడం లేదని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. తోటపల్లిగూడూరు మండలం మాచర్లవారిపాళెం సచివాలయం పరిధిలో మాచర్లవారిపాళెం, మల్లికార్జునపురం ఉన్నాయి..రెండు గ్రామాల్లో కలిసి 180 మందికి ఆధార్ కార్డులు లేవు. ఆధార్ కార్డులు లేక అర్హత ఉన్నప్పటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు పేదలు దూరమవుతున్నారు. కలెక్టర్ తో పాటు ఐటీడీఏ అధికారులు, ఎంపీడీఓలు, సచివాలయ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించాం. సచివాలయ ఉద్యోగులు ఐదేళ్లు కార్యాలయాలకు పరిమితమై ప్రజల సమస్యలపై దృష్టి పెట్టలేదు . పేదల కోసం ఒక్కో సచివాలయం పరిధిలో 11 మందికి ప్రభుత్వం ఉద్యోగాలిస్తే ప్రజల కనీస అవసరాలను పట్టించుకోరా..అని ప్రశ్నించాం. ప్రతి ఇంటికి వెళ్లి ఆధార్ కార్డులు లేని వారి వివరాలను సేకరించడంతో పాటు వారికి ఆధార్ నంబర్ జారీ అయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించాం. సర్వేపల్లి నియోజకవర్గంలో సుమారు 40 వేల మందికి పైగా గిరిజనులున్నారు..ఆధార్ కార్డులు లేని వారిలో 90 శాతం మంది గిరిజనులే . ప్రతి పంచాయతీ

పరిధిలో 100 శాతం మంది ఆధార్ కార్డులు పొందేలా లక్ష్యం పెట్టుకుని ముందుకెళుతున్నాం. అమాయకులు, నిరక్షరాస్యులైన గిరిజనులకు ప్రభుత్వం ఇచ్చిన భూములను కూడా పెద్దలు లాగేసుకుంటున్నారు. గత ఐదేళ్లలో గిరిజనులకు జరిగిన అన్యాయాలపై విచారణ జరిపి వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.

# వాటాల కోసం ఎమ్మెల్యే డిమాండ్

**ఒంగోలు, మార్చి 13, పెన్ పవర్:** ఏపీలో కొందరు ఎమ్మెల్యేల వ్యవహార శైలి వివాదాస్పదంగా మారుతోంది. అనవసర విషయాల్లో జోక్యం వద్దు అంటూ సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయినా సరే కొందరు ఎమ్మెల్యేలు పెడచెవిన పెడుతున్నారు. అధినేత ఆదేశాలను పట్టించుకోవడం లేదు. తాజాగా ఓ ఎమ్మెల్యే వ్యవహార శైలి వివాదాస్పదం అవుతోంది. తన నియోజకవర్గంలో జరుగుతున్న రామాయపట్నం పోర్టు పనుల్లో తనకు వాటాలు కావాల్సిందేనని ఆ ఎమ్మెల్యే తేల్చి చెప్పారు. అయితే అందుకు ఆ కాంట్రాక్టు సంస్థ నిరాకరించడంతో తన ప్రతాపాన్ని చూపుతున్నారు. పోర్టు నిర్మాణానికి తరలిస్తున్న కంకర, ఇసుక లారీలను అడ్డగిస్తున్నారు. తప్పుడు కేసులతో వేధింపులకు దిగుతున్నారు. ప్రతి ట్రిప్పునకు వెయ్యి ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఈ వివాదం సీఎం కార్యాలయానికి చేరింది. సీఎంవో నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చిన ఆ ఎమ్మెల్యే వెనక్కి తగ్గడం లేదు. దందాను కొనసాగిస్తుండడం హాట్ టాపిక్ అవుతోంది.రామాయపట్నం పోర్టు నిర్మాణం పై దృష్టి పెట్టింది కూటమి ప్రభుత్వం. పనులను శరవేగంగా పూర్తి చేయాలని ప్రయత్నిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో పోర్టు నిర్మాణంలో దందా జరిగింది. అది పనులపై ప్రభావం చూపింది. ఆ పరిస్థితి లేకుండా చూస్తామని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. కానీ క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి లేదు. స్వయంగా టిడిపి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సరికొత్త దందాకు దిగినట్లు టిడిపి అనుకూల మీడియాలోనే ప్రచారం ప్రారంభమైంది. పోర్టు నిర్మాణ పనుల్లో తనకు వాటా ఇవ్వాలని ఇంటూరి గత కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే అందుకు సదరు కాంట్రాక్టు సంస్థ సమ్మతించలేదు. దీంతో ఇంటూరి తన ప్రతాపాన్ని చూపడం మొదలుపెట్టారు. భయపెట్టి అయినా సరే కాంట్రాక్టు సంస్థను దానికి తెచ్చుకునేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. పోర్టు నిర్మాణాల కోసం కంకర, ఇసుక తెస్తున్న లారీలకు అడ్డం పడ్డారు. నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ వెళ్లకుండా చేయడం ద్వారా నిర్మాణ సంస్థను తన దారికి తెచ్చుకోవాలన్నది ఆయన లక్ష్యంగా కనిపిస్తోంది.వాటాల కోసం పెద్ద డిమాండ్లు తెరపైకి తెచ్చారు ఇంటూరి నాగేశ్వరరావు అవి వర్కౌట్ కాకపోయేసరికి.. నయా దందాకు దిగారు. కాదంటే ఒక్కో లారీ ట్రిప్పునకు వెయ్యి రూపాయల చొప్పున తనకు చెల్లించాలని డిమాండ్ చేశారు. అయితే సదరు సంస్థ ఒప్పుకోకపోవడంతో పోలీసులను అడ్డం పెట్టుకొని లారీలను రోడ్డుపై నిలిపివేయిస్తున్నారు. తప్పుడు కేసులు పెడుతున్నారు. పోర్టు పనులు ముందుకు సాగకుండా అరాచకం సృష్టిస్తున్నారు. అయితే జిల్లాలో జరుగుతున్న ఈ దందా గురించి ప్రకాశం జిల్లా నేతలు ముఖ్యమంత్రి కార్యాలయం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. చాలామంది ఇప్పటికే నేరుగా ఫిర్యాదులు చేసినట్లు సమాచారం. దీనిపై సీఎంఓ సీరియస్ గా స్పందించింది. జిల్లా యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. అయితే ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అరాచకం మాత్రం ఆగలేదని తెలుస్తోంది. దీనిపై సీఎం చంద్రబాబు ఎలా స్పందిస్తారో చూడాలి.

# తల్లికి వందనానికి కండిషన్లు...




**నెల్లూరు, మార్చి 13, పెన్ పవర్:** కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్ను శాసనసభలో పెట్టారు. సంక్షేమ పథకాలకు కేటాయింపులు చేశారు. అయితే లేనిపోని పథకాలపై దృష్టి పెట్టకుండా.. ప్రజలకు నేరుగా లబ్ధి చేకూర్చే పథకాలు, ప్రధానమైన వాటినే అమలు చేయాలని చంద్రబాబు ఒక నిర్ణయానికి వచ్చారు.కూటమి అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతోంది. పాలనతో పాటు సంక్షేమ పథకాలపై దృష్టి పెట్టింది కూటమి ప్రభుత్వం. అయితే తొలి మూడు నెలల సొంత శాఖలపై పట్టు సాధించేందుకు మంత్రులు ప్రయత్నించారు. అదే సమయంలో కూటమి ప్రభుత్వం అమరావతి రాజధానితో పాటు పోలవరం ప్రాజెక్టుపై దృష్టి పెట్టింది. మధ్యలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు పల్లె పండుగ వంటి కార్యక్రమాలు నిర్వహణపై ఫోకస్ చేసింది. అయితే పాలన వరకు ఒకే కానీ సంక్షేమ పథకాల విషయంలో మాత్రం వెనుకబడింది. దీనిని గుర్తించిన సీఎం చంద్రబాబు ప్రజల్లో ప్రభావితం చేసే సంక్షేమ పథకాల అమలుకు నిర్ణయం తీసుకున్నారు.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్ను శాసనసభలో పెట్టారు. సంక్షేమ పథకాలకు కేటాయింపులు చేశారు. అయితే లేనిపోని పథకాలపై దృష్టి పెట్టకుండా.. ప్రజలకు నేరుగా లబ్ధి చేకూర్చే పథకాలు, ప్రధానమైన వాటినే అమలు చేయాలని చంద్రబాబు ఒక నిర్ణయానికి వచ్చారు. సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల అభిమానాన్ని చూరగొనాలని చంద్రబాబు స్ట్రాంగ్ గా డిసైడ్ అయినట్లు సమాచారం. ముఖ్యంగా తల్లికి వందనం పథకాన్ని అమలు చేసి.. కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల్లో సానుకూలత మార్చుకోవాలని చంద్రబాబు భావిస్తున్నట్లు సమాచారం. దీనిపై ఇప్పటికే అంతర్గత సర్వేలు కూడా పూర్తి చేసిన చంద్రబాబు ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే పథకాన్ని అమలు చేయాలని చూస్తున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అమ్మ ఒడి పేరిట పథకాన్ని అమలు చేసేవారు. ఇంట్లో ఒక పిల్లాడికి మాత్రమే పథకం వర్తింపజేశారు. ఏటా చదువుకు ప్రోత్సాహం కింద పదిహేను వేల రూపాయల మొత్తాన్ని అందించేవారు. అయితే తొలి సంవత్సరం వెయ్యి రూపాయలు కోత విధించారు. తరువాత ఏడాది రెండు వేల రూపాయలు తగ్గించేశారు. అయితే తాము అధికారంలోకి వస్తే ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మంది చదువుకు 15000 రూపాయల చొప్పున అందిస్తామని హామీ ఇచ్చారు చంద్రబాబు. ఇప్పుడు ఆ హామీ అమలు చేసేందుకు సిద్ధపడుతున్నారు. అయితే ఈ పథకం అమలు చేస్తే ప్రజల్లో ఒక రకమైన మార్పు ఖాయమని.. కూటమి ప్రభుత్వం పట్ల సానుకూలత కూడా వస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఇప్పటికే అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. గ్రామాల్లో మౌలిక వసతులకు పెద్ద పీట వేస్తూ పనులు చేపడుతున్నారు. ఇంకోవైపు అమరావతి రాజధాని నిర్మాణ పనులు ఊపందుకుంటున్నాయి. ఒకవైపు అభివృద్ధి చూపిస్తూనే.. ఇంకోవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తే పాజిటివ్ రావడం ఖాయమని చంద్రబాబు బలంగా నమ్ముతున్నారు. అందుకే ఎంత కష్టమైనా ప్రధాన సంక్షేమ పథకాలను అమలు చేయాలని చూస్తున్నారు. మరి ఇందులో ఎంతవరకు సఫలీకృతం అవుతారో చూడాలి.

# నష్టాల్లో ఐటీ స్టాక్స్...

**ముంబై మార్చి 13, పెన్ పవర్:** భారత ఐటీ కంపెనీల షేర్లు నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి. అమెరికా మార్కెట్లు సోమవారం కుప్పకూలడంతో దేశీయ టెక్ స్టాక్స్ పై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతోంది. డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార టారిఫ్‌ల ప్రకటన, అమలుతో అమెరికాలో మాంద్యం వస్తుందనే కొత్త భయాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో అక్కడి స్టాక్ మార్కెట్లో పడిపోతున్నాయి. అలాగే అమెరికా మాంద్యంలోకి వెళ్లే అవకాశం ఉందా అన్న ప్రశ్నకు ట్రంప్ సమాధానం దాటవేయడం ఇన్వెస్టర్లను తీవ్ర భయాందోళనకు గురి చేస్తోంది. అగ్రరాజ్యంలో ఆర్థిక వృద్ధి మందగించిన క్రమంలోనే డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధానికి తెరలేపారు. ఈ క్రమంలో స్టాక్ మార్కెట్లపై తీవ్ర ప్రతికూల పడుతోంది. అమెరికా స్టాక్ మార్కెట్ల పని తీరుపైనే భారత ఐటీ స్టాక్స్ ఆధారపడి ఉంటాయి.అమెరికా వృద్ధి నెమ్మదించినట్లయితే భారత ఐటీ కంపెనీల రెవెన్యూ పడిపోతుంది. అందుకే భారత ఐటీ కంపెనీల షేర్లపై ప్రతికూల ప్రభావం పడుతుంది. మంగళవారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో ఐటీ స్టాక్స్ నష్టాల్లో ట్రేడయ్యాయి. నిఫ్టీ ఐటీ సూచీ 2.2 శాతం తగ్గి 36,826 పాయింట్ల స్థాయికి పడిపోయింది. 2024, జులై తర్వాత ఈ స్థాయికి పడిపోవడం ఇదే తొలిసారి. నిఫ్టీ ఐటీ సూచీలో ఉన్న 10 స్టాక్స్ నెగిటివ్ గానే ట్రేడయ్యాయి. అత్యధికంగా ఇన్ఫోసిస్ కంపెనీ షేర్లు 3.2 శాతం మేర పడిపోయాయి. విప్రో, టెక్ మహీంద్రా, ఎల్ అండ్ టీ, కోఫోర్జ్ వంటి కంపెనీల షేర్లు 1 నుంచి 2 శాతం మేర క్షీణత నమోదు చేశాయి. ఫాక్స్ న్యూస్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అమెరికాలో మాంద్యం ముప్పు పొంచి ఉందా? అని అడగగా.. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సమాధానం చెప్పలేదు. ఇన్వెస్టర్లంతా ట్రంప్ అనుసరిస్తున్న వాణిజ్య విధానాలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కెనడా, మెక్సికో, చైనా దేశాలపై ప్రతీకార సుంకాలు పెంచడం కన్స్యూమర్ డిమాండ్ తగ్గిస్తోంది. కార్పొరేట్ పెట్టుబడులు సైతం తగ్గుముఖం పడతాయి. ఈ ఆందోళన క్రమంలో అమెరికా స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలు నమోదు చేస్తున్నాయి.

3 నెలల్లో 20 శాతం తగ్గిన నిఫ్టీ ఐటీ సూచీ

అమెరికా ఆర్థిక వృద్ధి మందగమనం, మాంద్యం భయాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఐటీ స్టాక్స్ భారీగా అమ్మేస్తున్నారు. నిఫ్టీ ఐటీ సూచీ మూడు నెలల్లోనే దాదాపు 20 శాతం మేర పడిపోయింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల కోత ఆలస్యం చేస్తుందనే అంచనాలు సైతం ఐటీ స్టాక్స్ పై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయి.

# పాంటింగ్ నేను ఓపెనింగ్‌కు రెడీ.. బ్యాటింగ్ ప్రాక్టీస్‌లో చాహల్ బిజీ




**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా లెగ్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ ప్రస్తుతం ఐపీఎల్ 2025 సీజన్ కు సిద్ధమవుతున్నాడు. టీమిండియాలో చోటు కోల్పోయినా ఐపీఎల్ లో చాహల్ అద్భుతంగా రాణిస్తున్నాడు. మరో 10 రోజుల్లో జరగబోయే ఐపీఎల్ లో సత్తా చాటేందుకు సిద్ధంగా ఉన్నాడు. మూడు సీజన్ లుగా రాజస్థాన్ రాయల్స్ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించిన ఈ లెగ్ స్పిన్నర్.. రానున్న సీజన్ కోసం పంజాబ్ కింగ్స్ తరపున ఆడనున్నాడు. ఇందులో భాగంగా బ్యాటింగ్ ప్రాక్టీస్ లో బిజీగా మారిపోయాడు. అదేంటి చాహల్ బ్యాటింగ్ ప్రాక్టీస్ చేయడం ఆశ్చర్యంగా అనిపించినా అసలు విషయమేంటో ఇప్పుడు చూద్దాం. పంజాబ్ కింగ్స్ తరపున తొలిసారి ఆడబోతున్న చాహల్ బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తూ షాక్ ఇచ్చాడు. సోమవారం(మార్చి 10) తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక పోస్ట్‌ను షేర్ చేశాడు. ఈ వీడియోలో చాహల్ బ్యాటింగ్ చేస్తూ కనిపించాడు. ప్రత్యర్థి బౌలర్, వికెట్ కీపర్‌తో బ్యాటింగ్ గురించి చర్చిస్తున్నాడు. తన ఇంస్టాగ్రామ్ లో "పాంటింగ్ ఓపెనింగ్ స్లాట్ ఏమైనా ఖాళీగా ఉందా.. నేను సిద్ధంగా ఉన్నాను". అని సరదాగా రాసుకొచ్చాడు. చాహల్ బ్యాటింగ్ ప్రాక్టీస్, అతని పోస్ట్ కు నవ్వు తెప్పించే విధంగా ఉన్నాయి. 2025 ఐపీఎల్ సీజన్ లో బలంగా కనిపిస్తున్న పంజాబ్ కింగ్స్ కు సరైన ఓపెనర్లు లేరు. ఒక ఓపెనర్ గా ప్రబు సిమ్రాన్ సింగ్ ఉన్నా.. అతనితో పాటు మరో ఓపెనర్ లేకపోవడం విశేషం. ఈ నేపథ్యంలో చాహల్ పెట్టిన పోస్ట్ వైరల్ గా మారుతుంది. ఐపీఎల్ లో ఇప్పటివరకు అత్యధిక వికెట్లు పడగొట్టిన రికార్డ్ చాహల్ పేరిట ఉంది. 160 మ్యాచ్ ల్లో 205 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. యల్ చరిత్రలో 200 వికెట్లు పడగొట్టిన తొలి బౌలర్ గా సరికొత్త రికార్డు నెలకొల్పాడు. 2025 ఐపీఎల్ మెగా ఆక్షన్ లో చాహల్ ను రూ.18 కోట్లకు పంజాబ్ కింగ్స్ సొంతం చేసుకుంది. ఈ లెగ్ స్పిన్నర్ పై పంజాబ్ కింగ్స్ భారీ అసలు పెట్టుకుంది.

# స్మిత్, ఫిలిప్స్‌లను వెనక్కి నెట్టి.. ఐసీసీ అవార్డు సొంతం చేసుకున్న గిల్




**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా యంగ్ ప్లేయర్ శుభమాన్ గిల్ అరుదైన ఘనత సాధించాడు. ఫిబ్రవరి నెలలో ఇంగ్లాండ్ తో జరిగిన వన్డే సిరీస్?లో అద్భుతంగా రాణించడంతో బుధవారం (మార్చి 12) గిల్?ను ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు వరించింది. ఈ అవార్డు కోసం ఆస్ట్రేలియా బ్యాటర్ స్టీవ్ స్మిత్, న్యూజిలాండ్ బ్యాటర్ ఫిలిప్స్ పోటీ పడగా వీరిద్దరినీ టీమిండియా వన్డే వైస్ కెప్టెన్ వెనక్కి నెట్టి అవార్డు సింథమ్ చేసుకున్నాడు. ఫిబ్రవరి నెలలో గిల్ అత్యద్భుతంగా రాణించాడు. ఈ నెలలో ఐదు వన్డేలాడిన గిల్ 94.19 స్ట్రైక్ రేట్‌తో 406 పరుగులు చేశాడు. అతని యావరేజ్ 100 కి పైగా ఉండడం విశేషం. ఇంగ్లాండ్ పై భారత్ 3-0 తేడాతో సిరీస్ గెలుచుకోవడంలో గిల్ దే ప్రధాన పాత్ర. ఈ సిరీస్ వరుసగా మూడు వన్డేల్లో 50 కి పైగా స్కోర్లు చేశాడు. నాగ్‌పూర్‌లో జరిగిన తొలి మ్యాచ్ లో 87 పరుగులు.. రెండో వన్డేలో కటక్‌లో 60 పరుగులు.. చేసిన గిల్ అహ్మదాబాద్ వేదికగా జరిగిన మూడో వన్డేలో సెంచరీ బాదాడు. ఈ మ్యాచ్ లో కేవలం 102 బంతుల్లోనే 112 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ తో పాటు, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు సొంతం చేసుకున్నాడు.
గిల్ ఇదే ఫామ్ ను ఛాంపియన్స్ ట్రోఫీలోనూ కొనసాగించాడు. బంగ్లాదేశ్ తో జరిగిన తొలి మ్యాచ్ లో 101 పరుగులు చేసిన ఈ టీమిండియా ఓపెనర్.. ఆ తర్వాత చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ పై 46 పరుగులు చేశాడు. ఓవరాల్ గా ఫిబ్రవరి నెలలో గిల్ ఐదు ఇన్నింగ్స్ ల్లో ఒక సెంచరీతో పాటు మూడు హాఫ్ సెంచరీలు చేశాడు. గిల్‌కు ఇది మూడో ఐసీసీ పురుషుల ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు కావడం విశేషం. గతంలో 2023 జనవరి, సెప్టెంబర్‌లలో రెండుసార్లు ఈ అవార్డును గెలుచుకున్నాడు.

# ఆస్ట్రేలియా,ఇంగ్లాండ్ బాటలో ఐరీష్.. ఆఫ్ఘనిస్తాన్‌తో సిరీస్ రద్దు చేసుకున్న ఐర్లాండ్




**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ లో ఆఫ్ఘనిస్తాన్ కు మరో బ్యాడ్ న్యూస్. ఐర్లాండ్ క్రికెట్ ఆఫ్ఘనిస్తాన్ టూర్ ను రద్దు చేసుకుంది. ఆర్థిక కారణాలను చూపుతూ ఆఫ్ఘనిస్తాన్ తో జరగాల్సిన సిరీస్ ను రద్దు చేస్తున్నట్టు ఐర్లాండ్ క్రికెట్ ప్రధాన ప్రకటన చేసింది. సిరీస్ నుంచి తప్పుకొని ఐర్లాండ్ షాక్ ఇవ్వడం సంచలనంగా మారింది. చాలామంది రాజకీయ కారణాలే అని చర్చించారు. గతంలో ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా జట్లు ఆఫ్ఘనిస్తాన్ తో జరగాల్సిన సిరీస్ ను రద్దు చేసుకున్నాయి. మహిళా స్వేచ్ఛ, అమ్మాయిల విద్య, ఉద్యోగాలపై తాలిబన్ ప్రభుత్వం ఆంక్షలు విధించిన నేపథ్యంలో ఆ సిరీస్ ను బహిష్కరిస్తున్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా తెలిపింది.
ఇంగ్లాండ్ కూడా ఇదే కారణాన్ని చూపిస్తూ ఆఫ్ఘనిస్తాన్ తో సిరీస్ రద్దు చేసుకుంది. అయితే క్రికెట్ ఐర్లాండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ వారెన్ డ్యూట్రోమ్ ఆఫ్ఘనిస్తాన్‌తో ఆడకపోవడానికి ఆర్థికపరమైన కారణాలేనని స్పష్టం చేశారు. షెడ్యూల్ ప్రకారం ఐర్లాండ్ ఒక టెస్ట్, మూడు వన్డేలు, మూడు టీ20 మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. రానున్న సమ్మర్ లో ఐర్లాండ్ బిజీ షెడ్యూల్ కారణంగా కూడా ఈ మల్టీ ఫార్మాట్ సిరీస్ రద్దు చేసుకున్నట్టు తెలుస్తుంది. మే 21 నుంచి ఐర్లాండ్ వెస్టిండీస్ తో మూడు వన్డేలు, మూడు టీ20 మ్యాచ్ లు ఆడనుంది. ఐర్లాండ్ వైదొలగడంతో ఆఫ్ఘనిస్తాన్ కు ప్రస్తుతం అంతర్జాతీయ మ్యాచ్‌లు లేకుండా పోయాయి.
ప్రస్తుత క్రికెట్ లో ఆఫ్ఘనిస్తాన్ అగ్ర శ్రేణి జట్లలో ఒకటిగా మారుతోంది. ఆ జట్టు సాధిస్తున్న పురోగతి అద్భుతం. 2024 టీ20 వరల్డ్ కప్ లో అగ్ర జట్లకు షాకిస్తూ సెమీ ఫైనల్ కు చేరుకుంది. ఇటీవలే ఛాంపియన్స్ ట్రోఫీలో ఇంగ్లాండ్ ను ఓడించి సెమీస్ రేస్ లో నిలిచింది. అంతకముందు భారత్ వేదికగా జరిగిన 2023 వన్డే వరల్డ్ కప్ లో సెమీస్ కు దగ్గరకు వచ్చింది.

# అల్లు అర్జున్ - అట్లీ.. సినిమా ఎలా ఉండబోతోందంటే?



శ్రియా శరణ్ తన తాజా ఇన్‌స్టాగ్రామ్ స్నాప్‌షాట్‌లలో అందాలను ఆరబోసింది







దేవియాని శర్మ యొక్క తాజా లుక్ సింప్లిసిటీ శక్తివంతమైనదని రుజువు చేస్తుంది

ఇటీవల కాలంలో పాన్ ఇండియా సినిమాల స్థాయి పూర్తిగా మారిపోయింది. ఇక మామూలు మాస్ కమర్షియల్ సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టుకోవడం కష్టమవుతోంది. భారీ బడ్జెట్, విభిన్న కథ, ఊహించని మేకింగ్ స్టైల్ తప్పకుండ ఉండాలి. ముఖ్యంగా దర్శకులు ఇప్పుడు కథకు తగ్గట్లుగా కొత్త ప్రపంచాన్ని సృష్టించేందుకు ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు. అదే రూట్లో మరో కాంబినేషన్ కూడా రెడీ అవుతోంది.
రాజమౌళి 'బాహుబలి' కోసం మహిష్మతిని సృష్టించాడని, ప్రశాంత్ నీల్ 'కేజీఎఫ్' లో గోల్డ్ ఫీల్డ్ మాఫియాను చూపించాడని, అదే ట్రెండ్ సలార్, దేవర సినిమాల వరకూ కొనసాగింది. ఇప్పుడు ఇదే తరహాలో అల్లు అర్జున్ - అట్లీ సినిమా కూడా రూపొందబోతోందనే టాక్ ఫిల్మ్ నగర్‌లో వినిపిస్తోంది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను జూన్ లో లాంచ్ చేసి, 2026 ఆగస్ట్ లో రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. అంటే, ఈ సినిమా షూటింగ్ కోసం ఏడాది సమయం వెచ్చించబోతున్నారు.చూస్తుంటే అట్లీ ఇప్పటి వరకు చేసిన సినిమాలకు పూర్తిగా భిన్నంగా ఉండేలా, విభిన్నమైన స్క్రిప్ట్ సిద్ధం చేసుకుంటున్నట్లు స్పష్టమవుతోంది. పక్కా కమర్షియల్ మేకర్‌గా పేరు తెచ్చుకున్న అట్లీ, ఈసారి తన మార్క్ స్టైల్‌ను 'కేజీఎఫ్' లేదా 'దేవర' తరహాలో మాస్ లెవెల్‌కు తీసుకెళ్లబోతున్నట్లు తెలుస్తోంది. 'జవాన్'తో బాలీవుడ్‌ను శాసించిన అట్లీ, ఇప్పుడు టాలీవుడ్‌లో మునుపెన్నడూ లేని స్కేల్‌లో సినిమా చేయాలని పట్టుదలగా ఉన్నట్లు సమాచారం.
ఈ సినిమా గురించి బయటకు వస్తున్న అప్‌డేట్ ప్రకారం, ఒక కొత్త ప్రపంచాన్ని సెటప్ చేసేలా కథను డిజైన్ చేసినట్లు సమాచారం. కథలో కొత్త వాతావరణాన్ని రూపొందించేందుకు గ్రాండ్ సెట్స్, హైటెక్ విజువల్స్, యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో అట్లీ సినిమాను ప్లాన్ చేస్తున్నట్లు టాక్. బన్నీ కోసం హై ఇంటెన్సిటీ క్యారెక్టర్ డిజైన్ చేయడం మాత్రమే కాకుండా, స్టైల్, లుక్ పరంగా కూడా కొత్తగా కనిపించేలా ఫుల్ మేకోవర్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.పాన్ ఇండియా సినిమా కావడం వల్ల, ఇందులో తమిళ, హిందీ పరిశ్రమల నుండి సీనియర్ నటులను తీసుకోవడానికి కూడా స్క్రిప్ట్ రీ డిజైన్ జరుగుతోందని సమాచారం. ఇప్పుడు బన్నీ - అట్లీ కాంబినేషన్ కూడా అదే తరహాలో ప్రేక్షకులను ఊహించని దిశగా తీసుకెళ్లేలా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఫ్యూచరిస్టిక్ యాక్షన్ డ్రామా, ఒక రివోల్యూషనరీ కథ, పీరియాడిక్ యాక్షన్ డ్రామా అనే మూడు ప్రధాన కథాంశాలతో ఈ సినిమా ఉండొచ్చని ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది.ఈ సినిమా కోసం బడ్జెట్ పరంగా కూడా భారీ స్థాయిలో ఖర్చు చేయబోతున్నట్లు టాక్. బన్నీ క్రేజ్, అట్లీ ట్రాక్ రికార్డ్‌ను బట్టి ఈ సినిమా 400-500 కోట్ల బడ్జెట్‌తో రూపొందించే అవకాశం ఉందని సమాచారం. ఇప్పటికే 'పుష్ప 2'తో బన్నీ మార్కెట్ 1800 కోట్లకు పైగా వసూళ్లు సాధించే స్థాయికి వెళ్లింది. దీంతో, ఈ సినిమా తర్వాత ఇంకో మెట్టు పైకి వెళ్లేలా బన్నీ ప్లాన్ చేస్తున్నాడు. ఈ లెవెల్‌లో సినిమాకు హైప్ క్రియేట్ చేయాలంటే, కేవలం స్టోరీ, యాక్షన్ మాత్రమే కాకుండా, అట్లీ ప్రత్యేకమైన మాస్ కమర్షియల్ ట్రీట్మెంట్ కూడా ఉండాలి. మరి అట్లీ ప్లానింగ్ ఏ లెవెల్లో ఉంటుందో చూడాలి.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com